ఆంధ్రసచిత్రవార
పత్రిక

ఆడవారూ-ఆచా





– 'స్వర్ణ మంజరి'లో అంజలీదేవి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
వనితాలోకం వ్యాస రచన పోటీ
(దీపావళి ప్రత్యేక ఆకర్షణ)

'రాజకీయాలలో స్త్రీల పాత్ర'

ప్రాచీన కాలమునుంచి భారతీయ మహిళలు సమాజ జీవితంలో నిర్వహిస్తున్న పాత్ర అనల్పమయినది. వారి బహుముఖ ప్రజ్ఞా సామర్థ్యాలు అన్ని యుగాలలోనూ రాజకీయాది వివిధ రంగాలలో ప్రస్ఫుటంగా వ్యక్తమయ్యాయి. మైత్రేయి, గార్గి వంటి బ్రహ్మవాదినులు, రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరవనితలు, మొల్లవంటి సాహితీవరులు చరిత్రలో చిరస్మరణీయులు.

మహాత్ముని నాయకత్వాన సాగిన స్వాతంత్ర్య, సంస్కరణోద్యమాలలో ఎందరెందరో మహిళలు తమ ధైర్య సాహసాలను, సంస్కరణాభిలాషను నిరూపించుకున్నారు. సరోజినీ నాయుడు, దుర్గాబాయ్ గారలు ఉత్కృష్టమైన సేవచేసి నారీలోకానికే ఆదర్శప్రాయులయ్యారు.

మనది ప్రజాస్వామ్యం కనుక దేశ పురోభివృద్ధికి పాటుబడే అవకాశాలు స్త్రీలకు ఈనాడు ఉన్నన్ని మును పెన్నడూ లేవు. పాశ్చాత్య భావాల ప్రభావంవల్ల ఈ అవకాశాలు నానాటికీ ఎక్కువ అవుతున్నాయి.

ఈ పరిస్థితులలో స్త్రీలు రాజకీయ రంగంలో నిర్వహించ వలసిన పాత్ర ఎలాంటిది! రచయిత్రులు తమ వ్యాసాల్లో ఈ విషయం చర్చించి పోటీ జయప్రదంచేయగలరని ఆశిస్తున్నాము

మొదటి బహుమతి రు. 75
రెండవ బహుమతి రు. 50
మూడవ బహుమతి రు. 25

నిబంధనలు

★ కవరుపైనా, వ్రాతప్రతిపైనా 'వనితాలోకం దీపావళి పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

★ రచన 4 అరఠావు పేజీలు మించరాదు. కాగితం ఒకవైపుననే వ్రాయాలి,

★ బహుమతులకు అర్హములు కాని వ్యాసాలు కూడా ప్రచురణకు యోగ్యమైనవైతే ఇతర సంచికలలో ప్రచురిస్తాము.

★ రచనలు తిప్పి పంపగోరువారు తగినపోస్టేజితో తమ చిరునామాకల కవర్లు జతపరచి పంపాలి.

★ వ్యాసాలు 31-8-62 లోగా మా కార్యాలయం చేరాలి.

★ పోటీలో తుది నిర్ణయం సంపాదకులదే ఈ సందర్భంలో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకూ అవకాశం లేదు.

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్

ప్రతి రోజూ శిరస్సునకు నూనె పూసి ఇంకేటట్లు మర్దన చేయుటవల్ల భారతీయ పురుషుల కేశములు ఒత్తుగా పెరుగుటయు మరియు నలుపుగాను వుంటాయి.

నూనె ధారాళంగా మొదలంట చేరుతుండుటవల్ల శిరోజములు ఒత్తుగా పెరుగుతాయి. అందుచేతనే పుష్టియందుగల సహజసారమును హెచ్చించే నిమిత్తం వాడే నూనెను ఎన్నుకొనుటకు మానవునికి చాలాముఖ్యాంశం.

టాటావారి హేర్ ఆయిల్స్ మీ శిరోజములకు పోషక సారముల నిచ్చి, వాటిని ఒత్తుగా పెరుగుటకును, ఆరోగ్యముగా నుండుటకును సహాయ పడును. ఇవి కేశములకు ప్రకాశమునిచ్చి నున్నగా అణచివుంచుతాయి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళంగలవి. మూడు సైజులలో లభించుచున్నవి.



టాటావారి హేర్ ఆయిల్స్



THOY-11-TEL

ఉత్తరాలు

ప్రపంచ ప్రముఖులు

"ప్రపంచ ప్రముఖులు శీర్షిక" కు నేను రచనను పంపిస్తే ప్రచురించగలరా ?

కొత్త సాహిరావు (దివిలి)

ప్రచురించలేము.

చిత్ర వ్యక్తులు

రెండు సంవత్సరాల క్రితం మా ఊరిలో 'రక్త కన్నీరు'' నాటకం ప్రదర్శించారు. అందులోని హీరోయిన్ నటన నన్ను చాలా ఆకర్షించింది. ఆమెను కలుసుకొని నా అభినందనలు చెప్దామనుకున్నాను. కాని వీలుపడలేదు. ఇంత నటనా కౌశలం ఉండికూడా ఈమె సినిమాలో ఎందుకు చేరలేదనుకున్నాను. సంవత్సరం క్రితం వార పత్రికలో ఓ స్టిల్ వచ్చింది "నూతన నటి 'శారద' అని."

పోలికలనుబట్టి ఆమే ఈమె అయి ఉంటుందని అనుమానపడ్డాను.

పత్రికలో పరిచయంచేసిన "చిత్రవ్యక్తులతో" నా సమస్య తీరిపోయింది.

ఎం రామస్వామి (నిజామాబాదు)

* * *

నా అభిమాన నటియైన కమలకుమారి .... కాదు .... కాదు .... జయంతి అక్కగారిని పరిచయంచేసిన శ్రీ సుకుమార్ గారికి నా నమస్కృతులు. ఆ వ్యాసాన్ని మా మిత్రు లందరము చదివి సంతోషసాగరంలో మునిగి తేలాము.

ఈ వ్యాసాన్ని చదివినకొద్దీ మరి, మరి చదవాలని మనసు ఉబలాటపడుతుంది. ఇలాంటి వ్యాసాలంటే నా కెంతో యిష్టము.

జయంతిగారు చిత్రసీమలో మంచి హావభావాలు (నటన) చూపి ఉత్తమనటి స్థానాన్ని అందుకోవాలని ఆ పర్వేశ్వరుణ్ణి ప్రార్థిద్దాము.

కే. జి. బాబురావు, కే. జి. సువర్ణానంద్ (యేటి ఆవలి తాండ్రపాడు)

ముఖచిత్రం

ఈవారం ముఖచిత్రం (27—7—62) చూచి మొదట్లో వాసంతి అనుకున్నాం. జయంతి పరిచయం మాకు ఎంతో సంతోషాన్నిచ్చింది.

కూచిమంచి వెంకటేశ్వరరావు (కాకినాడ)

* * *

ఈవారము (3—8—62) ముఖచిత్రము నాకేమీ అర్థంకాలేదు. పైగా 'మనలోమాట' అనుదానిలో చదువగా ముఖ చిత్రం పై వ్యాఖ్య అనవసర మనుకుంటాము అని వ్రాశారు. నాకు మాత్రం అవసర మైనదిగా తోచింది.

వి. హరిమాధవరావు (గుండుగొలను)

చదువు ల్రావు

27—7—62 చదువుల్రావుగారు కల బాగుగానే ఉన్నదికాని నిద్రలోకూడా కళ్లజోడు పెట్టుకున్నారు!

— బండి వరలక్ష్మీదేవి (అయ్యవారి రుద్రవరం)

* * *

ఏమండీ చదువుల్రావుగారూ!

కర్ణుడు కవచకుండలాలతో పుట్టినట్లు, మీరూ, కళ్లజోడుతో పుట్టారా? కొంపదీసి!? మీరు నిద్రపోతున్నా మీ కంటికి 'జోడు' అలాగే ఉంది! ఏమిటో కాస్త చెప్పుదురూ!

ఈదర ప్రభాకర్‌రావు (సికింద్రాబాద్)

విమర్శ

నేను చాల రోజులనుండి చూస్తున్నాను. ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఉత్తరాలు శీర్షికలో పాఠకులు వేసిన కొన్ని ప్రశ్నలకు జవాబు లిస్తారు, కొన్నింటికి యివ్వరు. అలా జవాబు యివ్వడం, యివ్వకపోవడంలో ఉద్దేశ మేమిటి ? అసలు దీనికైనా జవాబు యిస్తారో యివ్వరో అనుమానమే!

పి. ఇందిర (బెర్‌హాంపూర్)

(సి)నీతి చంద్రిక

'చిత్రభేదంబు' చదువంగ అద్భుతంబు
చదువ చదువగ నవులూరు హాయనంబు
ఇట్టి రచనను మా కొసగు సుందరాంగ
వ్యంగ్య రచయిత 'సుకుమార' వందనములు.

నక్కలంక రామారావు (హైదరాబాదు)

సరాగమాల

'టాక్సీరాముడు' సినిమాలో, "మావయ్యో తీత నాళ్లకు వెళ్లొస్తా' అనే పాట రెండవ చరణం సినిమాలో, "ఏం పిల్లో యెళ్లేవు జాగర్త నగలు, జాగర్త 'ఆ' నగలు జాగర్త" అని ఉంది. కాని, రికార్డులో "ఏంపిల్లో యెళ్లేవు జాగర్త, రెండు జాగర్త ఆ రెండు జాగర్త" అని ఉంది. ఎందుచేత అలా తేడా ఉందో తెలియచేస్తారా ?

దిమ్మలపూడి రామకృష్ణారావు (యిండగండి)

* * *

ఈమధ్య మా వూరిలో "భార్యాభర్తలు" సినిమా మరలా చూడటము తటస్థించింది. ఈ చిత్రములో మొదట పైటిల్సులోను, తర్వాత నాగేశ్వరరావు, కృష్ణకుమారి గదిలో ఉండగాను "ఇద్దరు మిత్రులు" లో "హలో ! హలో ! ఓ అమ్మాయి. పాత రోజులు మారాయి" మ్యూజిక్ తారసిల్లినది. మ్యూజిక్ డైరెక్టరు రెండిటికి ఒకరే అయినా "భార్యాభర్తలు" రిలీజ్ అయేసరికి "ఇద్దరు మిత్రులు" కథను ఎన్నుకొనడము జరిగినదేమోగాని రికార్డింగ్ మాత్రము జరుగలేదు. పై పాట మ్యూజిక్ "భార్యాభర్తలు" లో వినిపించుటకు కారణము ?

శ్రీరాం (పాశర్లపూడి)

★

పాఠకులకు విజ్ఞప్తి

ఏటా ఇస్తున్న న్యూస్‌ప్రింట్ కోటాలో ఈ ఏడు (1962-63) కోతపెడుతూ ప్రభుత్వం ఇటీవల ఒక ప్రకటన చేసింది. సర్క్యులేషన్ పెరిగితే అదనంగా కావలసివచ్చే న్యూస్‌ప్రింట్ సరఫరా చేయడం సాధ్యం కాదని కూడా తెల్పింది.

ఈ పరిస్థితులలో పాఠకులందరికీ ఆంధ్రసచిత్ర వారపత్రిక ప్రతులు అందజేయగలమని నిశ్చయంగా చెప్పలేకపోతున్నాము. మా ఇబ్బందిని గుర్తించి చందాదారులుగా చేరినట్లయితే వీలైనంతలో ఆ దుస్థితి కలుగకుండా ప్రయత్నించగలమని పాఠకులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం 10—8—62
సంపుటము : 54 సంచిక : 49
శు.కృ॥ సం॥ శ్రావణ మాసం॥ శుద్ధ నవమి
స్థాపితము :
1908

*

గౌరవ సంపాదకులు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై.
సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★



దేవిక

మనలో మాట

పోయిన వారం పత్రికకు ఒక 'చిత్రవ్యక్తి'తో శ్రీ సుకుమార్ ఇంటర్వ్యూ ఏర్పరచుకున్నారు కాని ఆ వ్యక్తి అకస్మాత్తుగా ఊరి వెళ్లిపోవడంతో వ్యాసం మాకు అందలేదు. పైన చెప్పిన 'వ్యక్తి' ధూళిపాళ మాత్రం కాదు!

* * *

'నిపుణిచే హత్య'లో ఒక పొరపాటు దొర్లింది. పాఠకులు చాలామంది ఉత్తరాలు వ్రాశారు. ఖైదీ విడుదలయిన సంవత్సరం 1949 కాదు!

* * *

హైదరాబాదులో జరిగిన బాపు బొమ్మల ప్రదర్శన ఫోటోలు మాకు సకాలంలో అందనందున ప్రచురించలేకపోతున్నాము.

* * *

పై వారం సంచిక పిల్లలకు ప్రత్యేకమైనదిగా ప్రకటించాము. కాని పెద్దవారి శీర్షికలు చాలామట్టుకు ఉంటాయి.

లోకంపోకడ



"మద్యనిషేధం ఎత్తివెయ్యద్దని ఆ పెద్దమనిషి ఎంత ఘాటుగా మాట్లాడుతున్నాడో విన్నారా ?"

"కావమరి! దొంగసారా అమ్మి డబ్బుచేసుకోవడం బాగా మరిగాడు కదూ."

విషయానుక్రమణిక

కథలు

సెత — 16
విజంతో దోబూచులాట — 32

సీరియల్ కథలు


విశాలనేత్రాలు (కొత్తసీరియల్ ప్రారంభం) — 8
హరివంశం — 11
వెండిమబ్బు — 24
ప్రేమకానుక — 27

సినిమా కథ

కింగ్ ఆఫ్ కింగ్స్ — 26

శీర్షికలు, వ్యాసాలు

ఉత్తరాలు — 3. ఉమెన్ కార్టూన్ —6. మనమూ మన రాష్ట్రం—7. ప్రపంచ ప్రముఖులు—10. మనమూ మనదేహస్థితి—12. చిత్రవ్యక్తులు (3)—13. పరాగసరాలు—14. (సి) నీతిచంద్రిక—15. వనితావాణి—18 ఇదీ వరస—18. ఆడవారూ ఆచారాలూ—19 అంతా మనవాళ్ళే—21. హంతకుని మరణం తర్వాత విచారణ (ఎఫ్. బి. ఐ. కథ) —23. చదువు రావు—25 వారఫలాలు—28. హాస్యం తమాషా—31. చిత్రసమీక్ష—49. కొత్త మడికట్లు (3)—63. పొట్టికథలు —64.


లడక్‌లో కాల్పులు జరిగితేనేం ఇకబడ
మనం మనం భాయ్! భాయ్!
అధిష్ఠానవర్గం
మద్రాసులో
డి.ఎం.కె
లక్ష చెప్పండి ఒప్పుకోము!
తెరవెనుక
రంగం మీద
మీ మాట కాదన గలనా?



రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి ఇటీవల హైదరాబాదు వచ్చినప్పుడు
పంచవర్ష ప్రణాళికా ప్రచారశాఖను చూశారు

అధికారంలేని యాజమాన్యానికి ప్రాకులాట: బొగ్గుగనుల వ్యవహారంలో ముఖ్యమంత్రి వైఖరి

కౌండిన్య

సింగరేణి బొగ్గుగనులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించేదిలేదని రాష్ట్రప్రభుత్వాధీనంలోనే ఉంచి అభివృద్ధిపరచదలచామని ఇందుకు కావలసిన 20 కోట్లు కూడా కేంద్రం నుండి సాధిస్తామని ఈ మధ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. సాధకబాధకాల సంగతి ఎలా ఉన్నా ఇది ప్రజలను సంతోషపరచేది గాబట్టి సంజీవయ్య మంత్రివర్గ నిర్ణయాన్ని రద్దు చేయడానికి సంజీవరెడ్డి సాహసించారు. కాకపోతే శ్రీ సంజీవయ్య మంత్రివర్గ నిర్ణయాలలో తమకు నచ్చనివి అనేకం ఉన్నా వాటిజోలికి ముఖ్యమంత్రి పోగలిగారా?

సింగరేణిగనులు దక్షిణాదికెల్లా పెద్ద బొగ్గు గనులే కాక, ఆంధ్రలో 20 వేల మందికి ఉపాధి కల్పిస్తూ, ఏటా కొన్ని లక్షలు ఆర్జిస్తున్న ప్రధాన పరిశ్రమ. ఇక్కడ 20 కోట్ల టన్నుల బొగ్గు లభించగలదని, సాలీనా 60 లక్షల టన్నుల బొగ్గు తీసినా మరో 30, 40 ఏళ్లవరకూ ఢోకా ఉండదని అంచనా. పేరుకు ఒక ప్రైవేటు కంపెనీ నిర్వహిస్తున్నా, నూటికి 88 షేర్లు ప్రభుత్వానివే అవడంచేత, ప్రభుత్వాధీనంలో నడుస్తున్న పరిశ్రమే ఇది. ఈ గనుల ఆసరా చూసుకునే కొత్తగూడెంలో దుక్కఇనుము ఫ్యాక్టరీ, ఎరువుల కర్మాగారం, థర్మల్ విద్యుత్కేంద్రం పెట్టుకోబోతున్నాం; ఇంకా రాష్ట్రంలో అనేక శ్రమలకు ధారాళంగా బొగ్గు సప్లయి చేస వచ్చని ఆశిస్తున్నాం. అటువంటప్పుడు, ఈ గనుల మన పెత్తనమేమీ లేకుండా కేంద్రం పరం కా తున్నాయంటే, మనం సహించలేకపోవడం సహజ

అయితే ఇంత ఉపయుక్తమైన ఈ గను కేంద్రానికి అప్పగించాలని సంజీవయ్యమం వర్గం ఎందుకు నిర్ణయించింది? ఆమా రాష్ట్రాభిమానం వారికి లేదా అని శంకించవ లేక గాదు, ఇందులో గల చిక్కులు గమని

—62 వ పేజీ చూడ



చారిత్రక నవల

విశాల నేత్రాలు

పి. గణపతి శాస్త్రి

ఆకాశంలో పిలపిలమబ్బుల బారులు తెలితెలి వెన్నెల వెలుగులతో దోబూచులాడుకొంటున్నాయి. నేలమీద వెలుగునీడలు ఒండొంటి ననుసరించి పరుగు లారంభించాయి. నీలమేఘాల పైపైన అంతా నిర్మలాకాశమే! తెల్లని తేట వెలుగుల పాలసంద్రమే! ఎటువైపు చూచినా మిణుకు మిణుకు మంటున్న చుక్కల తళతళలే!

ఊపిరి బిగబట్టుకొని రంగనాయకుడు మామిడి చెట్టు చిటారు కొమ్మమీది కెగబాకుతున్నాడు. ఒళ్లు అక్కడక్కడ కొంచెం చీరుకుపోయింది. అయినా అతనికి చిన్న చీమ కుట్టినట్టయినా అనిపించలేదు! అలాగే అతి కష్టంమీద ఆ మామిడి చిటారు కొమ్మ చేరుకొన్నాడు. దానిమీద కూర్చుని నెమ్మది నెమ్మదిగా ముస్మందుకు జరిగి దట్టంగా అలముకొన్న చిగురుల గుబురులో తల దాచుకొన్నాడు. తన సంగతి ఎవరయినా పసికడుతున్నా రేమోనని చాలా జాగ్రత్తగా ఆ మామిడితోపు నాలుగు మూలల పరిశీలించాడు. ఎక్కడ మనిషి జాడ కనిపించలేదు.

రంగనాయకుడు కొంచెం తల పైకెత్తి తన కెదురుగా రెండు, మూడు బారలదూరంలో, గుడ్డి వెన్నెల వెలుగులో, కొంచెం చూచాయగా మెరుస్తున్న మేడ కిటికీ కేసి చూశాడు. ఉసూరు మని నిట్టూర్చి రెప్పపాటయినా లేని నిశ్చల దృష్టితో ఆ గవాక్షమే పరిశీలిస్తూ ఏదో ఆలోచనలో పడ్డాడు.

ఆకాశంలో దట్టంగా కమ్ముకొన్న మబ్బుల మాటున తలదాచుకొన్న జాబిల్లి క్షణకాలం తళుక్కుమని మెరిసి, తిరిగి మేఘాల మాటున నే అదృశ్యుడయినాడు. మిణుగురుల మెరుపులతో తళతళలాడుతున్న మామిడి పూ గుత్తుల సువాసన అతని హృదయంలో రవంత మైకం రేకెత్తించింది. విజయాపురంలో ఎక్కడో మారుమూల ఒక జాగిలం మొరిగింది. పక్కనే కొమ్మమీద ఉడత తోక పైకెత్తి పరిగెత్తింది. రంగనాయకుడు కొంచెం ఉలిక్కిపడ్డాడు. కాని తమాయించుకొన్నాడు. చిరుగాలికి రాలుతున్న పండుటాకుల గలగల ధ్వని లీలగా అతనిహృదయంలో ప్రతిధ్వనించింది.

రాత్రి మూడోయామం కూడా గడిచిపోతున్నది. అయినా అతని కింతవరకు హేమసుందరి సందర్శన భాగ్యం లభించలేదు. అనుకొన్న సమయానికి కొంచెం ముందుగానే తా నక్కడికి వచ్చి ఉండవచ్చునని రంగనాయకు డనుమానించాడు. ఒకవేళ దాసి నాంచారమ్మ ద్వారా పంపించిన కబురు హేమసుందరి కందలేదేమో అని మళ్లీ కొంచెం మథనపడ్డాడు. రంగనాయకుడు ఒంటి కంతటికీ దట్టంగా మసి పూసుకొన్నాడు. బహుశః అందువల్లనే తన రాక హేమసుందరికి తెలిసి ఉండక పోవచ్చునని కొంతవరకు సమాధానపడ్డాడు.

శిరస్సు బాగా పైకెత్తి మళ్లీ ఆ మేడ కిటికీ లోలోపల పరిశీలించాడు. అతని అదృష్టం పండింది! మబ్బుల మాటున దాగిన చందమామ తెర తొలగించుకొని ఇవతలికి వచ్చి, తెల్లని వెలుగులతో తోటంతా ముంచెత్తుతున్నాడు. ఆ వెలుతురులో అతని రాక హేమసుందరి గుర్తించిందేమో! నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ కిటికీముందు నిలబడింది. సన్నని తీయని కంఠస్వరంతో 'మీరేనా! వచ్చారా!' అని పలకరించింది. మామిడికొమ్మలమీద నించి దిగజారిన వెన్నెలజాలు హేమసుందరి నుదుటి మీద ప్రసరించింది. రంగనాయకు డిప్పుడు ముఖం కొంచెం పైకెత్తి ఆ సుందరి విశాల నీలనేత్రాలపైపై చూస్తూ మరి బాహ్య ప్రపంచం మాటే విస్మరించాడు!

ఎర్రగా కాగిన పాలవంటి ఆమె శరీరచ్ఛాయ చంద్రకాంతిలో దృశ్యాదృశ్యంగా భాసించింది. ముంగురులలో వేలాడుతున్న యేరి ముసుగులో కర్ణాభరణాల వరకు విస్తరించిన విశాల విలోచన యుగళి వలలో చిక్కుకొన్న గండుమీాల జంటవలె చెంగలించింది. ఇంచుమించుగా ఇరవైయేళ్ళు నిండిన వయస్సు ముమ్మరంలో పాల వెన్నెలలో హేమసుందరి రంగనాయకుని కొక అప్సరలా సాక్షాత్కరించింది! కల గంటున్నానా? మేలుకొన్నానా? అని అతడొక క్షణకాలం లోలోపల వితర్కించుకొన్నాడు.

ఆ సమయంలో వారుభయులు ఒకరొకరి బిగి కౌగిలింతలలో వాలి మైమరిచి నిద్రించాలని ఎంతయినా ఉబలాట పడ్డారు. కాని కొంచెం ఆప్యాయంగా మాట్లాడుకోవడానికే అవకాశం లభించలేదు. రవంత గొంతెత్తి ప్రసంగిస్తే తమ సంగతి ఎవరయినా ఇట్టే కనిపెట్టేయవచ్చునని రంగనాయకుడు బాగా తటపటాయించాడు. అలాగే గభీర నిశ్చల దృష్టితో ఆమె సోయగం జుర్రుకొన్నాడు. ఆ కళ్లజంటలో వారిద్దరి పెదవులమీద తరళించిన దరహాసరేఖ ఆకాశంలో అంతట రెల్లు పూలజల్లులా అలముకొన్న వెన్నెల వెలుగులతో మేళవించింది.

అంతలోనే రంగనాయకుని మనస్సులో మెరుపులా ఒక ఆలోచన మెరిసింది. వెనువెంటనే అది ఆమెతో చెప్పి తీరాలని నిశ్చయించుకొన్నాడు. మరి వేచి ఉండలేక, ఊపిరి బిగబట్టి ఒక్క దూకులో ఆ మేడ కిటికీమీది కెగిరి, కాలుజారి పడిపోకుండా ఊచ గట్టిగా పట్టుకొన్నాడు. అతికష్టంమీద చువ్వల మధ్యనించి హేమసుందరి కళ్లు రెండు గట్టిగా ముద్దుపెట్టుకొన్నాడు. చెవిలో ఏదో చెప్పబోయాడు. కాని ముమ్మందుగా చెక్కిలి మీద చిక్కని ముద్దు చిత్రించాడు. ఆ తన్మయతలో మరి తన రహస్యం మాటే మరిచిపోయాడు. గాఢానురాగావేశంతో మైమరిచి హేమసుందరి

—56 వ పేజీ చూడండి




ప్రపంచప్రముఖులు-10

ఆల్జీరియా ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం పోరాడినంత వీరోచితంగా ఏ ఇతరజాతి పోరాడ లేదని నిశ్చయంగా చెప్పవచ్చు. సుమారు ఎనిమిది సంవత్సరాలుగా ఆల్జీరియన్ జాతీయదళాలు ప్రాణాలకు లెక్కచెయ్యకుండా ఫ్రెంచి పరిపాలకులను ఎదిరించి, తమ లక్ష్యాన్ని సాధించుకున్నారు. స్వాతంత్ర్య సమరంలో పదిలక్షలమంది ఆల్జీరియన్లకు పైగా నిహతులయ్యారు. ఫెర్హాత్ అబ్బాస్, బెన్ కాసిం క్రిమ్, బెన్ బెల్లా, బెన్ ఖిడ్డావంటి నాయకులు తమ ఉద్యమాన్ని ఒక ప్రభుత్వం నడిపినట్లు నడిపారు. కాని, వారి ఐకమత్యం ఎటువంటిదో సరిగ్గా తెలిసేది కాదు.

ఈ సంవత్సరం జూలై ఒకటవ తేదీతో ఆల్జీరియా స్వతంత్ర దేశం అయిపోయింది. స్వాతంత్ర్యంతో బాటు దేశనాయకులమధ్య స్పర్ధలు బైటపడ్డాయి. ప్రధాన మంత్రిగా నియమింపబడ్డ బెన్ ఖిడ్డాకి బెన్ బెల్లా ఎదురుతిరగటం జరిగింది. ఖిడ్డా ప్రభుత్వానికి పోటీగా మరొక ప్రభుత్వం ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. ఖిడ్డా విధానాలు తగినంత విప్లవాత్మకమైనవిగా లేవని బెల్లా ఆరోపణ. అసలు బెన్ ఖిడ్డా ఆల్జీరియా జాతీయసైన్యంలో కొందరు పెద్ద అధికారులకు ప్రభుత్వంలో స్థానాలు ఏర్పరచక పోవటంవల్లనే వారు బెల్లా పక్షంలో చేరి, ఖిడ్డాని ఎదిరిస్తున్నారని కొందరు చెబుతున్నారు.

నిజం ఏదైనా ఇంత కష్టపడి స్వారాజ్యం సంపాదించుకున్న ఆల్జీరియా ప్రజలు అంతర్యుద్ధం పాలైతే చెప్పలేనంత ప్రమాదానికి గురికావచ్చు. ఆల్జీరియాలోని ఫ్రెంచి వారిని రక్షించేమిషతో ఫ్రెంచి సేనలు దేశంలోకి తిరిగి తరలివచ్చినట్లయితే ఎటువంటి భయంకర పరిణామాలు ఏర్పడుతాయో ఊహించటం కష్టం.

★



హరివంశము

హారీత శివశర్మ

సాందీపని పర్వం-68

రాత్రి ప్రొద్దుపోయినను పౌండ్రకుడు తన మందిరమునకు పోలేదు. కోటగోడలపైనుండి గంగను చూచుచు, ఆకాశమును పరికించుచు, చీకటియొక్క అందములను తిలకించుచు నచ్చటనే యుండిపోయెను. అతనికి ఆ చీకటినిగూర్చిన ఆలోచనలు మెండయ్యెను. చీకటి విచిత్రమైనది. సూర్యు డున్నంతవరకు ఎచ్చటనో నక్కియుండును. అతడు అస్తంగతుడు కాగా, లేక అస్తంగతు డగుచుండగా బయటికి వచ్చును. అదియును ఒక్కసారిగా రాదు. క్రమక్రమముగా వికసించును. నల్లని కలువ వికసించినట్లు వికసించును. ఈ చీకటి యెచ్చట నున్నది ? పౌండ్రకుడు ఆలోచించెను. ఆలోచించగా అతని కిట్లనిపించినది. అసలు చీకటి ఎచ్చటికిని పోలేదు. అది భూమిని ఆవరించి యున్నది. తనకు నద్వితీయమైన సూర్యుని యొక్క కాంతి భూమియందు విక్రాంతిని చూపగా నది ఆ కాంతియందు అణగిపోయినది. అది ఆ కాంతియందే యున్నది. ఆ కాంతి తిరోహితముకాగా అసలు యున్న చీకటి విద్యమాన మగుచున్నది. అంతియేగాని, ఆ చీకటి యెచ్చటికో తొలగిపోవుటలేదు. అహా ! విచిత్రము ! చీకటిలో జీవించుచు మానవులు పగటివేళల తాము [illegible] నున్నా మనుకొనుచున్నారు. అసలు ఉన్నది చీకటియే యని ఎరుగరు. ఈ చీకటి నిత్యమైనది. దానికి తుదియు మొదలును ఉన్నవా ? ఈ తన ఆలోచనలు తనకే విచిత్రములని అనిపించినవి పౌండ్రకునకు. పౌండ్రకుడు ఆకసము వంక చూచెను. ఆకాశము నీలమై కన్పించినది. ఆ నీలవర్ణమును ఈ చికటి వెలుగులు జయించ లేవో ? ఈ చీకటి ఈ వెలుగు తిరోహితము కావచ్చును. ఆ నీలవర్ణము తిరోహితమగుట యున్నది లేదువలె ఉన్నది. అంతలో చంద్రు డుదయించెను. ఈ చంద్రుడును తన కాంతులతో చీకటిని తొలచుచున్నట్లు ఉండెను. కాని ఆ తొలుట ఏమి తొలుట ! అతని కాంతి సగము చీకటి సగము వెలుగువలె నుండెను. అందుకే చంద్రుని ఈకాంతిని వెన్నెల అన్నారు వలె నున్నది. ఆ వెన్నెలలు గంగపైబడి, అవియు ఆ నదియొక్క జలములో కలిసి ప్రవహించుచున్నట్లు ఉండెను.. కోట గోడలపైబడి, తెల్లని వస్త్రము నొకదానిని, పలిపమువంటి దానిని, పరచినట్లు కన్పించుచుండెను. ఆ వెన్నెల పడినంతమేర కోటగోడలు కన్పించుట; వెన్నెల పడనియెడల చీకటి యుండుట; చంద్రుడు తన కాంతులతో భూమి నావరించిన చీకటితో దోబూచు లాడుచున్నట్లు ఉండెను. గంగాజలమునందలి చల్లదనమును పట్టించుకొన్న వాయువులు చల్లనై మెల్లగా వీచుచుండెను. ఆ గాలులు తన శరీరమునకు సోకి మనస్సు చల్లనగుట పౌండ్రకున కానంద సంధాయకముగా నుండెను. తాను మాతలి వట్లల వెడలనడచిలినన్న ఆలోచనమువలన అతని మనస్సు వేగిపోవుచున్నది. అతడు మంచి సారథి. మంచి మంత్రి. రేపు జరుగు ధర్మపరిషత్తు విషయమై అతనితో మాటాడవలయుననిగూడ పౌండ్రకు డనుకొనినాడు. ఇప్పు డాతడు కాశికయందుండెనా ! కాశికను వదలిపోయెనా ! హయశాలలో గుర్రములు చేయుచున్న హేషలు తన్ను మందలించుచున్నట్లు వినవచ్చుచున్నవి. ఆ హేషలతో శ్రుతి కలిపి గంగయు కోటగోడలను తరంగములతో తాకి చేయు ధ్వనులతో తన్ను మందలించుచున్నది. అత డీ ఆలోచనములు చేయుచు మౌనియై కూర్చుండెను. వాచాలుడు రెండు, మూడు సారులు పల్కరించినను అతడు మాటాడలేదు. అతని ఆ సంబోధన మాతనికి విన్పించనేలేదు వలె నున్నది. వాచాలునకు తోచుటలేదు. ప్రొద్దుపోవుచున్నది. ఆకలి యగుచున్నది. పౌండ్రకుడు తనవంకనే చూచుటలేదు. ఆలోచనాధీనుడై ఒక్కడై విచిత్రమైన అద్వైతమును భజించుచుండెనో ! వాచాలుడు మాటాడక కూర్చుండెను. ఎవ్వరైన నవి రాజమందిరములనుండి వచ్చుచున్నారేమో అని చూచుచు కూర్చుండెను. వెన్నెల కోటగోడల మీదుగా, చెట్లమీదుగా, రాజప్రాసాదములమీదకు ప్రసరించుచుండెను. ఆ వెన్నెల పడినంతమేర అది యదియని తెలియును, ఇతర మేమియు తెలియదు. చెట్ల తలలపై పడిన వెన్నెల ఆ చెట్ల తలలను చూపించుచున్నదే గాని, చెట్ల నన్నింటిని చూపించుటలేదు. ఎచ్చటనో దూరముగా కరదీపికలవారు వచ్చుచున్నట్లు కన్పించుచున్నది. అవగా కరదీపికలయందలి దీపపు వెల్గులు, వెల్గులతోడి దీపములుగా కన్పించినవి. చెట్లు గుబురులుగా నున్న చోటులలో, చీకటులలో ఆ దీపములు, ఆ చీకటి పెట్టుకొనిన తిలకములను పోలి కన్పించినవి. వాచాలు డూర్పు తీసుకొనినాడు. "వాసుదేవ !" అనినాడు. పౌండ్రకుడు మాటాడలేదు. వాచాలుడు మరియు బిగ్గరగా "వాసుదేవ" అనినాడు. పౌండ్రకు డప్పు డాతని చూచినాడు.

"ఎవరు ? వాచాలుడా ! ఇప్పుడు మన మెచ్చట నుంటిమి ! అవును ! కోటగోడపై నుంటిమి" అని ఆలోచనలు తొలగిన కన్నులతో చుట్టును పౌండ్రకుడు చూచెను. ఆకాశమును చూచెను. గంగను చూచెను. గంగలో ప్రతిఫలించుచున్న వెన్నెలలను చూచెను.

"వాచాలా ! చాల ప్రొద్దు పోయినట్లు లున్నది !"

"నెమ్మదిగా అనుచున్నావా ! వాసుదేవ ! దేవ తమరికోసము కరదీపికలవారిని పంపి వెదకించు చున్నట్లులు గూడా నున్నది. వారుగో ! వారుగూడ ఇటు వచ్చుచున్నారు ......"

"ఔను !"

అంతలో కరదీపికలవారితో కంచుకి కోటగోడల క్రింద కనుపించెను. వానిని చూడగా పౌండ్రకునకు నవ్వువచ్చెను. వానికి తానన్న పడదు. నుద

— [illegible] పేజీ చూడండి

మనము - మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

జఠరాశయము - వాంతి

ప్రతి అంగము నిర్మితి, అది నిర్వహించవలసిన విధులనుబట్టి ఏర్పడుతుంది. ఒక అంగమునకు సంబంధించిన బాధ, ఆ అంగమే వ్యాధిగ్రస్తమై దాని భాగములలో మార్పులు ఏర్పడి, అందువల్ల అది తన ధర్మములను నిర్వర్తించలేనప్పుడు కలగవచ్చును. అంగములో ఏవిధమైన మార్పులూ లేకపోయినా, దానితో నైరిక (Nervous) సంబంధము ఉన్న అంగములు వ్యాధిగ్రస్తములైనప్పుడు వాటి ప్రభావంవల్ల ఒక అవయవములో బాధా, రోగలక్షణములూ ఏర్పడవచ్చును. అంగము నిర్మితిలోనే మార్పులు కలిగించే రోగమును ఆంగికరోగములు (Organic diseases) అంటారు. ఆంగిక వికృతి లేకుండానే, వాటి ధర్మములు ఇతర కారణములచేత మారి వ్యాధిలక్షణములు ఏర్పడ్డప్పుడు, ఆ రోగమును ధార్మికరోగములు (Functional Disorders) అంటారు. ధర్మము అంటే విధి.

జఠరాశయంలో మార్పులు లేకుండానే, దానితో నైరికసంబంధము ఉన్న అవయవములలో వ్యాధి ఏర్పడినప్పుడు కొన్ని లక్షణములు ఏర్పడుతవి. అందులో "వాంతి" ఒకటి. జఠరాశయము తాను గానే రోగగ్రస్తమైనప్పుడు కూడా వాంతి ఏర్పడవచ్చును. ఈవిధంగా వాంతి, ఆంగికమూ, ధార్మికమూకూడా కావచ్చును. వాంతికలిగించే ఆంగిక రోగములను తరువాత వివరిస్తాను. ప్రస్తుతం ధార్మికంగా వాంతి ఎల్లా ఏర్పడుతుందో చర్చిస్తాను.

వాంతి కారణములు :

(1) జఠరాశయసంబంధమైన ఆంగికరోగములు.

(2) నైరికరోగములు (Nervous-disorders)

(3) విష ప్రభావము.

జఠరాశయము మ్యూకస్ మెంబ్రేనును ఇరిటేట్ చేసే వస్తువులు, ఆహారరూపంలోనో, ఎచ్ఛికంగానో కడుపులోకి పోయినప్పుడు, కడుపులో ఇన్‌ఫ్లమేషను ఏర్పడుతుంది. కొన్ని విషజ్వరముల లోనూ, ఇతర క్రిమివ్యాధులలోనూ, క్రిమిజనితములైన విషములు జఠరాశయమును ఇన్‌ఫ్లేం చేయవచ్చును. ఈవిధంగా బహిరంతరము అయిన విష ప్రభావంవల్ల, వాంతి యేర్పడవచ్చును. ఇది ఆంగికమైన వాంతి. కంటికి అసహ్యమైన వస్తువు కనపడ్డప్పుడు వాంతి వస్తుంది. ఎపెండిసైటిస్ (Appendicitis) కొలైటిస్ (Colitis) వంటి వ్యాధులలో వాంతి వస్తుంది. ఇది నైరికములయిన కారణములవల్ల ఏర్పడిన వాంతి.

వాంతి అంటే ఏమిటి ?

ఏ వస్తువైనా నోటిద్వారా బయటికి వచ్చినప్పుడు వాంతి అయినది అంటాము. నోటిలో ఊరే లాలాజలము బయటికి వస్తే వాంతి అనరు. ఈసొఫెగస్ (Oesophagus) లో దుర్మాంసవృద్ధి (New grouth) అయి దాని ద్వారము మూసుకొనిపోయినప్పుడు తీసుకున్న ఆహారము కడుపులోకి పోకుండానే తిరిగి వచ్చేస్తుంది. ఈసొఫెగస్‌లో తాత్కాలికమైన దుస్సంకోచము (Spasm) ఏర్పడ్డప్పుడూ ఇంతే జరుగుతుంది. దీర్ఘమూ, స్థానికమూ అయిన ఇరిటేషనువల్ల శరీరంలో నాళాకృతిగల అవయవములలో, ఉంగరం వంటి నిర్మితులు ఏర్పడి, నాళద్వారమును కొద్దిగానో పూర్తిగానో మూసివేయవచ్చును. ఇటువంటి నిర్మితిని స్ట్రిక్చరు (Stricture) అంటారు. ఈసొఫెగస్‌లో ఇటువంటి స్ట్రిక్చరు ఏర్పడి ఆహారం కడుపులో ప్రవేశించడానికి అవరోధం కలిగి వాంతి ఏర్పడవచ్చును. కొత్తగా పీచుధాతువు (Filrous-Tissue) తో శాశ్వతంగా ఏర్పడే ఆటంకము స్ట్రిక్చరు. కాని ఆహారనాళములలో అక్కడక్కడ గుండ్రని కండరముల ఆధిక్యతవల్ల ఉంగరముల వంటి నిర్మితు లుంటవి. వీటిని స్ఫింక్టర్లు (Sphincters) అంటారు. ఈ స్ఫింక్టర్లు సంకోచించినప్పుడు ఆ ద్వారములు కొద్దిగానో పూర్తిగానో మూసుకునిపోవచ్చును. పీచుపదార్థంతో ద్వారము మూసుకుపోతే స్ట్రిక్చరు అంటారు. కాని పీచుపదార్థముతో కాకుండా, అక్కడ ఉండే ధాతువే అధికవృద్ధిచెంది ద్వారమును మూసివేసినప్పుడు ఆ నిర్మితిని 'స్టినోసిస్' (Stenosis) అంటారు. "స్టినోస్" (Stenos)-అంటే "సన్నని" అని అర్థము. ఇటువంటి స్టినోసిస్‌లు, నాళద్వారము లన్నింటిలోనూ ఏర్పడవచ్చును. ఈసొఫెగస్ జఠరాశయముతో కలిసే చోట ఉండే స్ఫింక్టరును హృదయోన్ముఖ ద్వారము (Cardiac Spincter) అంటారు. హృదయానికి సమీపంగా ఉన్నందున దాని కా పేరు వచ్చింది.

ఈ హృదయోన్ముఖద్వారంలో స్ఫింక్టరు బిగదీసుకుని తాత్కాలికమైన అవరోధం కలగవచ్చును. అప్పుడు ఈసొఫెగస్ సంకోచశక్తిని కోల్పోయి, కూజా లాగా భాండీకరించవచ్చును. అప్పుడూ ఆహారం లోపలికి పోక, కక్కు రావచ్చును. ఈ కక్కు కడుపులోనించి వచ్చింది కాదు. ఇల్లా కక్కిన పదార్థంలో హైడ్రోక్లోరిక్ ఏసిడ్ ఉండదు. ఒక్కొక్కప్పుడు ఫేరింగ్సుగోడ ఒకచోట సాగి సంచీలాగా ఏర్పడి ఆహారం అందులోకి పోయి తిరిగి రావచ్చును. అల్లా ఒక అవయవం గోడ స్థానికంగా సాగిపోవడమును 'డైవర్టిక్యులం' (Diverticulum) అంటారు. 'డైవర్టిక్యులం' అంటే 'మారుదారి' అని అర్థము. రోడ్డుమీద వంతెన కడుతున్నప్పుడు వేసే మారుదారిని డైవర్షన్ అంటారు. లోపల బోలుగా ఉన్నవి, మెత్తనివి అయిన ప్రేగుల వంటి అంగములు గోడ సాగినప్పుడు డైవర్టిక్యులం ఏర్పడుతుంది. సాధారణంగా జీర్ణాశయభాగముల గోడలలో డైవర్టిక్యులం ఏర్పడుతూ ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో తిన్నది నోటిద్వారా తిరిగి బయటకు రావడమును "కక్కు" అంటాము. ఇది ఒక రకమయిన "ఆహార తిరోగతి" (Regurgitation-of food) ఒక క్రమంలో, ఒకమార్గంలో ఒకముఖంగా పోవలసిన వస్తువు అల్లా పోకుండ వెనక్కు తిరగడమును "రిగర్జిటేషన్" (Regurgitation) అంటారు. హృదయంలో ఒకభాగంనుంచి మరొక భాగములోకి పోవలసిన రక్తము కారణాంతరములచేత మళ్లీ అదేభాగమునకు రావడమునుకూడా రిగర్జిటేషనే అంటారు. దీనిని మనము "తిరోగతి" అనవచ్చును.

కడుపులోకి పోయిన వస్తువు తిరిగి బయటికి రావడమే నిజమయిన వాంతి. వాంతి ఏర్పడడానికి కారణములు చాలా ఉన్నవి.

(1) జఠరాశయములో ఇన్‌ఫ్లమేషను (Gastitis) : జఠరాశయము ఇన్‌ఫ్లేం కావడానికి కారణములు తరవాత వివరిస్తాను.

(2) అతిభోజనము : కడుపు భరించగలిగిన ఆహారం కంటె ఎక్కువ ఆహారం తిన్నప్పుడు వాంతి అవుతుంది. మరీ గబగబా పెద్ద పెద్ద ముద్దలూ, ముక్కలూ మింగితే వాంతి అవుతుంది.

(3) కొన్ని ఔషధములు : సాధారణంగా దగ్గు

—15 వ పేజీ చూడండి

సుశిక్షిత నటకుడు 'ధూళిపాళ'



"భీష్మ"లో దుర్యోధనుడు గా.

బి. ఏ. సుబ్బారావుగారు 'భీష్మ' చిత్రం తీస్తున్నప్పుడు, దుర్యోధనుడిపాత్ర ఎవరా ఎవరా అని అందరూ అనుకున్నారు. ఆయన ఆ చిత్రం షూటింగు మొదలుపెట్టారుకాని, దుర్యోధనుడు ఇంకా ప్రవేశించలేదు. సమర్థుడి కెవరికైనా ఇవ్వాలని, సుబ్బారావుగారు ఆలోచించసాగారు.

ఆ రోజుల్లోనే, మద్రాసు కృష్ణగానసభలో 'రోషనార' నాటకప్రదర్శనం జరిగింది. ఆ ప్రదర్శనలో రామసింహుని పాత్ర ప్రేక్షకులను ఆకర్షించింది. నాటకానంతరం, ప్రముఖులంతా గ్రీన్ రూములోకి వెళ్లి నటులందరినీ ప్రశంసించారు. 'రామసింహుడి' ని బాగా కొనియాడారు. ఆ పాత్రధారి ధూళిపాళ సీతారామశాస్త్రి! ఆనాడు ప్రదర్శనను చూచినవారిలో బి. ఏ. సుబ్బారావుగారు కూడా ఉన్నారు.

ధూళిపాళకు చాలాకాలంగా చిత్రాల్లో నటించాలనే అభిలాష ఉన్నది. ఐతే అతను నాటకాల్లో నటించటానికి మద్రాసు వస్తూ వెంటనే వెళ్లి పోతూ ఉండేవాడు. తనకు సినిమాల్లో నటించాలనే ఆసక్తి ఉన్నట్టు ఏ నిర్మాతతోనో, దర్శకునితోనో అంటే, దానివల్ల ప్రయోజనం ఎంతవరకూ ఉంటుందో అతను ఊహించాడు. సినిమాఛాన్సు మనకోసం కనిపెట్టుకుని కూచోదు— దాని కోసం మనం కూచోవాలి. తాను, మద్రాసులో కూచుని ప్రయత్నిస్తే లభించవచ్చునేమోకాని, తన కా ఛాన్సు ఉన్నదో లేదో ననే అనుమానంతో, ఆ ప్రయత్నాన్ని అతను విరమించుకున్నాడు. 'రోషనార' నాటకం ఐన మర్నాడు బి. ఏ. సుబ్బారావుగారిని, ధూళిపాళ కలుసుకున్నాడు! ఆతర్వాత తన ఊరూ వెళ్ళిపోయినాడు.

నాటకాలలో దుర్యోధనుడిగా ధూళిపాళకు మంచి పేరున్నదని సుబ్బారావుగారికి తెలుసు. ఆయన స్వయంగా, 'రోషనార' లో అతన్ని చూడటం కూడా తటస్థించింది. ఈ కారణంగానే సుబ్బారావుగారు ధూళిపాళకు ఉత్తరం వ్రాశారు. తను ఊహించకుండా, ఎదురుచూడకుండా ఉన్న సమయంలో ఈ 'ఛాన్సు' తనను వెదుక్కుంటూ వచ్చినందుకు సంతోషించి ధూళిపాళ రైలెక్కాడు.

సినిమా ఛాన్సు అటువంటిది. అది ఎప్పుడు వస్తుందో, ఎట్లా వస్తుందో ఎవరూ చెప్పలేరు అనేందుకు ఇదొక నిదర్శనం! ఆవిధంగా, అతను 'భీష్మ' లో దుర్యోధనపాత్ర ధరించాడు.

ధూళిపాళవారివంశంలో అటూ యిటూ ఉన్న తరాలలో కంచుకాగడా పెట్టి వెతికినా 'నటులు' లేరు. కాని — సీతారామశాస్త్రికి మాత్రం ఈ కళ అబ్బింది. అతను చిన్నతనంలో, బడిలో చదువుకుంటున్నప్పుడు ఒకటి, రెండు సార్లు నాటకాలలో పాల్గొన్నాడు. మొదటి సారిగా శ్రీకృష్ణతులాభారంలో నళినివేషం వేసినప్పుడు స్త్రీపాత్రలకు సమర్థుడని, ఆతర్వాతకూడా అతనికి చిన్న చిన్న స్త్రీపాత్రలు కూడా ఇచ్చేవారు. ఈ కారణంగానే అతను 'చింతామణి'లో రాధ, 'బొబ్బిలి యుద్ధం'లో మల్లమాంబ పాత్రలను ధరించసాగాడు.


గుంటూరు హైస్కూల్లో చదువుకున్న తర్వాత, అతను బాపట్ల సంస్కృతకళాశాలలో పంచకావ్యాలవరకూ చదువుకున్నాడు. అతను హిందీలో 'విశారదుడు!' నాటకాలు ఆడుకుంటూనే, గుంటూరులో హిందీ ఇన్‌స్టిట్యూట్ పెట్టి పది మంది పిల్లలకూ హిందీ నేర్పుతూ ఉండేవాడు. 1942 వ సంవత్సరంలో ధూళిపాళకు కీ. శే. మాధవపెద్ది వెంకట్రామయ్యగారితో పరిచయమైంది. అప్పటికి అతను ఆడవేషాలు వేస్తూండేవాడు. వెంకట్రామయ్యగారు, ధూళిపాళ వాచకాన్నీ, శక్తిసామర్థ్యాలను చూచి "అబ్బాయ్, నువ్వీ ఆడవేషాలువేస్తూ కూచుంటే ఏం ప్రయోజనం రా! మగాడివా యె; మగవేషాలుకట్టి నీ మగతనం చూపించు. ఆడవేషాలకు ఆడవాళ్ళు లేరూ!" అన్నారు. నాటినుంచి ధూళిపాళ స్త్రీపాత్రలకు స్వస్తి చెప్పి పురుష పాత్రలు ధరించసాగాడు. వెంకట్రామయ్యగారు ధూళిపాళకు, నటనలో చాలా మెళకువలు నేర్పారు. భావప్రకటన, సంభాషణ పలికే తీరు—మొదలైన అన్ని విషయాలలోనూ ఆయన ధూళిపాళకు 'ప్రైవేట్' చెప్పారు.

ముందుగా ధూళిపాళకు సహదేవుడు, నకులుడు పాత్రలతో 'రంగస్థలంమీద మొగతనం' ఏర్పడింది. తర్వాత తర్వాత అతను గయుడు, దుర్యోధనుడు వంటి పాత్రలను నటించసాగాడు. గుంటూరులో ఉన్న 'స్టార్ థియేటర్' వారి చాలా నాటకాల్లో పాల్గొన్నారు. ఈ సమాజంవారు 'ఉద్యోగ విజయాలు', 'గయోపాఖ్యానం', 'బొబ్బిలి యుద్ధం', 'వరవిక్రయం' మున్నగు నాటకాలను ఊరూరా ప్రదర్శించేవారు.

1949 లో గుంటూరులో చెళ్లపిళ్ల సన్మాన సంఘంవారు నాటకపోటీలు ఏర్పాటుచేశారు. అనేక సంఘాలవారు, 'ఉద్యోగ విజయాలు' ఆడారు. ఆ సమయంలో దుర్యోధనుని పాత్రలో ధూళిపాళకు 'ఉత్తమ నటుడు' బహుమతి వచ్చింది. విజయవాడలో జరిగిన బహుమతి ప్రదానంలో, చెళ్లపిళ్లవారి ఆశీస్సులను పొందుతూ ధూళిపాళ— 'సువర్ణ నటరాజ విగ్రహా'—న్ని స్వీకరించాడు! ఇది ధూళిపాళ కీర్తిని ఇనుమడింప జేసింది! అప్పటికే నాటకాల్లో అతను తరచు నటిస్తున్నా—ఈ సంఘటన తర్వాత అతను 'నటన'నే వృత్తిగా స్వీకరించవలసి వచ్చింది. అనేక ఊళ్లల్లో, పల్లెలలో, పట్నాల్లో అతను నాటకాల్లో పాల్గొన్నాడు! అనేకచోట్ల సన్మానాలు పొందాడు, అనేకులచేత పొగడ్తలు అందుకున్నాడు.

1958 లో గుడివాడలో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తులో 'మయసభ' ఘట్టానికి పోటీ జరిగింది. ఈ పోటీలో కూడా దుర్యోధన పాత్రకు ధూళిపాళ బహుమతి పొందాడు. 'భీష్మ' చిత్రంలోని దుర్యోధన పాత్రధారణకు, ధూళిపాళకు ఇంత 'తెరవెనక గాథ' ఉన్నది.

—53 పేజీ చూడండి



ధూళిపాళ సీతారామశాస్త్రి.

సరాగమాల

వి ఎ కె రంగారావు

ఈ వారపు రికార్డ్ రివ్యూ!

ఈ వారపు రికార్డ్ రివ్యూ :

మహామంత్రి తిమ్మరుసు జి. ఇ. 35301

పెండ్యాల సంగీతానికి ఎప్వరలక్ష్మి పాడిన పాటలు బహు కొద్ది. అనుకున్నవెంటనే గుర్తుకు వచ్చేవి "శ్రీదేవిని నీదు దేవేరిని", "వరాల బేరమయా" (శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం) "ఎటు కదలితివో" "రేపే వస్తాడంట గోపాలుడూ" (కృష్ణప్రేమ) అన్న పాటలు. ఈ నాలుగూకూడా మధురామృతాలు మేడలకు వేయని పునాదులు. మృదుల భావప్రవాహనాలకు పలుకని నాందులు. ఇటువంటి పాటలనే మరిపించగలదేమో అన్న భ్రమ కలుగుతుంది. "తిమ్మరుసు" లో వరలక్ష్మి పాడిన 'లీలాకృష్ణ' వింటుంటే.

రసికహృదయాలందు శృంగార రసోత్పాదనలో జాణ, వీణ, ప్రేమార్తులపట్ల మలయపర్వత సానువు, వేణువు, మూర్తీభవించిన స్వరలక్ష్మి, వరలక్ష్మి. పింగళి, పెండ్యాల ద్వయం వారి సాహిత్యం సంగీత సమన్వయం మధురాధర మాధుర్యమయం. ఇవన్నీ మేళవించిన పాట ఉండగా మరి శ్రోతలు కోరేదేమిటి ?

"లీలాకృష్ణ నీ లీలలు నే లీలగనైనా తెలియమగా
తెలిసీ తెలియని బేలలకడ నీజాలములేవీ చెల్లవుగా"

అని పింగళి రచన. పెండ్యాల ఈ పాటకు వరుస కూర్చడంలో రెండు రాగాలు, శ్రీరాగం, కాపి, అతి మనోహరంగా మిశ్రం చేశారు. ఇంత తేడా ఉన్న రాగాలు మరొకరే మిశ్రంచేయ సాహసిస్తే, అదాటు దారుణంగా తెలుస్తుండేది. కాని పెండ్యాల వారిచేతిలో ఆ మిశ్రం మనోహరమే కాదు, మనోజ్ఞము కూడ. నీలాకాశంలో "పలు రంగులా యింద్రచాపం" మోహావేశంలో పలువన్నెలా విరహతాపం.

రెండవ ప్రక్క లీల బృందం పాడిన "చరిత్ర ఎరుగని మహా పాతకం" అనే గీతం. దీని రాగం శివరంజని. ఈ పాటను తెలుగులోకి అనువదించాలంటే సన్నివేశగీతం. అంటే "సిట్యుయేషనల్ సాంగ్" అన్నమాట. తిమ్మరుసు కళ్ళు పీకించి వేసిన తరువాత రాయల హృదయంలో క్షోభ, భరించరాని ఆవేదన, మనకు లీల కంఠంద్వారా కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. ఈ పాటలో మరొక ప్రత్యేకత వెనకాల కోరస్‌లో వినవడే పై శ్రుతిని ఆలాపించే ఒక్క కంఠం.

మహామంత్రి తిమ్మరుసు జి. ఇ. 35302.

ఈ చిత్రంలోని అన్ని పాటలలోను త్వరితంగా జనాదరణ పొందబోయేది సుశీల, ఘంటసాల పాడిన యుగళగీతం "మోహనరాగ మాహా" అన్నది. మోహనరాగమే. ఈ రాగంలో ఉన్న పాటలు మన చిత్రాలలో కొల్లలు. ప్రతి చిత్రంలోనూ కనీసం ఒక్కపాటైనా [illegible] అనిపిస్తుంది. ఈ అచ్చు పాటల నుండి వేరుగా ఉండటానికి, వినవడటానికి మోహన్‌కు కొంచెం కల్యాణి కలిపారు పెండ్యాల. హిందూస్థానీ పద్ధతిలో ఈ మిశ్రమానికి భూప్ కల్యాణి అని వేరే పేరున్నది. కర్ణాటక సంప్రదాయానుసారం మోహన కల్యాణి అని కూడ అంటారు. వెన్నెలకు విరహం తోడైనట్లు, మందారాలకు మంచి గంధం జోడైనట్లు, నీలిమేఘాలకు నెమలి ఈడైనట్లు, శిశిరానికి శశాంకుడు రేడైనట్లు, మాధవునికి రాధ నీడైనట్లు సుశీలకు ఘంటసాల, కల్యాణికి మోహన్ అమరినవి.

అందరు విని ఆనందించవలసిన దీ పాట. ఆ ఆనందంలో హృదయాన వెలయించిన ప్రణయమూర్తిని తలచవలసిన దీపాటే. ఆ తలపుతో, స్మృతుల సంద్రములో సంతోషాన తేలవలసినదీ ఈ పాటే.

దీని రెండవ ప్రక్క ఆరభి రాగతత్వం. 'తథాస్తు స్వాములు కొలువండీ ఆస్తి వాస్తుల తెలియండీ' అన్నది. పాడినది లీల, ఘంటసాల. ఏదో ఒక తత్వంగా వింటానికి బాగానే ఉంది కాని చరణాంతాలలో హెచ్చుకి వెళ్లేటప్పుడు యిదరు గాయకులు శ్రమపడినట్లు తెలుస్తున్నది. పింగళి సాహిత్యంలో తత్వజ్ఞాన పదజాలంతోనే కూర్చిన మెత్తని హాస్యం ఉంది. పాట మధ్యనున్న "హరిఓం హరిఓం" అన్న ముక్కలు ఒక్క ఊపు ఊపేస్తాయి.

పదండి ముందుకు ఎన్. 69718

ఈ చిత్రం జనవరి 26 వ తేదీన విడుదలయింది. కాని ఈ రికార్డు మార్కెట్టులోకి వచ్చే సరికి సరిగా అయిదు నెలలయింది. ఆ పాటకి బి, సి, సెంటర్లలో కూడా ఆడేసి డబ్బాలు ఆఫీసుకి చేరిపోయినవి. అన్నిటిలోకి మంచిది, ప్రజల మనసుకు పట్టినది ఏపాటే అంటే, "మనసు మంచిది". ఇంత ఆలస్యంగా రావటం వలన రికార్డుల అమ్మకం చాల దెబ్బతిని ఉంటుంది. ఇంత ఆలస్యంగా రావటానికి రెండు కారణాలు కలిసి కట్టుగా వచ్చాయి. సినిమా విడుదల రోజుల్లో గాని 'ట్రాక్స్' ఇవ్వలేదు. ఆ యిచ్చిన 'ట్రాక్స్' అన్నీ సరిగ్గానే ఉన్నవి. ఈ ఒక్క పాటది తప్ప. పాట రికార్డు చేసేటప్పుడు టేక్ ముందు "ఒన్, టూ" అంటారు. అవి 'కట్' చేయకుండా ట్రాక్ పంపారు నిర్మాతలు. హెచ్. ఎం. వి. మద్రాసు ఆఫీసునుండి డమ్ డమ్ ఫాక్టరీ ఆఫీసుకి నిక్షేపంలా ఆ ట్రాక్స్ వెళ్ళింది. మూడు వారాల తరువాత "ప్రూఫ్" పంపారు మద్రాసు ఆఫీసుకి. అప్పుడు వింటే తెలిసింది పంపిన ట్రాక్‌లో "ఒన్ టూ" వదిలించలేదని. గోవిందా అంటూ డమ్ డమ్ ఆఫీసునుంచి ఆ ట్రాక్స్ తిప్పించారు. మరొక మూడు వారాలు. వచ్చిన తరువాత సౌండ్ స్టూడియోకి పంపి ఆ పాట, మాటలు కత్తెర వేయింపించి మళ్లీ పంపారు. మూడు వారాల్లో ప్రూఫ్ వచ్చింది. అంత ఆలస్యంగా చేయటమా వద్దా అని మరొక మూడు వారాలు సందిగ్ధావస్థలో ఉండి అప్పుడు 'ఓకే' చేశారు. అదీ కథ. ఈ గొడవ యిక చాలు. అసలు పాటసంగతికి వద్దాము.

"మనసు మంచిది వయసు చెడ్డది
రెండు కలసి కళ్లలోను చేసేను అల్లరి."

అని సాహిత్యం ఎవరిది ? ఇంకెవరు ఆత్రేయగారిదే.

"ఏమేమో చెప్పాలని ఎదురు చూస్తది
ఎదటికొస్తి మూగదై ఊరుకొంటది."

పల్లె మాటలుగాని, పల్లె పాటలుగాని పైరు గాలిలా ప్రశాంతంగా ఉంటాయి. ఈ పాటకు వరుసను కోదండపాణి గ్రామీణుల అమాయిక అనురాగంలో చేశారు. "చల్లగాలి జాడలో తెల్లమబ్బు నీడలో" సుశీల, ఘంటసాల కంఠాలు అలలు సాగిపోతవి.

"పెద్దవాళ్ళు ఉన్నారని అడ్డు పెడతది" అని ఘంటసాల అంటే,

"వాళ్ళు వద్దంటె కోటలైనా దాటిపోతవి" అని సుశీల జవాబు చెప్తుంది. కోదండపాణి తేలికగా అమర్చిన వాద్యగోష్ఠి "వెచ్చనైన ప్రేమ పండు వెన్నెలంటి" దనిపిస్తున్నది.

రెండవ ప్రక్క పిఠాపురం పాడిన "తమాషా దేఖో" అనే గోలపాట. ఆ గోలలో కూడ వినేవారి కాళ్ళూ చేతులు తన వశం చేసుకునే లయ ఉంది.

అప్పగింతలు జి. ఇ. 35300

చీకటి రాత్రులలో వెన్నెల కావాలా ? ప్రియ నిరీక్షణలో వేచి వాడిన మీ మనస్సున వింత పుష్పాలు వికసించాలా ? "మల్లె పందిరి పూసేవేళ వినండి."

"మల్లెపందిరి పూసేవేళ మది తొందర చేసేవేళ
పాటొకటి పలికిపోవే వయారి రామచిలుక."

అని మగకంఠం అంటే, స్త్రీ కంఠం అదే వేళలో

"ఆటొకటి ఆడిపోవే అందాల గోర్వంకా."

అంటుంది. నార్ల చిరంజీవి సాహిత్యంలో ప్రతి వాక్యంలో, ప్రతి పదంలో, ప్రతి మాత్రలో పల్లె వాతావరణపు కమ్మదనం నెమ్మదిగా వూరూరిస్తున్నది. గోపాలం వరసలోని ప్రతి చణుకు, ప్రతి మెళకువ అదే అందంతో విన్నవారిని తమ బందీని జేస్తున్నవి. వాద్య రచనలో పాశ్చాత్యధోరణి లీలగా వినపడకపోతే ఇంకా బాగుండేది. ఈ పాటను జానకి శ్రీనివాసు వేంవిదేయిని వెన్నెల హాయిని తమ కంఠాలలో పదిపి పాడారు.

రెండవ ప్రక్కనున్న సుశీల పాట "చిరునవ్వే వరహాలురా" అన్నది పడుచుదనపు బిగువులో కన్నెపిల్ల నగవులాగ ఉబుకుతున్నది. మధ్యమధ్య వినపడిన వింత ధ్వని గిటార్‌దే. సినిమాలో బల్ల గుడ్డ పట్టుకుని ఊగులాడుతూ పాడిన పాట కాబట్టి అంత రాణింపుకు రాలేదు. విడిగా వింటానికి చాలా బాగుంది.

★



(గత సంచిక తరవాయి)

"చదువూ సంస్కారమూ బోలెడంతా, ధనమూ దర్పమూ మరో అంతాగల ఒకనిర్మాత చిత్రం ప్రారంభించాడు. ఆయన ఉద్దేశాలు చాలా గొప్పవి. తెలుగుచిత్రాలు ఎప్పుడూ ఏడుస్తూ ఉంటాయనీ, లేకపోతే నవ్వుకోనిస్తాయనీ ఆయన అభిప్రాయం. విదేశాలలో తెలుగుచిత్రం ప్రదర్శింపబడాలని, అదీ ఆయనచిత్రమే కావాలని ఆయన పట్టు. శాంతారామూ, సత్యజిత్‌రాయీ లాంటి దర్శకులు తెలుగునాటకూడా ఉన్నారని అతని విశ్వాసం. కాని, 'ఈ నిర్మాతకు ఒక దారుణపు ఐడియా కూడా ఉంది. అదేమిటంటే, తాను 'సర్వజ్ఞుడి'నని! సినిమా పరిశ్రమలో తనకు తెలియని దంటూ లేదని వారి అభిప్రాయం. కథ, పాటలూ, మాటలూ, దర్శకత్వం, కెమెరా మొదలైన అన్ని శాఖలలోనూ ఆరితేరినవాడినని రోజూ రెండు పూటలా అనుకునేవాడు. అతనో చిత్రం తియ్యబోయాడు. పెద్ద రచయితనీ, పెద్ద దర్శకునీ ఏర్పాటు చేసుకున్నాడు. మంచి కథను ఎన్నుకున్నాడు. తారలను ఎన్నుకున్నాడు. తీరా 'స్క్రిప్టు' పూర్తయేసరికి, ఇది అలా క్కాదనీ, అది ఇలా క్కాదనీ అనటం ప్రారంభించాడు. సంభాషణలన్నీ తానే దిద్దసాగాడు—సీను ఎట్లా తియ్యాలో దర్శకుడికి చెప్పసాగాడు.—పాటల్లోని మాటలన్నీ మార్చసాగాడు. ఇది ఎవరికీ కిట్టలేదు. రచయితకూ దర్శకుడికీ కోపం వచ్చింది. 'మీ యిష్టం వొచ్చినట్టు చేసుకోవటానికి మధ్య మేమెందుకు ?" అని అడిగారు.

"పేరుకోసం" అన్నాడు నిర్మాత. అని—

"సినిమాల్లో నావల్టీ కావాలి. ఎంతసేపూ మీరు పాతపద్ధతులే ఆలోచిస్తున్నారు. ఆ పద్ధతులు మారాలి."

"మీరొచ్చి మా వర్కులో చెయ్యి పెట్టటం కొత్త పద్ధతా ?" అని అడిగాడు దర్శకుడు.

"అదికాదు. ఈనాడు శాంతారామ్ చిత్రాలు గొప్పవని అందరు అనటానికి కారణం ఏమిటి— అన్నిశాఖలూ అతనే స్వయంగా చూసుకుంటాడు, తెలుసా?" అన్నాడు నిర్మాత.

"చూస్తాడు—అతనికి అన్నీతెలుసు కాబట్టి!" అన్నాడు రచయిత.

"అంటే నాకు తెలీదనా?" అన్నాడు నిర్మాత.

ఎవరూ మాట్లాడలేదు.

"నేనే దర్శకత్వం వహిద్దామనుకున్నాను, కాని, మీరంతా జీవించేదెట్లా? మీకోసమే నేను మానుకున్నాను. ఈ దర్శకత్వం, రచన అన్నీ నాకు తెలుసును. చార్లీ చాప్లిన్ అన్నీ తనే చూసుకుంటాడు— అల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ అన్నీ తనే చూసుకుంటాడు— తెలుసా?"

"అయితేనరే అన్నీ మీరే చూసుకోండి—రేప్పొద్దున చిత్రంకూడా!" అని కోపంగా అనేసి రచయిత వెళ్ళిపోయాడు!

"వెళ్ళనివ్వండి. మీకెందుకు — ఏవన్ రైటర్‌ని తెస్తాను." అన్నాడు నిర్మాత.

"తెచ్చుకోండి" అని ఇంకా కోపంగా అనేసి దర్శకుడుకూడా నిష్క్రమించాడు దూకుడుగా.

"వెళ్ళండి. మీరోగం నే కుదురుస్తాను. నాకు తెలీదూ — మరో డైరక్టరుని తెస్తాను. లేదా అసిస్టెంటుచేత దగ్గరుండి చేయిస్తాను. వాడిని ఉద్ధరించినట్టూ అవుతుంది. స్క్రిప్టు కేమిటి—రాసివున్నదేకదా! అక్కడా అక్కడా మార్చిపారేస్తే సరి!" అని తాపీగా స్వగతంలో సంభాషణ చెప్పుకుని— కాఫీతాగాడు. అటూ ఇటూ చూసి, అసిస్టెంటును కేకేసి—"సినేరు నేస్తాను. నేనే సినేరు చేయిస్తాను" అన్నాడు.

"ఒద్దు. నాకు నా అసిస్టెంటు డైరెక్టరే కావాలి. ఎందుకంటే, ఇవాళ ఇది మీరు యిచ్చారని సంతోషించినా రేపు పొద్దున్న నాకివన్నీ తెలుసుకూడావదదు. కావాలంటే చిన్నకథ చెబుతాను వినం

—50వ పేజీ చూడు

సీత మెల్లిగా కళ్ళు తెరిచింది.

దూరంలో ఎద్దుల బండ్ల చప్పుడి వినవస్తున్నది. బళ్ళు యీ మలుపు తిరగడానికీ, నాలుగు ంటలు కొట్టడానికీ సరిగ్గా ఉంటుంది.

గొంతును పెనవేసుకున్న మురళి చిన్ని హస్తాల ంంచి మెల్లిగా విడదీసుకొని లేచింది. కిటికీ గ్గర నిల్చుని వీధిలోనికి చూడ నారంభిం ంది. వీధి దీపంవెలుతురు మినహా అంతా కటిక కటి, నిశ్శబ్దం.

"హాతే హసీ హోరా ...."

ఏదో బండివాడు కూనిరాగంతో ఒక సినిమా ాటను, నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ పాడ నారం ంచాడు. వీధి కాలసర్పంలా పెరిగిఉన్నది—జీవితం ూగ ?

నిదానంగా కిటికీ దగ్గరనుంచి లోనికి వెళ్లింది. ుభ్రంగా ముఖం కడుక్కొని, కుంకుమబొట్టు ెట్టుకుంది.

తివాచీ పరుచుకొని, వీణను ఎత్తుకొని మెల్లిగా ుటింది. 'రింగ్, రింగ్' అనే శ్రుతి పలికింది.

"సీతా, లేచావామ్మా"—అని అడిగారు తండ్రి.

"అవును నాన్నా"

"సరే పాడుకోమ్మా"

హృదయంలోని ఆవేశాన్నంతా 'రింగ్' అనే ధ్వనంలో వెలువరించింది. హృదయానికీ, సంగీతానికి ండే అంతరం చాలా చిన్నది. ఓంకారంగా లేచింది మె కంఠం.

"రారా, కృష్ణా, రాధాకృష్ణా, రా, రా"

కృష్ణుడే పరుగెత్తుకొని వస్తున్నాడా ?

గడియారం ఐదు కొట్టింది.

ఐదు గంటలకు లేపమన్నాడే, రాము? ఇంకా పది 'జుల్లో పరీక్ష లున్నాయి కదా ?' అని అను ంటూ రాముని లేపడానికి వెళ్లింది. తండ్రి ని దాటుతున్నప్పుడు 'ఓం పార్థాయ ప్రతి 'ధితాం భగవతా' అని తండ్రి 'భగవద్గీత' చద ం వినవచ్చినది. కాస్సేపు అలానే నిల్చుంది. ంతిదేవత ఈ ఇళ్లలోనే నివసిస్తున్నదా ?

"రాము, రాము"

"ఏమిటక్కయ్యా ?"

"ఐదు గంటలకు లేపమన్నావు కదరా ?"

"పోక్కయ్యా, ఇంకా పావుగంట ఆగి లేప యొ్యా"

"ఇప్పుడే ఐదు కొట్టిందిరా, కుంభకర్ణా"

'ఆచ్' అంటూ లేచి కూర్చున్నాడు రాము.

"అక్కయ్యా, నేను నీ రూంకు వస్తున్నాను. ు కొన్ని సందేహాలు ఉన్నాయి, తీర్చాలి"

'అలాగేరా, నేను నాన్నకు వేడినీళ్లు పెట్టి ్తు, నీవు పో !"

"సీతా, గంట ఏమైందమ్మా ?"

"నీవు పడుకోవమ్మా, ఇంకా ఇప్పుడు ఐదుం ు పాలవాడు కూడ రాలేదు."

ఇప్పక్కలో పడుకునివున్న శాంత ముసుగులో "అక్కయ్యా, నీ గది తలుపు కాస్త మూయ్యి, గు కళ్లలోనికి పడుతోంది. ఈ రాము వేరే తు చించుకొని చదువుతున్నాడు" అని అంది

"కానే, కుంభకర్ణి" అని నవ్వుకుంటూ త్రిప విడిచింది.

గదిలోనికి అడుగెట్టుతూనే "అమ్మా .... నేను .... లేచాను" అని అంటూ కేక వేశాడు మురళి.

"నా రాజా, ఎదీ రెండు 'జంప్' చేసి, మొహం కడుక్కొరా, చూద్దాం, మామ చదువుతున్నాడు, నువ్వూ చదువుదుగాని."

"మామా, నేను దూకుతాను, ఒన్ .... టూ ... అంటూ మంచం నుంచి దూకి పరుగెత్తాడు మురళి.

"ఏమిటిరా, నీ సందేహాలు, ఎకనామిక్సా, లాజిక్కా"

"అంతా ఈ వాల్మీకి రామాయణంలోనే అక్కయ్యా, తల, తోక తెలియడంలేదు. ఈ వాల్మీకి నా ప్రాణాలు తీయడానికి పుట్టాడు !"

"ఏదీ అర్థంకాలేదు ? ఓ, అశోకవనంలో, సీత రాముని తల్చుకొని ఏడుస్తూ ఉండే అధ్యాయమా ? చాలా బావుంటుందే మరి"

"ఆ ... నీకు బావుంటుంది. సరే, చెప్పక్కయ్యా"

సీత నిదానంగా ప్రారంభించింది. సీత స్థితిని వర్ణిస్తూంటే, మనస్సులో తన స్థితిని తలుచుకొంది.

రామాయణంలో సీత రాముడిని తల్చుకొని, ఏడుస్తూంది. సీత సెలవులు కోరుక్కుంది. తాను కూడ, తల్చుకొని శోకించలేదా, ఒకనాడు ? ఏనాడూ నవ్వుతూ ఉండే ఆయనని తల్చుకొని ఏడవలేదా, మొదట్లో ?" ఎప్పుడు వచ్చి తన్ను తీసుకొని పోతాడా, అని ఏడుస్తుంది, సీత. ఇక్కడ ఒక చిన్న మార్పు; ఈ సీతను పిల్చుకు వెళ్ళడానికి 'అతను' రానేరాడు. జీవితంలోనుంచి ఒక ప్రక్కకు తోసేశాడు. కంఠం గద్గదికమైంది, సీతకు.

"అమ్మా, నేను మొహం కడుక్కున్నా !"

"సరి, సరి, పోరా, అమ్మ నాకు పాఠం చెప్తూ ఉంటే, తొందర చెయ్యకు"

"సరా అమ్మ. నేను అలాగే చేస్తాను. నేను పోను" అని తల్లిని కౌగలించుకున్నాడు, మురళి.

"మురళి, మంచి పాపాయివి కదూ నీవు, పోయి పాఠాలు చదువుకుంటే, నేను నిన్ను ముద్దెట్టు కుంటాను !"

"సరేమ్మా" పోతున్న మురళి, మామను వెక్కిరించడం మరవలేదు.

"చూశావాక్కా, పిడ్లి. సరే, చెప్పు ! ఇంకా 'నల దమయంతి' వేరే ఉంది.

"ఏమిట్రా, అన్ని పాఠాలు నన్నే చెప్ప మంటావు, కాబోలు"

"అవునక్కయ్యా. 'వాల్మీకి రామాయణం', 'నలదమయంతి' నీవు చెప్తేనే బావుంది. మిగతా రేపు చూసుకుందాం. ఏమైనా 'రామాయణం' చదవడానికి బావుందికదా ?"

"కాస్సేపు ముందరు, వాల్మీకి ఎందుకు పుట్టాడో అని అన్నావు."

"పో అక్కయ్యా, సరదాకోసం అలా అన్నాను. సగేనక్కా, సీత, సావిత్రి మాదిరి ఆడవారు, ఇప్పుడు కూడా ఉన్నారా ?"

హృదయం ఉప్పొంగింది. "లేకపోలేదురా. ఎందరో ఉన్నారు. కాని భార్య ప్రేమకు అర్హుడైన భర్తలే, లేరురా !"

"లిప్‌స్టిక్, నైలాన్‌లు వేసుకుని తిరుగుతూన్న పతివ్రతలకు మేము దణ్ణాలు పెట్టాలి !"

"పొరబడుతున్నావు రాము" భర్త మారిపో యుంటే కూడా, చెడ్డవాడుగా ఉంటే కూడా 'ఒక నాడు మంచి మనిషిగా ఉండేవాడు' అని తల్చుకొని సుఖపడుతూండేవారు కూడ పతివ్రతలే!"


"భేష్, ఏమిటే ప్రసంగాలు."

గుమ్మందగ్గిర నిల్చునిఉన్న తయురాంవేపు చూశారు సీత, రాము.

"లేదన్నయ్యా, భర్త ఎలాంటివాడైనను, వానికి విధేయంగా ఉండేవారే పతివ్రతల అని అంటూంటే, వాని ఒకనాటి మంచితనాన్ని తల్చుకొని, వాడ్ని విడిచిపెట్టి జీవిస్తూండేవారుకూడ పతివ్రతలే అని అక్కయ్య చెప్తూంది"

"మంచి ప్రశ్న వేశావురా ! ఏమిటి సీతా, మీకి జవాబు ఇస్తూన్నట్టే, పాలవాడు వచ్చి నది కూడా మర్చిపోయినావే ! ఒరే, మీ వదిన నన్ను పాలు పట్టుకురమ్మని చెప్పి, తాను పెరటిలోనికి వెళ్లింది, ఆమె పతివ్రతా, కాదా ?"

"అరె, పాలవాడు వచ్చేశాడు ?" అని అను



కుంటూ పోతున్న సీత కంట [illegible] గమనించక పోవలేదు అన్న, జయరాంకు.

సీత గదిలోనించి వెళ్ళగానే 'ఒరే, రాము' అని పిల్చాడు.

"ఏమిటన్నయ్యా ?"

"ఒరే, నీకు మెదడు ఉన్నదా ? సీతను ఏమి అడగాలి, ఏమి అడగకూడదు అని తెలియనక్క ర్లేదు? ఐదు సంవత్సరాలుగా మేము ఆమె దేనిని మర్చిపోవాలి అని చూస్తున్నామో, దాన్నే తెచ్చి గొట్టి చెపుతున్నావు కదరా ? ఐదు ఏళ్ళుగా 'వాని' మీద ఒక కుట్ర చెప్పకుండా, నోరు తెరవకుండా ఉందే, సీతేరా నిజమైన పతివ్రత" అని ఆవేశంతో అన్నాడు జయరాం.


"నేను దాన్ని ఆలోచించనే లేదన్నయ్యా"

"కల్యాణీదూరా" అయరాం కంఠం గద్గదికమైంది.

"అమ్మా ఆరుగంటలైంది. పాలు తీసుకొన్నా, కాఫీ పెట్టనా ?"

"హాఁ .... వ్యాన్‌లో పెడిపిళ్ళు పెట్టు. నేనూ

—47 వ పేజీ చూడండి



వనితావాణి

పెళ్లి సంబంధాలు

పెళ్లిచూపులలో నిష్కర్షగా మాట్లాడుకోవటం తప్పు కాదన్న దానికి అందరూ అంగీకరిస్తారు. పోతే అమ్మాయికి ఆ హక్కు—అంటే అబ్బాయిని నడిపించి నవ్వించి, పలికించి, పాడించి చూసుకునే హక్కు లేదని రచయిత్రి అభిప్రాయమా? కనీసం అమ్మాయి అబ్బాయిని నాలుగడుగులు నడిపించి చూసుకో నవసరంలేదా? రచయిత్రిగారు అన్నట్టు, అమ్మాయి తండ్రి 'ఏదబ్బాయ్ రెండడుగులు వెయ్, ఈ పేరా చదువు. ఒక పాట పాడు. ఒక నవ్వు నవ్వు' అంటే అందుకు ఏ యువకుడైనా అంగీకరిస్తాడా? ఆ యువకుడి ఆత్మాభిమానం దెబ్బతినదూ? మరి అట్లాంటిది కాదా యువతి? అన్నివిధాలా పరీక్షించి నీవు నాకు నచ్చలేదు పో అంటే ఏ యువతి ఆత్మాభిమానం దెబ్బతినదు?

'సమత' (పాలకొండ)


*　　*　　*

కుమారి డి. విజయబాలగారి విమర్శ చదివిన తరువాత చాల ఆశ్చర్యమేసింది. పేరు చెప్పటంలోనే కంఠం ఎలాంటిదో తెలుస్తుందా? పేరు వధువు తరుపునా లేదా వరయినా ముందే చెప్పినప్పుడు మగ పెండ్లివారు ఏదైనా పాట పాడమనడం తప్పా! అందరూ చదువుకున్న వధువులే ఉంటారా! చదివిన చదువును బట్టే కంఠంలో నత్తి గాని, ఇతరత్రా ఉన్న లోపాలు తెలుస్తాయా! వధువును సాధారణంగా ఎవరో ఒకరు దగ్గరుండి తీసుకు వస్తారు. ఆ రావడంలోనే నడక తీరు తెలుస్తుందా! దృష్టి లోపం ఏమయినా వుందేమోనని పుస్తకం చదవమనవచ్చు. అంతమాత్రంచేత వ్యక్తిగత గౌరవానికి ఏమీ భంగం రాదే! వధువును నడవమనడం తప్పుకాదు. ఎన్నో మైళ్లు నడవమనడం లేదుగా! ఆ కాస్త దానికే పశువులుగా భావించడం సంస్కారమనిపించుకోదు. పైగా వచ్చింది పెండ్లి బేరానికి గాని, పశువుల బేరానికి కాదుగా! పెరే పెండ్లి చూపు అయిన తరువాత పెండ్లి స్థిరపడితే, మా అమ్మాయి, కంఠ మాధుర్యమూ, నడకలో సొగసూ, అందమూ చూసి చేసుకున్నాడమ్మా అని గొప్పగా అక్కమ్మ, పిన్నమ్మలతో చెప్పుకుంటారు. (కట్నం తీసుకోకుండా అయితే మరీను) రత్నమాలగారు వ్రాసినట్టు, తను చేసుకోబోయే యువతి తనకన్ని విధాలా సరిపోయి ఉండాలని ప్రతి పెండ్లి గాని యువకుడూ కోరుకోవడంలో అసహజమేమీ లేదనుకుంటాను. (ఎక్కువ అర్హతలు కావాలనుకున్న వాళ్ళు ఇరువక్షాలలోను ఉంటారు. అది వేరే విషయం.)

ఓ పెండ్లికాని యువకుడు (మల్లవరం)

*　　*　　*

ఇదీవరస—6　　సుందర్



ఆడవారూ - ఆచారాలూ

పి. యల్. చెన్నకేశ్వరీదేవి

"ఇంకా పింతసేపు, పన్నెండు దాటింది. ఇవాళ్టికి భోజనం పెట్టేదేమన్నా వుందా లేదా" అంటూ బాబాయి హాల్లో గొడవచేస్తున్నాడు. వంటింట్లోనించి "అయ్యో రాతా! ఇంకా పులుసు కాగనేలేదండి. అరగంటన్నా పడుతుంది. వడ్డించేసరికి" అంటూ పిన్ని సమాధానం. నీకు మరీ చాదస్తం ఎక్కువైపోయింది. నీ వంట అయ్యేసరికి నా ప్రాణం కాస్తా పోతుంది. వండుకుని ముప్పొద్దులా దానినే తిను" అంటూ బాబాయి చరచరా వెళ్ళిపోయాడు. వేసవి సెలవుల్లో నాలుగురోజులుండొచ్చుకదా అని మా పల్లెటూరు బాబాయిగారింటికి వెళ్ళాం. బాబాయి వ్యవసాయం చేస్తారు. పొద్దున నిద్రమంచంమీద పొలం వెళ్ళి 12 కొట్టాక వచ్చినా వంట అవదు పిన్నికి. ఎండలో పొలమంతా తిరిగి, పాలేళ్ళతో విసిగి వచ్చినా వడ్డించదు మా పిన్ని. ఇక ఆవిడ చాదస్తానికి అంతు లేదు. పిల్లలికి చద్దన్నాలు పెట్టి బడికి పంపుతుంది. మాకు కాఫీ లిచ్చేది. వెంటనే మడికట్టుకునే అలవాటు ఆమె కసలు లేనేలేదు. పొద్దున 4 గంటలకు లేచినా 10 గంటలదాకా ఆవిడకి పైపని తెమిలేది కాదు. పనిమనిషి తోమిన గిన్నెలు మళ్ళీ తోమేది. ఊడ్చిన ఇల్లే మళ్ళీ ఊడ్చేది. 10 దాటాక కాలవకి స్నానానికి వెళ్ళి మడినీళ్ళు తెస్తూవుండేది. దోవలో ఏ పిల్లలో పడేసిన దారంముక్క తొక్కావని మళ్ళీ స్నానానికి వెళ్ళి మడినీళ్ళు తెచ్చుకునేది. ఈతతంగం అయి, పొయ్యిమీద ఎసరుపెట్టేసరికి 11 దాటేది. ఇక వంట అయాక 1 గంట పూజచేసేది. ఈ కార్యక్రమమంతా తడిబట్టలతోనే సుమా. అప్పుడు వడ్డించేసరికి 1 అవుతూఉండేది. నిజానికి మా ప్రాణాలా కడబట్టిపోతూండేవి. చాటుగా హోటల్లో ఏ ఇడ్లెన్నో తెప్పించుకు తినేవాళ్ళం. ఎందుకంటే పిన్నిచూస్తే ఆ హోటలుతిండి తినటం ఏమిటని కోప్పడుతుంది. హాస్టళ్ళలో మేం పడే బాధ, మేం తినే తిండి చూస్తే చదువు మాన్పించి కూచోబెట్టేది. ఆవిడకీఉన్న ఆచారం, చాదస్తం అంతా ఇంతా కాదు. ఇంట్లో పిల్లలు పదిమంది ఉన్నారు, ఆడబిడ్డలు, మరుదులు ఉన్నారు, పని తెమలదు — అనుకోవడానికి ఆస్కారం లేదు. పిన్నికి ఇద్దరే మగపిల్లలు. నలుగురికి వంట చేయటానికి ఒంటిగంట దాటటంలో ఏమీ అర్థం లేదు. పిల్లల్ని బడికి పంపించి మడికట్టుకుంటే బాబాయివచ్చేవేళకు అవలీలగా వడ్డించవచ్చు. లేచింది మొదలు పిల్లల్లో తానుతూ, తడిబట్టలతో సతమతమవుతూ, చేసినవే చేస్తూ, లేనిపోని కాలవ్యాపన చేయటంలో అర్థంలేదు. పైగా ఆవిడ ఆరోగ్యం కూడా ఈ తడిబట్టల స్నానాలతో చెడిపోయింది. పిన్నిలాటివాళ్ళు ఈ ఇరవయ్యో శతాబ్దంలోకూడా చాలామంది ఉన్నారు. ఎండలో పనివాళ్ళతో పొలమంతా తిరిగి పనిచేయిస్తూ, అలసి, సొలసి, ఆకలితో వచ్చిన భర్తకు 1 గంట దాటినా భోజనం పెట్టలేకపోతే ఆ భర్తకి కోపం రావటంలో, విసుక్కోవటంలో అసమంజసం ఏమీ లేదు.

'ఎందుకు పిన్నీ అంత చాదస్తం; కొంత తగ్గించుకోరాదూ. బాబాయికి కోపం వస్తోందికదా' అంటే 'మీరేమిటి అట్లా అంటారు. ఇంత మంచి సాంప్రదాయకులింట్లో పుట్టి, మెట్టి మాలకూడు ఎల్లా తినాలమ్మా, ఈ చదువుకున్నవాళ్ళందరూ ఇంతేనంటుంది. ఇక మేం నోరెత్తం. ఆవిడ తన చాదస్తానికి ఆచారం అనే పదాన్ని అన్వయించుకుని సంతృప్తిపడుతోంది. ఆ ఆచారం ఇంట్లో కలతలు రేపుతోందని తెలిసికూడా తగ్గించుకోలేకపోవటాన్నే చాదస్తం—మూర్ఖత్వం అంటారు. అసలు ఆచారం అన్న పదానికి అర్థం తీసుకోవాలంటే కష్టం. ఒకవిధమైన క్రమబద్ధపు అలవాట్లను ఆచారాలు అంటారు. అవి వంశపారంపర్యా వస్తాయి. అయితే ఆ ఆచారాలను కాలానుగుణ్యంగా, పరిస్థితుల కనుగుణ్యంగా ఉపయోగించుకోవటంలోనే గొప్పదనం ఉంది. కొన్ని ఇళ్ళల్లో ఈ ఆచారాల పేరిట అనేక విచారకరమైన విషయాలుకూడా జరుగుతూ ఉంటాయి. ఒకవిధంగా ఈ ఆచారాలు ఆడవాళ్ళలోనే ఎక్కువనుకుంటాను. వాళ్ళే ఎక్కువ పట్టుదల కూడా చూపిస్తారు. (వాళ్ళే అన్నందుకు మన్నించండి. నేను కూడా అందులోదాన్నేగా) మాకు తెలిసిన కుటుంబం ఒకటి ఉంది. ఆ ఇంటావిడకి ఏవేవో ఆచారాలనే ఆదర్శాలున్నాయి. ఏమాట మాట్లాడినా అది మా ఇంటి ఆచారం కాదంటుంది. ఇంటి ఆచారం అనేపేరుతో ఆడపిల్లల్ని బడికిపంపి చదువు చెప్పించలేదు. పదోఏటే పెళ్ళిచేద్దామని ఆవిడ ఉద్దేశం. ఈకాలంలో పదేళ్ళపిల్లని చేసుకొనేవారు బహు తక్కువ. అందులో ఏమీ చదువు లేదు. పదేళ్ళకే ఏమి చదువువస్తుందనేరు. సెకండు ఫారం అన్నా చదవవచ్చు. ఇప్పుడు ఆ అమ్మాయికి 24 దాటాయి. ఆపిల్లకి పెళ్లికాలేదు. ఆతరవాత పిల్లకి 22 దాటాయి. ఆ పిల్ల కూడా పెళ్లికుంది. ఎవరైనా చూడటానికి వస్తే ఏం చదివిందని అడుగుతారు. ఏమీ చదువుకోలేదుకాని, ఇంట్లో పనిపాటలు చాలా బాగా చేస్తుంది. వంట నలభీమపాక మనుకోండి. పూజావిధానం, వ్రతవిధానాలు బాగా చాతనవును. అంటే పెళ్లి చేసుకునే అబ్బాయిలు ఈ ఇరవయ్యో శతాబ్దంలో లేరు. ఆ పిల్లలకి బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా పెంచారు. సంగీతమన్నా, ఏ హిందీ అన్నా చెప్పించరాదా అంటే ఆ చెప్పేదికూడా మగవాడేగా. అట్లా మగవాడిని పెట్టి ఆడదానికి చదువులు చెప్పించటం మా ఇంటావంటా లేదు. చదువులు రాకపోతే అల్లాగే ఉంటారు అని ఆవిడగారి ఉవాచ. ఇంటి ఆచారాలు అని ఆవిడ అలా కూర్చునేంతకాలం ఆ అమ్మాయిల స్థితి అంతే.

ఆచారాలు అని బాధపడేవాళ్ళు కేవలం ఆడవాళ్ళే కాదు. మగవాళ్ళల్లో కూడా ఉన్నారు. మా బంధువులు ఒకరున్నారు. ఆయనకి నలుగురు మగపిల్లలు, నలుగురు ఆడపిల్లలున్నారు. వారిది మంచి సంపన్న కుటుంబం. మగపిల్లలు బాగా పెద్దచదువులు చదువుకున్నారు. అయితే వారికి చదువుకున్న ఆడపిల్లలంటే మహా చెడ్డ దురభిప్రాయం. ఆ ఉద్దేశంతోనే ఆడపిల్లలకి చదువు చెప్పించలేదు. చదువు చెప్పిస్తే ఎక్కడ చెడిపోతారోనని వారి భయం. ఏమీ చదువుకోకుండానే వారి ఒక పుత్రికారత్నము ఆమెదోవ ఆమె చూసుకుంది. కొడుకులకి కూడా ఏమీ చదువుకోని పల్లెటూరి పిల్లల్ని కట్టబెట్టారు. వాళ్ళు ఏకుమేకులై కూర్చుని మావగారితో ఛీ అంటే ఛీ అంటున్నారు. పాపం ఆయన తన మూర్ఖత్వానికి ఇప్పుడు చింతిస్తున్నారు.

ఆడవాళ్ళుకాని, మగవాళ్ళుకాని అతి చాదస్తులై పోకూడదు. వారికి ఏవైనా ఆచారాలనే పట్టుదల లున్నా, కాలానుగుణ్యంగా, పరిస్థితుల కనుగుణ్యంగా నడుచుకోవాలి. లేకపోతే ఎన్నో విపరీత పరిణామాలు సంభవిస్తవి. చేతులు కాలాక ఆకులు పట్టుకునే కంటే ముందే జాగ్రత్తపడి, తమ పట్టుదలలు న్యాయమైనరీతిగా పెట్టుకుంటే సంసారాలు ముచ్చటగా సాగుతాయి. ★

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!



కౌసల్యా ప్రొడక్షన్స్‌వారి "నువ్వా – నేనా ?"లో రాజశ్రీ

అంతా మనవాళ్ళే!!

'కృష్ణానంద్'

కళ కాదోయి క్రిటిక్కూ! ఇది కథ కాదోయి రైటరూ!! ఇది వ్యాపారమోయ్ బాబా! ఇది వ్యాపారమే! — ఈపాట చూడగానే స్లోగన్‌లా ఉందా ? కాదు ఇది ఓ కొత్త ఉద్యమం— అంతా మంచివాళ్లే పరిశ్రమించే సినీపరిశ్రమలో ఓ మంచిరోజున ఉదయించిన అనగా డెవలప్ అయిన నినాదమది ఇందుకు వివాదం అక్కర్లేదు ఒకవేళ ఎవరేనా కాదు 'కళ' అంటే వెంటనే పన్నులు ఎత్తేయించండి, అవార్డు లిప్పించండి బాక్స్ ఆఫీసు మూసేసి మీ క్రిటిక్కులకు సినిమాని చూపిస్తాం అనక మీదారి మీది క్రిటిక్కులబాధ వాళ్లదీను అంటారు—మరేమి అనుకుంటారు ? నిర్మాతలను — 'కల'గని అనక చంపక మనీ చకోరమనీ అక్షి అని పక్షి అని నాలుగు ముక్కలు రాయడమా ? సినిమా అంటే అంతా కలిపి మూడక్షరాలు అనుకుంటారేమో కేవలం ముక్కోణంమీద హీరో, విలనూ, హీరోయినూ అనే మూడు పదార్థాలను నిలబెట్టి వరుసగా తేలికగా ఓ ఇరవై రీళ్లు తీయడమేగా అంటారేమో అసలు ఆ పై మూడు పదార్థాలను ఒక ముక్కోణంమీద ఒక ఫ్రేములో నిలబెట్టడం ఎంత "ఘనమో" మీకేం తెల్సు అదీగాక "క్రిటిక్" లకు మూడక్షరాల బొమ్మకి ఆరు లక్షలు కావాలే (అక్షరాలు కాదు రూపాయలు!) అన్నది తోచదు వాళ్లసొమ్మేం పోయిరి! అందుకనే నిక్షేపంలాంటి బిజినెస్‌ను పట్టుకుని 'కళా' అని 'రంగ' మని మారుపేర్లెడతారు అదీగాక 'పన్ను' కట్టే వాటిలో సినిమా దేశంలో ముఖ్యమైన స్థానం వహిస్తుంది కదా ? పన్నులు కట్టేది బిజినెస్సా ? కళా ?—ముమ్మాటికీ వ్యాపారమే. అనగా నిర్మాతలు బిళ్ళగుడ్డీ, అచ్చుగుడ్డీ, ప్రేక్షకుడి ముక్కు గుడ్డీ కూడా లౌక్యం లేకుండా ఒప్పుకోవల్సిన సత్యమన్నమాట — అదే సినిమా "వ్యాపారమని", అదీగాక పెట్టుబడిగల గాన పలుకు'బడి' లో వ్యాపారమనే పాఠం క్రిటిక్‌లు నేర్చుకోలేకపోడం కేవలం దగా (?) మొన్న నొకసారి అవార్డులిస్తూ రాధాకృష్ణపండితుడు అన్నాడు "సినిమాలకు సమాజంలో ప్రజల స్థాయి పెంపొందించడంలో పాత్ర ఉంద"ని మరి అదేకదా నిర్మాతలు చేసే వ్యాపారం ? కాని కొంచెం తేడా ఉంది పండితులు చూస్తారా ఏమేననా ? అవార్డు లిస్తారుగాని చూసేవాళ్ల కోసరం తీసే బొమ్మలసంగతి వేరు కాస్త మార్పు ఉండాలి

ఎంత చైతన్యం!

సన్నంగా, సరళంగా, కేవలం జీరోగా టాక్సీలో (నిర్మాతల చుట్టూ) తిరుగుతూ వచ్చిన హీరోను కార్లలో తిరిగే హీరోయిన్‌అంత లావుగా, హీరోయిన్‌లను అంతకంటే భారీగా, రెండు కార్లకు చాలినంతగా పెంచినదీ, సినిమా కాదుటండీ ? అందుకే యిది పరిశ్రమా, శ్రమా, వ్యాపారం కూడాను విలన్‌తో హీరోనూ హెలికాప్టర్‌మీద మేఘాలమీదకి పంపి దేవదానవులు పూలవాన కురిపించునంతవరకూ హీరోయిను, గ్లిసరిన్ కన్నీళ్లు ఇంకువరకూ "బాక్సింగ్" ను ఫ్రీస్టయిల్‌లో చేయించి—ఈలోగా ఇది చూడటం తమ బిజినెస్ కాదు అనుకునే ప్రేక్షకులకు నిద్ర రాకుండా బ్యాక్‌గ్రౌండులో మ్యూజిక్కూ—హాల్లో కుర్చీల్లో నల్లులూ పెట్టేది సినిమా కాదుటండీ ?

అంచాత ఇలా వ్యాపారమై వర్ధిల్లు సినిమాని అనవసరంగా కొందరు క్రిటిక్కులు 'కళ' అని తిట్టకూడదు ఔచిత్యమనీ, నేటివిటీ అనీ, వాస్తవికత అనీ, కాపీ అనీ, లేనిపోని మాటలతో ఆడిపోసుకోకూడదు అంచేత 'బిజినెస్' లో 'సెక్స్ అప్పీలు' అవకూడదు దాన్నే 'పబ్లిసిటీ' అంటారు! (అది వ్యాపారస్తుల జన్మహక్కు ఆడమార్కే శరణం! ఆడమార్కే పదిలం!! అని ఊరుకోవాలి, పాడుకోవాలి) "ఎక్స్‌ప్లాయిటేషను" అని అవుటాఫ్ ఫ్యాషనైన మాట వాడరాదు "బిజినెస్ టాక్‌టిక్స్" అనాలి లేదా 'టేక్ (టిక్)' అనాలి, వినోదమిచ్చుట సదాశయమే ఎందుకనగా పన్నులు కడతారు గనుక! పన్నులు కట్టే దెందుకురా! ప్రణాళికలు రాసేందుకురా! అవి రాసే దెందుకురా ? రామరాజ్యానికె! గాన పనికొచ్చే కొత్త సినిమాకథలు రాయడానికి — ప్రస్తుతం వ్యవధిలేదుగనుక వెంటవెంటనే పన్నులు కట్టి పురోగమించాలిగనుక "కాపీలు" ఎలాగా ఓ పాతిక తీయాలిగనుక కథా 'కాపీ' అయితే 26 మాత్రమే అవుతాయిగనుక—పాత కథనే తీస్తారు! పైగా మార్కెట్‌లో ఏది బాగా పోతే దాన్నే తీస్తారు. ఒకవేళ కొందరు కిట్టనివాళ్లు అవార్డులు 'రాలేదు', మన బొమ్మలన్నీ పెకండు

—46 వ పేజీ చూడండి

నికో

క్రిమిసంహార సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి

మీ చర్మాన్ని, మొటిమలు, పొక్కులు, పేయడంనుంచి కాపాడి పరిశుభ్రంగా ఆరోగ్యంగా వుంచుతుంది. దీనితో నిత్యం తల రుద్దుకొంటే, దీని క్రిమిసంహారనురగ, చుండ్రు రాకుండా కాపాడుతుంది. నిరుపమానమైన నికో క్రిమిసంహార సబ్బు మీకు మూడు విధాల లాభం చేకూరుస్తుంది: అది పరిశుభ్రంచేయడం, క్రిములను నాశనంచేయడం, సంరక్షించడం. మీ చర్మానికి కావలసిన సంరక్షణ నిత్యంచేస్తుంది.



NATIONAL PD 9162

—మొట్టమొదటి క్రిమిసంహార సబ్బు, నిత్య ఉపయోగానికి.

ఎఫ్. బి. ఐ. కథలు-8

హంతకుని మరణం తర్వాత విచారణ

నార్మన్ అబట్

ఆ బుధవారంరాత్రి 10 గంటలకు ఒకయువకుడు డిట్రాయిట్ నగరంలోని కాస్ఎవెన్యూ (వీధి)లో ఒకబార్ ప్రవేశించి ఒక 'డ్రింక్' ఆర్డర్ చేశాడు. వ్యక్తి చూడటానికి చాలా సాధారణంగా ఉన్నాడు.

డ్రింక్ త్రాగుతున్నంతసేపూ చుట్టుప్రక్క వాళ్ళతో మాట్లాడుతూ, అప్పుడప్పుడూ టెలిఫోన్ చెయ్యటానికి వెళ్లివస్తూ ఉండేవాడు.

కొంతసేపటి తర్వాత బంగారురంగు జుట్టుగల ఒక అందమయిన అమ్మాయి లోపలికి వచ్చి, ఒక బల్లవద్ద కూర్చుని 'డ్రింక్' ఆర్డరుచేసింది. ఈ యువకుడు ఆమెదగ్గరకు వెళ్లి కొంతసేపు మాట్లాడి ఆమె వెళ్లిపోయిన తర్వాత 'బార్' వద్దకు తిరిగివచ్చేశాడు.

ఆ అమ్మాయి తిరిగిరావటానికి ఆట్టేసేపు పట్టలేదు. అరగంటలో అంతకుముందు కూర్చున్న సీటులోనే వచ్చి కూర్చున్నది. ఆ యువకుడు మళ్లీ ఆమెతో కూర్చుని మాట్లాడి తిరిగి వచ్చేశాడు—కాని ఈసమాటు చేతిలో ఒకపెద్ద రివాల్వర్ ఉంది!

అందరినీ చేతులుపైకెత్తి నుంచోమని చెప్పాడు.... లోనుంచి 250 డాలర్లు తీసుకున్నాడు, తర్వాత అక్కడ ఉన్నవా రందరివద్ద సొమ్ముదోచుట్టు కొనడం ప్రారంభించాడు.

దారినపోయే మనిషి ఒకడు డ్రింక్‌కోసం లోప లకు రాబోయి లోపల దృశ్యంచూసి పోలీసులకు టెలిఫోన్ చెయ్యటానికని పరిగెత్తుకుంటూ వెళ్లిపోయాడు. దొంగ ఇది గమనించలేదు.

కొన్నినిముషాలలో పోలీసువారు సిడ్నీ ఓకానర్, మైకేల్ చాబునిక్‌లు ఇద్దరూ బార్‌లోనికి వచ్చారు. అప్పటికి దోపిడీ ఇంకా ముగియ లేదు. వారి రాకతో చిన్న కోలాహలం ఏర్పడింది. కాని వెనువెంటనే దొంగ తుపాకితో రెండుగుళ్ళు పేల్చాడు. ఓకానర్‌కి దెబ్బతగిలి పడిపోయాడు. అయినా ఇద్దరు పోలీసులూ తమ తుపాకులలోని గుళ్ళన్నింటినీ పేల్చేశారు.

రెండు మరణాలు

మరికొందరు పోలీసులు వచ్చేసరికి ఓకానర్‌తో బాటు దొంగకూడా మరణించాడని తెలిసింది. వేలిముద్రలనుబట్టి అతను అంతకుముందే జైలు శిక్ష అనుభవించిన 26 ఏళ్ల చార్లెస్ మాటాక్ అని గుర్తుపట్టారు.

ఈ కేసు ఇంతటితో ముగిసిందని మీా రనుకో వచ్చు. దొంగతోబాటు పోలీసు చనిపోవటం దారుణమేకాని ఇటువంటివి ఎన్ని జరగటంలేదు?

కాని ఇది, అంత తేలిక విషయంకాదు. పోలీసు డిటెక్టివ్‌లు ఈ హత్య మునుపు జరిగిన సంఘటనలు కొన్ని గుర్తుకితెచ్చుకుని తుపాకి కాల్పులలో అదృశ్యమయిన 'బంగారుజుట్టు వనిత' కోసం వెతకటం మొదలుపెట్టారు.

చార్లెస్ మాటాక్ రివాల్వర్‌ని తనిఖీచేశారు. అది అసలు 'యజమాని' వద్దనుంచి కొంతకాలం క్రితం దొంగలించినదని తెలిసింది. అతనిజేబులో ఒక కార్డు ఉంది. దానిని 'సోషల్ సెక్యూరిటీ కార్డ్' అంటారు. వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ కార్డులో ఉంటాయి. కార్డుమీాద పేరునిబట్టి అది మరెవరిదోనని గ్రహించి ఆ వ్యక్తిని ప్రశ్నించిచూశారు. అతను, తనకార్డు చాలారోజులనుంచి కనిపించటంలేదని డూప్లికేట్ కూడా తీసుకున్నానని చెప్పాడు. ఇతను అంతకుముందే విడాకులు పుచ్చుకున్నాడు కనుక కార్డు విషయమై అతని మాజీ భార్యను అడిగారు. ఆమె, మేటాక్‌విషయం తనకేమీా తెలియదని చెప్పింది. ఆ కార్డు ఎలాపోయిందీ తనకు తెలియదనికూడా చెప్పింది.

అయినా ఈమెవల్లనే ఈ విచారణకు ముఖ్యమయిన ఆధారం ఒకటి దొరికింది. (మత్తు పదార్థాలు కొన్ని ఇంట్లో దొరకటంచేత ఈమెను తర్వాత శిక్షించారు.) ఈమె ఇల్లు చాలామంది స్త్రీలు వ్యభిచారానికి వాడుతున్నట్లు పోలీసు అధికారులు కనుక్కున్నారు. వారిలో ఒక 18 సంవత్సరాల జీన్‌ఫిన్‌లీ జుట్టుకి రంగు వేసుకున్నదని తెలిసి విచారణ జరుపగా మేటాక్ దోపిడిచేసిన రాత్రి వచ్చిన 'బంగారురంగు జుట్టువనిత' తనేనని ఒప్పుకుంది.

పాతచరిత్ర

ఆమెచెప్పిన కథఇది: మేటాక్‌ను తనుకొన్నివారాల క్రితం కలుసుకుంది. కొంతెండబ్బు అప్పుగా తీసుకుని, హత్యజరిగినరాత్రి —1956 జనవరి 17వ తేదీ—అతను కాస్ఎవెన్యూలోని బార్‌కి తన కివ్వవలసిన డబ్బుతీసుకురమ్మని చెప్పగా వెళ్లింది. ఇష్టంలేకపోయినా దోపిడిలో పాల్గొనవలసి వచ్చింది.



మేటాక్‌వద్ద తుపాకీ ఉన్నట్లు తనకి తెలీదు.

ఆమె చెప్పినది పోలీసులు నమ్మలేదు. ఇంకా ప్రశ్నించగా ఆమె తన కథ కొంచెం మార్చిచెప్పింది.

మేటాక్ తనకి ఫోన్‌చేసినది డబ్బుకోసంకాదు, ఆమెవద్దనున్న తుపాకీకోసం. అతనంటే భయం కాబట్టి చెప్పినట్లుచేసింది. మేటాక్ ఆమెను తిరిగి ఇంటికి పంపించాడు— మరికొన్ని తోటాలు తెచ్చేం

—45 వ పేజీ చూడండి



కన్నడమూలం: త్రివేణి
అనువాదం: శర్వాణి

జరిగిన కథ

'కెండిమల్లి' యజమాని సదాశివరావు గారు, భార్య లలితమ్మగారి ప్రోద్బలం వల్ల తమ ఏకైక పుత్రిక ఇందిరను మోహనుడికిచ్చి వివాహం చెయ్యాలని నిశ్చయించి, పైచదువులకు అతణ్ణి అమెరికా పంపుతారు. మోహనుడు అమెరికా వెళ్ళిన కొద్ది కాలానికి లలితమ్మగారికి గిరిరాజా కలుగుతాడు. ఇందిర ఈ సంగతి చెప్పితే మోహనుడు పట్టిపట్టనట్టు సమాధానం వ్రాస్తాడు. కొడుకే క్లేశం కలిగించిన లలితమ్మగారు కూతురు పెళ్ళి చూడకుండానే దిగులుతో కన్ను మూస్తారు. అమెరికానుంచి తిరిగి వచ్చిన మోహనుడు ఇందిరతో వివాహానికి ఇష్టపడడు. అతడి అంతర్యం కనిపెట్టిన ఇందిర మనస్సు వికలమై తోటనుంచి ఇంటిదారి పడుతుంది. వెనుక వస్తున్న మోహనుడు గోతులోపడి గాయపడతాడు. రావుగారు అతణ్ణి ఇంటికి చేర్పించి వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తారు.

(గత సంచిక తరవాయి)

రావుగారు ఆరింటికి లేచివచ్చినప్పుడూ ఇందిర అలాగే కూర్చుని ఉంది. రావుగారు కూతుర్ని భుజం మీద తట్టి "ఇందిరా" అన్నారు.

ఇందిర తండ్రివైపు చూసింది.

"మోహన్‌ని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాలి. నువ్వు అతడికి కాఫీ ఇచ్చి....."

రావుగారి ధ్వనివిని మేలుకున్నాడు మోహన్.

"మేలుకున్నారా మోహన్‌రావ్, ఇప్పుడు హాస్పిటల్‌కు వెళ్ళివద్దాం."

"ఊహూ, నేను మా ఊరికి వెళ్ళిపోతాను."

"డాక్టరుగారు ఎలాచెప్తే అలాగేచేద్దాం. వాళ్ళు ఊరికి వెళ్ళవచ్చు అంటే అలాగేచేదాం."

"ఊహూ, నేను వెళ్ళితీరాలి. నే నిక్కడ ఉండలేను" —అంటూ మోహన్ ఇందిరవైపు చూశాడు.

"ఇదేం పరాయిఇల్లుకాదు. మీ ఇంట్లో మీరుండటానికి ఎందుకు సంకోచం?"

మోహనుడికి రావుగారిమాటలు శూలాల్లా గుచ్చుకున్నాయి. మళ్ళీ ఇందిరవైపు చూశాడు.

"ఆయనను పంపడానికి వీలుంటే పంపించు నాన్నా."—అంది ఇందిర.


"ఆవేం మాటలమ్మా ఇందిరా? అతడికి నయమయ్యేదాకా ఇక్కడఉండి కదలటానికి వీల్లేదు."

"మైసూరు పెద్ద ఊరు. అక్కడ మంచి డాక్టర్లుంటారు." అంటూ వాదించింది కూతురు.

"ముందు ఇక్కడిడాక్టర్ల అభిప్రాయం కనుక్కుందాం" అంటూ వెళ్ళిపోయారు రావుగారు.

అప్పుడే లేచిన పుట్టయ్య హడావిడిగావచ్చి

—43 పేజీ చూడండి


సత్యమూర్తి
నన్ను కాదనేసి మనకాలేజీ ఎలక్షన్లలో మావిద్యార్థిని సపోర్ట్ చేస్తావుట్రా అందువల్ల యి దగ్గరా నేను దూరమూ అయ్యామన్నమాట. అసలు నీకుంగాడికు తేడా ఏమిట్రా?
కొంచెం జరిగి —
— రెండడుగుల దూరం మాత్రమే...



తన నాట్యంతో హిరాడ్ అంటిపాస్‌ని మెప్పించిన సలోమీ, జాన్‌బాప్టిస్ట్ తల కానుకగా కోరుతుంది.

సినిమాకథ :

కింగ్ ఆఫ్ కింగ్స్

జరిగిన కథ

రోమన్ సైనికులు జెరూసలేంను ఆక్రమించిన కాలంలో జోసెఫ్, అతడి భార్య మేరి బెత్లహాం చేర్తారు. మేరీకి గుర్రాల శాలలో జీసస్ జన్మిస్తాడు. ఆ శిశువును సంహరించేందుకు జెరూసలేం రాజు హిరాడ్ ప్రయత్నించగా జోసెఫ్ మేరీలు ఈజిప్టుకు పారిపోయి, అంటిపస్ రాజ్యానికి వచ్చాక జెరూసలెంకు తిరిగివస్తారు.

కాలం చాలా చిత్రమైంది. ఆగకుండా సాగిపోయే కాలచక్రపు కదలికలో మానవునకు ఒక్కొక్క రోజు నిస్సారంగా ఓమహాయుగంగా కన్పిస్తుంది. మరొకరోజు మహాపర్వదినంగా, ఎంతో ఆశాభరితంగా, ఎన్నో యుగాలవి, యుగాని కొకటిగా జరిగేవి-కట్టకట్టుకు వచ్చినట్లు ఒకేరోజున జరిగిన సంఘటనలకు కాలచక్రం కూడా ఓ క్షణంపాటు విస్తుపోతూ నిలబడిందా అనిపిస్తుంది. అలాంటిది, అంతకన్న అపూర్వమైందేమో కూడా, జీసస్ బాప్తిస్మందిన రోజు!

అదేరోజున కొత్త రోమను గవర్నర్ పాంటియస్ పిలేట్ జరూసలేం పరిసరప్రాంతాలు చూచేందుకు తనభార్య క్లాడియాతో,కొంత మంది రోమను అంగరక్షకులతో బయల్దేరాడు - పిలేట్ తన రథాన్ని క్లాడియా! అధిరోహించిన వాహనానికి దగ్గరిగా తీసుకువెళ్లాడు. "క్లాడియా! మా తండ్రి చక్రవర్తి మన వివాహసమయపు కానుకగా ఇచ్చిన ఈ జెరూసలెం నగరం ఇదే! చూడు ఎంత చక్కగా ఉందో!"

క్లాడియా "ఈ నగరాన్ని పాలించగలవాళ్లు రోమ్‌ను కూడా పాలించగలరంటారే పాంటియస్!" అంది విస్మయంతో, దీనికి పాలకుడవైన నువ్వు చాలా గొప్పవాడివనే భావం ధ్వనించేట్లుగా. ఈ మాటలో ఆ రోమన్ వీరుని నరనరాల్లో ప్రవహిస్తున్న ఆడంబరం, దర్పం, ప్రపంచ రాజ్యాలను హస్తగతం జేసుకున్న జాతివాడిననే అహంకారం రక్తంగా మారి ముఖారవిందాన్ని ముంచెత్తి సొంపు చేకూర్చాయి. వాళ్లిద్దరు అలా సల్లాపాలాడుకుంటూ అలా అలా విహరిస్తూ రక్షకబలంతో సహా ఓ నీటిబుగ్గ దగ్గరకు చేరారు. అయితే వాళ్లను కోని దుస్సంఘటన ఎదురైంది

వచ్చేది రోమన్ గవర్నరు గనుక, ఆడంబరం, అట్టహాసం వుంటాయి గనుక వాళ్ల రాకనుగూర్చి తెలుసుకోటంలో కష్టమేమీ ఉండదు. తమ యూదుజాతి కంతటికి రోమనులు ప్రబల శత్రువులని, వాళ్ల నాశనానికి సమయం వెతుకుతూ సైన్యాన్ని రహస్యంగా సమకూర్చుకుంటున్న యూదు విప్లవవాది బరబ్బాస్‌లాంటి వాళ్ళకు తెలియకపోతుందా ? రోమన్ గవర్నర్ పాంటియస్ నీటిబుగ్గదగ్గరకు వచ్చేలోగానే బరబ్బాస్ తన పటాలంతోపాటు ఆ ప్రదేశం చేరాడు. అతడికి చేదోడు, విప్లవదళ ముఖ్యాధిపతిగా వున్న జూడస్ ఇస్కారియట్ కూడా

41-వ పేజీ చూడండి



ప్రేమకానుక
సత్యమూర్తి 9
ఇప్పుడు మా నుతాజు చూడు
అది ఆసీసా తిరగేసి ఆకుర్రాడినోట్లో కుక్కుతాడు
ఒరేయ్ ఊపిరాడక చచ్చిపోతాడు త్రోయ్ ఆ సీసా ఇలా తీసేయ్
???
తెలిసిందిరా తెలిసింది వీడికి అమ్మ కావాలిరా అమ్మ
ఇదా పాటూ?
కరెక్ట్ వీడికి అమ్మకావాలిరా.
పోనీ వీణ్ణి తీసికెళ్ళి వాళ్ళమ్మకు ముప్పన్ని పారేస్తే
బాగుంటుంది..
కానీ ఈ అర్ధరాత్రా..పైగా వీణ్ణిమనం తీసుకొచ్చిన పనేమిటిరా
మరెలాగా?



ఆంధ్రసచిత్ర వారపత్రిక
వారఫలాలు

దైవజ్ఞపోతూరి శ్రీరామమూర్తి

10-8-1962 శుక్రవారము మొదలు
16-8-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

దైవానుగ్రహంవల్ల ఈ సమయంలో మీ కృషి సకాలంలో ఫలిస్తుంది. నిరుత్సాహం తొలగిపోతుంది. గతకాలంలో అడ్డంతిరిగిన వ్యవహారాలు క్రమంగా మార్గానికి వస్తవి. శుభకార్యాలు జరుగుతవి. వృత్తికి సంబంధించిన ముఖ్య కార్యాలలో కొంత ఆలస్యం కనుపించగలదు. "అంతయు మన మేలునకే" అనే సామెత మీ అనుభవంలో తెలుస్తుంది. సాధారణంగా ఎవ్వరితోనూ వాద ప్రతివాదాలకు దిగవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. దూరపు ప్రయాణం చేయవలసి వస్తుంది. లోగడ మీ రిచ్చిన స్వతంత్రంవల్ల మిమ్ములను చులకనగా మాట్లాడేవా రుంటారు. సమయంలో ఉద్రేకం తెచ్చుకోకుండా మీ బాధ్యతలను నెరవేర్చుకొనండి. అధికారులు అనుకూలిస్తారు. 15, 16 తేదులలో కార్యసిద్ధి, లాభవార్తలు, దేహశ్రమ. —

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

గతవారంకన్నా మీస్థితి మెరుగుగా ఉంటుంది విశ్రాంతి మాత్రం ఉండదు. కాని ఏ సందర్భంలోనూ మీ మాటకు ఎదురుమాట ఉండదు. ధనాదాయ విషయంలో ఏర్పడిన సందేహ కారణాలు తొలగిపోతవి. మీరు ఇతరులకు వ్రాసే ఉత్తరాలు మొదలయిన వానిలో అవతలవారికి అనుమానాలు కలుగకుండా చూచుకొనండి. అకస్మాత్తుగా కుటుంబంలోనివారికి అనారోగ్య బాధలు కలుగతవి. వృత్తి వ్యాపారాలలో ధన సహాయం లభిస్తుంది ఇంతకుముందు మీ మాటలను అపార్థం చేసుకున్నవారు తమ పొరపాటును గ్రహించుకొంటారు తీర్థయాత్రలవంటి ప్రయాణాలు చేస్తారు. ఎదటివారి అభిప్రాయాన్ని ముందే గ్రహించటంవల్ల మీ కార్యక్రమాలు సాఫీగా సాగిపోతవి. 10, 11 తేదులలో అయినవారితో పేచీలు, కష్టవార్త, స్వల్ప లాభం.

> **గ్రహస్థితి**
>
> వృషభ మిథునాలలో అంగారకుడు, కర్కాటకంలో సూర్య రాహువులు, సింహంలో బుధుడు, కన్యలో శుక్రుడు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, వృశ్చిక ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఎంత పెద్ద కార్యమైనా మీ శక్తికి మించుతుందని భయపడవలసిన అవసరంలేదు. ఆర్థిక చిక్కులనుంచి తప్పించుకొనటానికి మొదట్లో మార్గం తోచదు. రాజకీయాలలో పదిమందినీ అనుసరించి పోగలుగుతారు. శుభ, సంతోష కార్యాలలో మీ మనస్సుకు ఉత్సాహం తక్కువ. పట్టుదలతో మీ ధర్మాన్ని నెరవేర్చుకుంటూ మాట రాకుండా చూచుకొంటారు. విశేషంగా డబ్బును వినియోగించవలసిన పనులను వాయిదా వేసుకొనవలసి వస్తుంది. మీకు అనుకూలంగా మాట్లాడ తగినవారు సమయానికి లభించరు. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండవలసిన సమయం. రికార్డు గాని, ముఖ్యమైన వస్తువులుగాని ఇతరుల చేతికి పోకుండా జాగ్రత్తపడటం అవసరం. 14, 15 లలో అపవాదులు, దేహశ్రమ.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

వేష భాషల ఆడంబరంతో పదిమందినీ ఆకర్షించవలసిన సమయం. ఈవిధంగా చేయగలమనీ, జరుగుతుందనీ ఊహించగల అవకాశం ఉండదు. విశేషంగా ధనం వచ్చి ఖర్చు అవుతూ ఉంటుంది. సంఘంలో గౌరవం లభిస్తుంది. బంధుమిత్రుల వద్ద నుంచి ఆదుర్దా కలిగించే వార్తలు రావచ్చు. కుటుంబ కార్యకలాపాలలో అభ్యంతరాలు కనుపించినా, ఓర్పు వహించటం మంచిది వృత్తి ఉద్యోగాలలో తోటివారి ఆదరాభిమానాలు లభిస్తున్నా మనస్సులో ఏదో ఒక అసంతృప్తి మాత్రం బాధిస్తూ ఉంటుంది. మంచి మాటలతో మిమ్ములను కార్యరంగంలో దింపి చల్లగా జారుకునేవా రుంటారు. మీ శక్తినిబట్టి ముందే అంచనా వేసుకొనటం అవసరం. 11, 12 లలో గౌరవ ప్రాప్తి, అనారోగ్య సూచనలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

సాధ్యమైనంతవరకు తప్పు మీమీదకు రాకుండా జాగ్రత్తపడవలసిన కాలం. ఉపయోగంలేని శ్రమాధిక్యం అవుతుంది. ఇతరులతో కలిసి చేయు వ్యాపార వ్యవహారాలలో ప్రతికూల వాతావరణం కనిపిస్తుంది. కోర్టు వ్యవహారాలలో రాజీ మార్గంలో పోవటం అవసరం. చాలావరకు ఆర్థిక చిక్కులు తొలగుతవి. తోటివారితో పోటీ పెట్టుకుని నిష్కా

ణంగా భారం పైన వేసుకొనవద్దు. వాహనాలు మొదలైనవి కొనటానికి అవకాశాలు ఏర్పడుతవి. స్వవిషయంలో శ్రమ తీస్తూవున్నా మిత్రుల విషయంలో మీ వాగ్దానాలను చెల్లించుకోగలుగుతారు. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. మొత్తం మీద విశేషవ్యయంతో కూడిన సమయం. 13, 14 తేదులలో సంఘంలో గౌరవం, కార్యభారంవల్ల విసుగుదల.

*　　*　　*

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా,)

కుటుంబంలో జరుగవలసిన పనులు మందంగా సాగుతవి. ప్రతిదీ ముందు అంచనా వేయటం మాత్రం జరుగుతుంది. నౌకరులతో పేచీలు రాతగిన సూచన లున్నవి. క్రొత్త వ్యాపారాలవంటి వాటియందు ఆసక్తి కలుగుతుంది. తలవనితలంపుగా తగాదాలు పరిష్కారం అవుతవి. ముందు మీరు ఆలోచించుకున్న విషయాలే సమయంలో మరచిపోవటంవల్ల మీ ఆలోచనలు కార్యరూపం పొందలేక పోతవి. మీ శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకొని పై అధికారుల మెప్పు పొంద గలుగుతారు. మనోధైర్యం బాగుంటుంది. విలాసవస్తువులు కొంటారు. స్నేహితుల సమస్యలను పరిష్కరించటంలో కొంత భారం పైన వేసుకొనవలసి వస్తుంది. 12, 13 తేదులలో ధనలాభము, బంధువులవల్ల కార్యానుకూలత, దైవకార్యాలు.

*　　*　　*

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

విషయం స్వల్పం, ఆలోచన విశేషం. అప్పుడప్పుడు మీకు తెలిసే వార్తలు ఒకదాని కొకటి పొందిక ఉండవు. దైవబలంవల్ల ఆరంభించిన వ్యవహారాలు జయప్రదంగా పూర్తి అవుతవి. ఓర్పు లేని మనుష్యులు మీతో కలహించటానికి ఎదురు చూస్తూ ఉంటారు. ప్రయాణాలు చేస్తారు. విద్యావ్యాసంగాదులకు ప్రోత్సాహకరమైన పరిస్థితులు ఏర్పడుతవి. వృత్తిలో మీ అనుభవంవల్ల క్రమక్రమంగా కొన్ని మార్పులను అనుసరించగలుగుతారు. సాహసకార్యాలయందు ప్రవేశించతగిన సమయం కాదు. ఈ సమయంలో తటస్థపడే పెద్ద మనుష్యులవల్ల ఉపకారం జరుగుతుందనే ఆశ పెట్టుకోవద్దు. అయినవారివల్ల నిష్ఠురాలు రాతగిన కాలం. 10, 11 తేదులలో కుటుంబంలో శుభకార్యాలు, వృత్తిలో శ్రమ, కలహాలు.

*　　*　　*

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

వ్యావహారికంగా జయప్రదమైన కాలం. మీ ప్రయత్నంతో నిమిత్తం లేకుండా కార్యసిద్ధి పొందగలుగుతారు. సమయం గుర్తెరిగి ముందుకు పోగలరు. ఒకప్పుడు మిమ్ములను ఆందోళన పెట్టినవారే మీకు అండగా నిలుస్తారు. సుఖదాయకమైన సమయం. కుటుంబవిషయాలలో మనశ్శాంతి తగ్గుతుంది. ఒకసారి చేసిన పనినే తిరిగి చేయవలసి వస్తుంది. అవసరానికి మించిన ఖర్చులు జరుగుతవి. విలువగల వస్తువులు కొనే సందర్భాలలో మోసం జరిగే సమయం. శుభపుణ్యకార్యాలు జరుగుతవి. లాటరీ, చట్టా వ్యాపారం మొదలైన వాటిలో ఫలితం ఉండదు. వృత్తి ఉద్యోగాలలో చిన్న చిన్న లోపాలు వస్తూ ఉంటవి. 15, 16 తేదులలో సుఖభంగము, పనులలో వ్యతిరేక లక్షణాలు.

*　　*　　*

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

కాలం జరుగుతున్నకొద్దీ మనోధైర్యం లభిస్తుంది. ముందుగా జాగ్రత్త తీసుకొని మీ అంతస్థు నిలబెట్టుకోగలుగుతారు. వృత్తిలో మంచి మార్పులు వస్తవి. పిల్లల ఆరోగ్యం బాగుంటుంది. మీ మంచితనంతో నలుగురియొక్క ఆదరాభిమానాలను పొందగలుగుతారు. ఈ సమయంలో ఎంత విశేషంగా మీ డబ్బును వినియోగిస్తారో ముందు అంత విశేషంగా ఉపయోగం పొందగలుగుతారు. మీ ఆరోగ్యం ముందుకన్నా సంతృప్తికరంగా ఉంటుంది. త్రిప్పట అధికం కావచ్చు. స్నేహితుల హాస్యప్రసంగాలను విని విననట్లు త్రోసివేయవలసిన సమయం. మొదట మీ అజాగ్రత్తవల్ల జరిగిన పొరబాట్లు చివరకు మీ అదృష్టానికి కారణం అవుతవి. 11, 12 లలో ప్రయాణ సూచనలు, ధన వ్యయము.

*　　*　　*

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

దైవబలం బాగున్నది. ఇప్పటివరకు సంశయాస్పదంగా జరుగుతున్న పనులు తలవని తలంపుగా ఫలించగల సమయం. మీ కష్టం వృథాకాదు. ఒకరిద్దరు మిత్రులు మిమ్ములను చులకనచేసి మాట్లాడగల అవకాశా లున్నవి. వ్యవహారరంగంలో గౌరవం దక్కుతుంది. ఓర్పుతో మీ బాధ్యతలను సకాలంలో నెరవేర్చుకుంటారు. మాటలలో తొందర పడవద్దు. అధికారులవల్ల మాట వస్తుందనే భయం తొలగిపోతుంది. వారాంతంలో మీ ఆరోగ్యం చెడుతుంది. కుటుంబంలో మీ అభిప్రాయాన్ని ప్రోత్సహించేవా రుంటారు. సమయంలో మంచి సలహా, సహాయము లభిస్తవి. అప్రయత్నంగా ఫలితం లభించగల సమయం. 14, 15 తేదులలో పోటీపడి జయం పొందగలుగుతారు. విశ్రాంతిలేని పనులు.

*　　*　　*

—ఈ వారము ధరలు—

బంగారు ధర ఈ వారాంతంలో పెరుగుతుంది. వెండిధర వారం ఆరంభంలో కొద్దిగా పెరిగి, వారం రెండవ భాగంలో మందీ వస్తుంది. వేరుశనగపప్పు ధరలో నిలకడ తక్కువ. మొత్తంమీద గిరాకీ సూచనలు, నూనె ధర 12, 13, 14 లలో మందిని ఎదురు చూడతగిన సూచన లున్నవి. నూవుల ధర పెరుగుతుంది. కాని, వెంటనే తగ్గవచ్చు. మిర్చి ధరలో హెచ్చు తగ్గులు ఉండవు. వారాంతంలో గిరాకి వస్తుంది. ధాన్యం ధర కొద్దిగా తగ్గుతుంది.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


గుట్టుగా పనులు నెరవేర్చుకుంటారు. ధనరూపంలో ఫలితం సాధారణంగానే ఉంటుంది. కాని, మానసికంగా సుఖం పొందగలుగుతారు. కుటుంబంలో సంతృప్తికరమైన పరిస్థితులు ఏర్పడుతవి. పిల్లలమూలంగా సుఖము, ఆనందము లభిస్తవి. మిమ్ములను స్తోత్రం చేసే మనుష్యులు కొందరుంటారు. విషయం గ్రహించకుండా తొందరపడవద్దు. ఒక పనికి మరొక పనికి అభ్యంతరం అవుతూ ఉండటంవల్ల మధ్యమధ్య నిరుత్సాహం తోస్తుంది. కాని, దైవికంగా మరొక మార్గంలో సహాయం లభిస్తుంది. పాటివారికి ధైర్యం చెప్పి మీరుకూడా చురుకుగా కార్యంలో ప్రవేశించగలుగుతారు. సమయానుకూలంగా అవకాశాన్ని వినియోగించుకుంటారు. 12, 13 తేదులలో ధనలాభం, అనుకూల వార్తలు.


*　　*　　*

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

మొదట్లో కాలం కలిసిరాలేదనే ఆదుర్దా. తీరా అవకాశం లభిస్తే ఉపయోగించుకొనటానికి ఆటంకాలు. మీరు ఎంత ఆరాటపడినప్పటికీ వృత్తిలో శ్రమ తప్పదు. అధికారుల ఆదరం లభిస్తుంది. బాధ్యతలు కొంతవరకు తగ్గి మనస్సుకు నెమ్మది కలుగుతుంది. ఈ సమయంలో ఎవరు ఏమి చెప్పినా వినవలసిన కాలమే గాని, సలహాలను ఆచరణలో పెట్టటం అసాధ్యం అవుతుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండండి. ధనాదాయం మామూలుగా ఉంటుంది. సాధ్యమైనంతవరకు అప్పు చేయవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. వారం రెండవభాగంలో మాటపట్టింపులు రాగలవు. 13, 14 తేదులలో గౌరవలాభం, క్రొత్తవారి స్నేహం, కార్యసిద్ధి. ★


రోజంతా చల్లగా మరియు
సువాసన వెదజల్లుతూ ఉండుటకు
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడండి
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఎంతో మెత్తగా, పుష్పమువలె శీతలత్వమును మరియు సువాసనను కలిగి వుంటుంది! ఇది చికాకును కలిగించే చెమటను త్వరగా పీలుస్తుంది. మీరు రోజంతా సువాసన వెదజల్లుతూ హాయిగా ఉండుటలో సహాయపడుతుంది. దీనిని అన్ని కాలములలోనూ ప్రతి రోజూ ఉపయోగించండి!
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపించబడినది)
WT-P 3274



ఉపనిషత్సారం

అప్పిచ్చువాడు వైద్యుడు
ఎప్పుడు నెడతెగక పాఱునేరును
ద్విజుడున్
చొప్పడిన ఊర నుండుము
చొప్పడ కున్నట్టి యూరు చొరకుము.
నరుడా !

తా॥ అక్కఱ వచ్చినపుడు బాకీ ఇచ్చువాడును, ఆబాకీ ఎక్కువై మనోవ్యాధితో మంచమెక్కినప్పుడు మందులు ఇచ్చుటకు వైద్యుడును, ఆ వ్యాధిబాధ, అప్పులబాధ భరించలేక పడి ఆత్మహత్య చేసుకొనుటకు ఒక జీవనదియు, చచ్చిన తరువాత కర్మ చేయుటకు ఒక బ్రాహ్మణుడును, చాలా అవసరము. ఈ అనుకూలములు గల గ్రామమందే నివసింపవలయును. లేనిచో అట్టి గ్రామమున ఉండరాదు.

(ఇది ఋణోపనిషత్తు అంతిమాశ్వాసము నుండి గ్రహింపబడినది)

జి. నరసింహామూర్తి (టి. కె. పల్లి)


కాంతాస్తుతి


కమలాక్షి నర్పించు కరములు కరములు
శ్రీకాంత వర్ణించు జిహ్వ జిహ్వ
సుందరాంగిని చూచు చూడ్కులు చూడ్కులు
మదిరాక్షి దనిలిన మనము మనము
వెలది నాకర్షించు వీనులు వీనులు
పూర్ణేందు ముఖిమీది బుద్ధి బుద్ధి
పద్మాక్షి వలగొను పదములు పదములు
చిగురుబోణికి మ్రొక్కు శిరము శిరము
వనజనేత్రిని చింతించు దినము దినము
సరసిజాక్షిని ప్రకటించు చదువు చదువు
పద్మగంధిని బాగడెడి పలుకు పలుకు
తమ్మికంటిని గూడెడి తనువు తనువు.

*　　*　　*

చెలియను రెండక్షరములు
తెలపోయనివాడు లేడు, తథ్యము జగతిన్,
చెలి! నీ నామ మహాత్మ్యము
తెలియక నా శివుడు కూడ తికమక పడడే!

డి. ఆర్. శ్రీనివాసమూర్తి (కురబలకోట)







[illegible] ఒక్క మెరుపు—

వెనువెంటనే దిక్కులు దద్దరిల్లేట్టు ఒక్క గర్జన—

గమ్మత్తైన వింతైన పాటగా హోరు—

కమ్మగావున్న పాట వినబడ్డట్లు ప్రకృతి ఒక్కసారిగా నిశ్శబ్దమైంది.

తోడులేక బయటికి వచ్చిన కడపటి సూర్య కిరణం ఎక్కడో దాక్కుంది.

దరిద్రుడు తలంటుకుందా మనుకుంటే వడగళ్ళవాన ఎదురైనట్టు, ఏడాదిపాటు ఆలోచనలు, సమాలోచనలు కొనసాగించి, ఒకానొకమిత్రుని ముఖ్యమైన పనిమీద కలుసుకుందామని వంద మైళ్ళ ప్రయాణంచేసి వస్తే ఎదురైన స్వాగతం ఇది. వందగజాలదాకా ఇల్లు వాకిలి లేకుండా, ఎడారిలా పొడుగ్గా వున్న తిన్నటిరోడ్డు కనిపించేసరికి కొద్దిగా భయంవేసింది. ఎలాగో ఒకలాగా అడుగులు వడిగా వేస్తే దూరంగావున్న యిళ్ళు దగ్గరౌతాయి. చీకటి దిగాక వేగానికి ఆధారంలేదనుకుని, ఉత్సాహం తెచ్చుకుని నడుస్తూ వస్తున్నాను. కాళ్ళు నడవాలా ఎగరాలా తెలియక, ఎదురొస్తున్న వాయుప్రవాహాన్ని తప్పించుకుని, నగరంలోకి పూర్తిగా [illegible] ఇక్కడికొచ్చిన మాత్రం ఏం?... [illegible] అతను మీద నిలబడి [illegible] కున్నా—

కటికచీకటి సంగీతం గాలిపాట, నన్నూ వినిపిస్తోంది. వినేందుకు ఓపికలేదు. వర్షం తగ్గాలి— అనుకుంటూ— అక్కడ ఒక్కటే....

'మేష్టారూ!....మేష్టారూ!.... ఇక్కడ నిలబడ్డారేం....లోపలికి రండి!' అని ఎవరో అంటే వులిక్కిపడి వెనక్కితిరిగాను. పాతికేళ్ళ యువకుడు పొడుగ్గా నిలబడ్డాడు. ఎక్కడో చూసినట్టు జ్ఞాపకం.... కాని కేవలం చూపులతో అంతమైన పరిచయం కాదు.... రెండునిముషాల్లో తెలుసుకున్నా.... అతనే 'పెదిరాజు'... నవ్వు, [illegible] చూపిస్తూ.

'గోపాలం!.... నువ్వా? కులాసాగా వున్నావా?'

'కులాసా సంగతి తరువాత మాట్లాడదాం, ముందులోపలికి రమ్మంటే రారేమండి?.... అయ్యో! మేష్టారూ! పూర్తిగా తడిసిపోయున్నారు!'

ఇందాకా అతను నన్ను ఏమని సంబోధించాడో తెలియదుకాని, ఇప్పుడుమాత్రం 'మేష్టారు' అన్నపిలుపు ముత్యంలా తగిలింది— మర్చిపోయిన ఒకానొక జీవితాన్ని అతను మళ్ళీ బయటికి తెచ్చాడు.

లోపలికొచ్చి కుర్చీలో కూర్చున్నా — గోపాలం వీధితలుపులు వేశాడు.

కిటికీలోంచి నన్నుచూసి బయటికొచ్చాడట— నేనిక్కడ ఎందుకొచ్చింది ఎలాగూ అడుగుతాడు కనక, ముందే సంగతి వివరించాను.

'ఎవరు?.... అతనా?.... బ్యాంక్‌లో మేనేజరుగా వున్నాడు, వాడా?... వాడు నా ప్రియస్నేహితుడండీ .... కాని మేష్టారూ! .... వాడు ప్రస్తుతం

నిజంతో దోబూచులాట

ఊళ్ళోలేడు. నిన్నే మద్రాసుపోయాడు. తిరిగి ఎప్పుడు వచ్చేదితెలీదు.' అని పెదవి చప్పరించాడు.

'నీకొంటె వేషాలు నాకు తెలియనివికావు. ఒక్క మెతుకు పట్టిచూస్తే అన్నం ఎంతవరకూ వుడికింది తెలియదూ?'' అనుకుని—

'నువ్వు పొరబడివుంటావు. అతనే ఈరోజు నన్నువచ్చి కలుసుకోమని వుత్తరం రాశాడు. కాంప్ వెళ్ళినా ఈపాటికి తిరిగి వచ్చేవుంటాడు.... మరి వెళ్ళొస్తాను' అని బయలుదేరేందుకు లేచి నిలబడ్డాను.

గోపాలం చిన్నగా నవ్వాడు.

'నిజం!.... మీరు నామాటను అనుమానించటంలో ఆశ్చర్యంలేదు. ఎందుకంటే, గతానికీ, వర్తమానానికి అర్థంకాని అనుబంధం వుంటుంది. దాన్ని తెంపివేయటం అంతతేలిగ్గా సాధ్యంకాదు.... కాని, నిజంగా అతను ఈ ఊళ్ళోలేడు — అతను ఎప్పుడు వచ్చేది కనుక్కువస్తాను—మీరు శ్రమపడకండి' అంటూ రెయిన్‌కోటు అందుకున్నాడు.

'మధ్య నీకెందుకోయ్ ఈ వృథా ప్రయాస?... నాపాట్లు నన్ను పడనీ—'

ఏమనుకున్నాడో ఏమో, కుర్చీలో కూలబడి నావంక చిత్రంగా చూడసాగాడు.

'మేష్టారికి నా మీద కొండంతకోపం — నిజం తెలిస్తే మీరే పశ్చాత్తాపపడతారు. ఒకర్నొకరు అనుమానించుకున్నా, మనసులుమాత్రం నిర్మలమైనవి.'

'ఏమిటోయ్ ఈ పొడుపుకథలు?.... ఇదంతా దేన్నిగురించి?'

అతను విరగబడి నవ్వాడు — కుర్చీవిరుగుతుందేమోనని భయపడ్డానుకూడా — బయట పిడుగుల గడిబిడికూడా వినబడలేదు.

'ఓహో!.... దాన్నిగురించా....' అనుకున్నా—

ఉన్నట్టుండి వర్షంజోరు ఎక్కువైంది. గాలివేగంకూడా హెచ్చింది. గోపాలం కిటికీతలుపులు మూసేశాడు.

'మేష్టారు నాగురించి ఏమీ అడిగారుకారు ....' అని మళ్ళీ మొదలెట్టాడు.

'ఆ.... అనుకుంటూనే ఉన్నా — ఏదీ—వచ్చి పదినిముషాలేకా అయింది!.... ఏం ఉద్యోగంచేస్తున్నావ్? కాలేజీచదువు పూర్తిచేశావా? పెళ్ళయిందా! అయితే పిల్లలెందరు? మీనాన్నగారు బాగున్నారా?,

'క్లాసులో పిల్లల్ని అడిగినట్టు ప్రశ్నలు అడుగుతున్నారండి.... బి. ఏ. పూర్తి అయ్యాక ఇక్కడ బ్యాంక్‌లో జూనియర్ ఆఫీసరుగా వుంటున్నా. పెళ్ళయి రెండేళ్ళు కావస్తోంది — పిల్లలులేరు. మామగారికి వంట్లోబాగాలేక ఆది పుట్టింటికెళ్ళింది .... నాన్నగారు కులాసాగానే వున్నారు.'

తనపిడిలోంచి తప్పించుకు పోయినందుకా మోలు ఓ విసురుగాలి కిటికీ సందులోంచి

కోసాకి జారబడి నన్ను హింసించటానికి యత్నిం చింది.

'నీపెళ్ళికి రాలేకపోయానుమామా!.... ఇప్పు డిప్పుడు జ్ఞాపకం వస్తోంది. అసలు వాలా(డను ఏలా కనుక్కున్నావో నని ఆశ్చర్యపోయేవాడినికూడా. ....శుభలేఖ పంపావు — ఉత్తరంకూడా రాశావు. అవునుకాని, ఆ అమ్మాయి....' అంటూ నవ్వాను. లోలోన గుండె భగభగ మంటోంది.

'మాలతికాదు....' అంటూ పెద్దగా నవ్వాడు.

అవునవును.... మాలతి నెందుకు చేసుకుంటాడు?

ఆయుష్కాంతంలా ఆకర్షించి అనుభవించి దూరంగా విసిరేసుంటాడు. పతనానికి కారకులు వల్లకీలో వెడుతున్నందువ, ఆక్రగించి శిక్షించటం శక్తికిమించిన పని—

కిటికీ తలుపు తీయగానే వర్షం తగ్గినట్లు తెలిసింది.

'నేను వెళ్ళి అతనున్నాడో లేదో చూసివస్తాను. మీరు వి(శాంతి తీసుకోండి' అంటూ ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోశాడు. ప్లేటులో బిస్కట్లు, పళ్ళు వుంచాడు. రెండునిముషాల్లో కదిలిపోయాడు.

ఉక్కిరి బిక్కిరైన మనసు కాస్త వి(శాంతి తీసుకుంది. అనుకోకుండా ఈ గోపాలం 'దుష్ట ముఖం' చూడటం దురదృష్టం — అనుకోనివాన రావటం—పీడిల్లి చేరుకోటం — ఇవన్నీ నేను వచ్చిన పనికి పంగనామాలు పెట్టే సూచనగా కనిపిం చాయి.... అదేమో అతిముఖ్యమైన పనాయె.

గోడమీది ఫోటోలన్నీ చూశాను. గోపాలం పెళ్ళి ఫోటో ఒక్కటైనా లేదు. టేబిలుమీద ఆల్బంవుంటే తీసి పరిశీలించాను....ఊహూ...... మచ్చుకు ఒక్కటైనా లేదు. ఆకల్ని అభిమానంతో అణచివుంచట మెందుకని, బిస్కట్లు తిని, కాఫీ తాగాను. కడుపునిండగానే మెదడు ఆలోచనలతో ఉరకలు వేస్తుంది.

'నీదారికి నేను అడ్డంపడను— ఇష్టంవచ్చి నట్లు విహరించు' అని వదిలేశాను.

*   *   *

ఉద్యోగం దొరికిందంటే ఎగిరి గంతేయా లన్నారు. కాని మేష్టరీ ఉద్యోగం—అందరూ పెద వులు చప్పరించారు. ఏదో ఆపదవచ్చిపడ్డట్లు 'పాపం దురదృష్టవంతుడు' అని సానుభూతి చూపించారు. ఈ 'రిమార్కులు' విని కొంత నిరుత్సాహపడ్డా, అందులోవున్న 'ఆపదే' విటో కనుక్కుందామని కం కణం కట్టుకుని ఓ శుభముహూర్తాన ఆ ఊరు. వచ్చి వాలాను. హెడ్మాష్టరు స్కూలుగురించి పెద్ద ఉపన్యాసం ఇచ్చి 'పదవోయి ముందుకు' అన్నాడు.

పరడుగులు జోరుగా పడ్డాయి. పదకొండో అడుగు వణికింది. క్లాసుదాగానే నంభ్రాజతల కళ్ళు ఓ కొత్త జంతువును వింతగా చూశాయి. నవ్వుతో, అరపుతో, కేరింతలతో, బల్లల మీద మద్దెల వాద్యంతో, రకరకాల జంతువుల అరపులతో స్వాగతం పలికారు. 'ధైర్యే సాహసే లక్ష్మీ' అనుకుని, ఎదురుగాలుల్ని చీల్చుకుని టేబిలు చేరుకున్నా.

ధైర్యంతో అందర్నీ చూశాను.

వాళ్ళు రెట్టింపు ధైర్యంతో చూశారు.

అలా చూస్తూ కూర్చోటానికి ఇదేం పెళ్ళి చూపులా?

కైన్యతో పెన్సిల్‌తో అయ్యాయా అడిగి తెలుసుకున్నా—

'గరిమాభిఅంటే ఏమిటి?' అవడిగాను ఒక బ్బాయిని.

ఏదో గొప్పవిట్లు విన్నట్లు అందరూ విరబడి నవ్వారు. అందరినవ్వులు కరిగినా, ఆ అమ్మాయి మాత్రం నవ్వుతూనేవుంది.

ఆ అమ్మాయినే జవాబు చెప్పమన్నాను.

'గరిమాభి కాదండి .... గరిమనాభి! అంటే భూమ్యాకర్షణ' అంది అన్ని శాస్త్రాలు చదివి అర్థం చేసుకున్న మహామేధావిలా.

అవకాశం దొరికింది—ఇక వదలకూడదు—

'అలాఅని నువ్వు రిహెర్సిచేసి కనుక్కున్నావా?... చెప్పేసమాధానం సరైంది కాకపోయినా, వెధవనవ్వే కటి—ఆడదానికి కొద్దో గొప్పో సిగ్గంటూ వుండాలి. చదువు సున్న—సంతోషం మెందు. నేనడిగిన ప్రశ్నకు సరైన సమాధానం వందసార్లు రాసి చూపించు— సిట్‌డవున్' అని హుంకరించాడు. ఎవరూ కిక్కురుమనలేదు. అందరిగుండెల్లోను భయం విహారం చేయనారంభించింది గామోలు! వాళ్ళ పలిసిందీ అదే!

పాఠం జరిగిపోతోంది.

ఎవరో వెక్కివెక్కి ఏడుస్తుంటే ఆగి చూశాను. ఆదే అమ్మాయి. పాపం! సున్నితమైన మనసు ఛిల్లులుపడింది గామోలు! రెండునిముషాలు విననట్లు నటించినా, లోలోన దాగివున్న జాలి జెండాఎత్తింది.

'నీ పేరేవిటి? .... ఎందుకలా ఏడుస్తావ్?' అవడిగాను. పేరుకు ఏడుపుకు సంబంధం ఏమిటని కొందరు గుసగుసలాడుకున్నారు.

ఆ అమ్మాయి జవాబుచెప్పక వినయంగా లేచి నిలబడింది.

కళ్ళురెండూ ఎ(రగావున్నాయి. చెంపలమీద పెద్దనీటిచారలు—

'మాలతి....మీరుకోప్పడినందుకు ఏడుస్తూంది అన్నారు వెనబెంచీలోంచి ఎవరో!.... అంత మందిలో ఎవరో ఎలా కనుక్కోటం?

'క్లాసయ్యాక వచ్చి కనబడు' అని నాటక పది సమాప్తి చేశాను.

మాలతి స్టాఫ్ రూమ్‌లో తలవంచుకుని నిలబడింది.

'నేను కోప్పడ్డానవేకదా కన్నీరు పెట్టుకున్నావ్? అలా ఎడతెరపి లేకుండా నువ్వు నవ్వటం తప్పు— అందుకే మందలించి సవరించవలసివచ్చింది.

'ఇకముందు బుద్ధిగా వుంటానండి....' అని వెళ్ళిపోయింది.

హఠాత్తుగా ఓ విద్యార్థి నాకెదురుగా వచ్చి నిలబడ్డాడు.

'అంతేనండి!.... మాలతి చాలా అమాయకు రాలు! నలుపు తెలుపులు తెలియని వె(రిబాగుల్ది. సున్నితమైనమనసు—గట్టిగా కసురుకుంటే నెత్తి మీద కుండ పగులుతుంది.' అన్నాడు—

ఆ 'దయామయుడి'కేసి పరిశీలనగా చూశాను. పద్దెనిదేళ్ళుంటాయి. ఎ(రటిశరీరం— వంకరలు తిరిగిన ఉంగరాల(కాపు—సిల్కుచొక్కా—వేళ్ళక్క రాళ్ళ వుంగరాలు చేతికి 'ఒమెగా! వాచీ—కాన్వెంట

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి

చెప్పాలి 'అబ్బో!.... అబ్బో....ఎవరెంతగొప్పవాడు' అని మనసులో అనుకుని—

'ఓహో! అలాగా!....నువ్వు రిసెర్చిచేసి నిజం కనుక్కున్నావన్నమాట!.... నీపేరేమిటి బాబూ?' అనడిగాను.

'గోపాలమని పిలుస్తారండి అందరూ—'

గంట గణగణమంది. దూరంగా హెడ్మాస్టారి తలపాగా కనిపించింది.

'నీడు వంగవీరుడు— తరువాత చూసుకుందాం' మని క్లాసుకు పోయాను. ఆనాడు సాయంత్రం వేళైదంత అబ్బాయి నాకోసం వచ్చాడు.

'మేష్టారూ!.... మానాన్నగారు మిమ్మల్ని వెంటనే పిల్చుకురమ్మన్నారు' అన్నాడు

'మీనాన్న ఎవరమ్మా?.... అని విసుకున్నా.

ఆ అబ్బాయి తెల్లబోయి 'మానాన్న మానాన్నేనండి.... తండ్రిగారు' అన్నాడు.

'మనకమిటీమెంబరు కనకరాజుగారబ్బాయండి...' అని ఆదారంట పోతున్న ప్యూను విశదీకరించాడు

'అమ్మో!.... అయితే వెంటనే వెళ్ళవలసిందే'నని పది నిముషాలు నడిచి పెద్దమేడముందు ఆగాను.

అరుగుమీద మాలతి కనిపించింది.

ఇంతపెద్ద మేడలోవున్న ఎవరికైనా, ఆస్తిపాస్తులుంటాయి. పొలాలుంటాయి. ఏవీలేని సన్నాసిని కమిటీమెంబరుగా చేయరుకదా!.... అలాంటి సిరిపతి కూతురు మాలతంటే ఎవరు నమ్ముతారు? వంటిమీద బంగారునగైనా లేదు. అమాటకొస్తే నగలే లేవు— మామూలు నూలుబట్టలు.

నవ్వు తెచ్చుకుని లోపలికెళ్ళాను.

రాజుగారు సాదరంతో ఆహ్వానించి కూర్చోమన్నారు. అతని సుఖదుఃఖాలు (దుఃఖాలంటూ వుంటే) కనుక్కుని అసలు విషయంలోకి దిగుతుంటే— వంటమనిషి కాఫీ తీసుకొచ్చింది. ఆమె ముమ్మూర్తులా మాలతిలా వుంది. తెలియని ముళ్ళపొదలో తల బాదుకోట మెందుకని ఊరకున్నా.

'అసలు సంగతేమిటంటే, మనఅబ్బాయి— ఎవరు? మిమ్మల్నిప్పుడు వెంటేసుకొచ్చాడే, వాడు శీను—వాడు శుద్ధ బద్ధకస్తుడు—చదువుకోమంటే చదువుకోడు. ఆడుకోమంటే ఆనందంతో ఎగిరి గంతులేస్తాడు. అందుకని, కాళ్ళను కాస్త అదుపులో వుంచేందుకు మిమ్మల్ని పిలిపించాను. వాడికి రోజు పొద్దున్నో, సాయంత్రమో నాలుగుముక్కలు చెప్పి చదివించండి.'

'రేపట్నుంచి సాయంత్రం వస్తానండి' అని అరుగుమీద కొచ్చాను. ఆ అమ్మాయి 'గరిమనాభి అనగా' అంటూ ముప్పైమూడోసారి గామోలు రాస్తోంది పాపం!.... 'చాలు' అందా మనుకున్నాను కాని, తలతైమందికి సంజాయిషీ చెప్పుకోవాలని ఊరుకున్నా.

మెట్లుదిగి రోడ్డుమీదికి రాగానే గోపాలం ఎదురయ్యాడు. నాకోసమే కాసుక్కూచున్నట్టు వినయాతివినయంగా వంగి 'నమస్కారం' అని చక్కాపోయాడు. అతని ప్రవర్తన చిత్రంగా కనిపించింది. అతని మెదడులో ఏవో ఆలోచనలు మెదలుతున్నాయని, వాటిలో స్వచ్ఛత లేదనిమాత్రం

నిజంతో దోబూచులాట

నిర్ణయించుకున్నాను.

మర్నాడు సాయంత్రం చదువుచెప్పేందుకు వెళ్ళేసరికి శీను ఇంటోలేడు. ఆ మాటకొస్తే ఇంటో ఎవరూ వున్నట్టులేదు. కూర్చున్న అయిదు నిముషాలకు వంకా 'బర్'మంటే ఉలిక్కిపడి వెనక్కితిరిగాను. నిన్నటి పనిమనిషి కనిపించింది.

'శీను ఇంటోలేడు. మరోపావుగంటలో వస్తాడు.

'రాజుగారుకూడా లేరా?....'

'ఎవరు? అన్నయ్యా?.... వాడు ఏదోపనిమీద పొరుగూరు వెళ్ళాడు.'

అన్నయ్యేమిటని తెల్లబోయాను. మర్యాద కోసం అలా సంబోధిస్తోం దనుకున్నా.

ఆమె నవ్వుతూ 'మీరేకాదు.... ఎవరైనా ఆశ్చర్యపోతారు. అడుక్కునేదాని చేతిలో వజ్ర వైడూర్యా లున్నాయంటే ఎవరు నమ్ముతారు?

"మీారు రాత్రిపొద్దుపోయాక ఇంటికి వడితే మీాఆవిడ ఏమైనా అన్నదా?"

"రామరామ ఒక్కమాట అయినా అంటే ఒట్టు. కాని ఎందుకైనా మంచిదని ఈ వేళ కేసే ముంగుపళ్ళు రెండూ తీకింపుకుంటున్నాను!"

శివగామం (ఢిల్లీ)

అలాగే, కనకరాజుగారిలాంటి శ్రీమంతుడు నా సోదరుడంటే విరగబడి నవ్వుతారు. కాని ఇద్దరం ఒకేకడుపున పుట్టాం. దురదృష్టంకొలదీ నా బతుకులో దీపం ఆరిపోయింది. ఇలా పిడిపంచ చేరవలసివచ్చింది. వాడు పెళ్ళాం చేతిలో బొమ్మై పోయాడు. నన్ను దూరంగా ఉంచాడు. హింసించాడు. అన్నిటికీ ఓర్చుకుని కన్నీరు దాచుకుని బాధపడ్డాను.....ఇంకా బతుకుమీద ఆశ ఎందుక నడగుతారేమో!.... దానికోసం—ఆ ఒక్కగా నొక్క కూతురు మాలతికోసం—'

ఉలిక్కిపడ్డాను—

'మాలతి మీఅమ్మాయా?.... రాజుగారమ్మాయనుకున్నా—'

'వాడికడుపున పుడితే ఇలా వుంటుందాండి?.... పట్టుబట్టలు— మోయలేనన్ని నగలు— అహంభావం—ఇవన్నీ వుండవూ?.... నా మాలతి అమాయకురాలు— ఎందుకో మాష్టారూ! మిమ్మల్ని చూస్తుంటే ఆత్మబంధువును చూసినట్టుంది. నాకు ఒక్కఉపకారం చేసిపెడతారూ?....మీారుణం పెట్టెలో దాచి, వెళ్తున్నప్పుడు తీరుస్తా.'

ఎవరో వస్తున్న అడుగులచప్పుడైంది... .. ఎవరోకాదు—మాలతి. జాలిగా, బాధగా మెరిసేకళ్ళు ఆమెముఖానికి చిత్రమైన అందాన్ని అందించాయి.

'మాలతీ! ఒక్కనిముషం ఇలా రావమ్మా!' అనగానే వినయంగావచ్చి నిలబడింది. 'నామనసులో వున్నకోరిక ఒక్కటే-ఎలాగైనా మాలతి స్కూలుఫైనలుపూర్తిచేసి ఓ ఉద్యోగం సంపాదించుకుంటే, ఇద్దరం ఏ మారుమూలో నడిపుంటాం. అన్నయ్యనలుగురికీజడిసి మర్యాద కోసం, దారినపోయే దానయ్యకు దాన్ని లాగూ కట్టిపెడతాడు. అందుకని, అందాకా ఆగక ముందే మాదారి మేంచూసుకోవాలి. దానికి లెక్కలు, సైన్సు బొత్తిగారావు. మీారు తెలియనివి కాస్త బోధపరిచారంటే, క్షణంలోనేర్చుకుంటుంది. మరీ మేధావి కాకపోయినా, మందమతి కాదు.... అలా అని మీరు ప్రైవేటు చెప్పాలని నేను కోరటంలేదు. శీనుగాడికోసం వచ్చేటప్పుడు తెలియనివి అడగమంటాను.... చెప్పండి — మేష్టారూ! గడుసుతనంగా, ఫీజివ్వక దానికి ప్రైవేటు చెప్పిస్తున్నాననిమాత్రం అనుకోకండి!.... మాకు మీారు చేస్తున్న మహోపకారం—'

ఆమె చెంపంవెంట కన్నీరు కదిలింది. మాలతి కూడా కళ్ళుతుడుచుకుంది. నాగుండె కరిగిపోయింది. కనకరాజు కంఠం పట్టుకుని, కత్తితో కోసేద్దామన్నంత కోపం వచ్చినా, నాస్థితిగతులు జ్ఞాపకం వచ్చాయి.

'మీరనవసరంగా కంటతడిబెట్టకండి— ఎలాగైనా మీ అమ్మాయి స్కూలుఫైనలు ప్యాసయేటట్టు చేస్తాను. భయపడకండి—' అని అభయమిచ్చాను.

ఈలోగా శీను వచ్చేశాడు. ఆనాటి ప్రైవేటు సాగిపోయింది. మాలతి ఏవో రెండుమూడులెక్కలు తెలియటంలేదంటే చేసి చూపించాను.

చీకటిపడుతుండగా బయటికొచ్చాను,

పదడుగులు ముందుకు వేసేసరికి గోపాలం ఎదురై 'నమస్కారం' అన్నాడు. నాకు ఒళ్ళు మండింది గమనించనట్టు కదలిపోతుంటే వెంబడించాడు.

'అవునండి! పాపం! మాలతి చాలాబీదరాలు— ఎప్పుడూ బాధపడుతూనే వుంటుంది. రాజుగారు మంచివారే కాని, ఎందుకో ఈవిషయంలో ఆయన శ్రద్ధ వహించటంలేదు. ఆ అమ్మాయి కష్టపడి చదువుతుంది. కాని ఎందుకో మార్కులు బొత్తిగా రావు. ఎలాగైనా స్కూలు ఫైనలు ప్యాసుచేయించి ఈ నరకకూపంలోంచి బయటపడాలని ఆతృత పాపం — ఇదంతా చూస్తుంటే నాకు జాలిగావుంది.'

నేను గోపాలాన్ని ఉరిమిచూశాను.

'ఏమోయ్ గోపాలం!.... తెలియకడుగుతాను, కాని ఆ అమ్మాయంటే ఎందుకోయ్ నీకింత శ్రద్ధ?.... నిన్నటినుండి గమనిస్తున్నా మొన్న క్లాసులో పేరడిగితే నువ్వే జవాబుచెప్పి వుంటావని ఇప్పుడిప్పుడు తెలుస్తోంది. ... నువ్వు ఈ విధంగా నీ జనరల్ నాలెడ్జి ఇంప్రూవ్‌చేసుకోటంలో నాకేమీ అభ్యంతరంలేదు కాని, నాగురించి కూడా నువ్వు కొంత తెలుసుకోటం అవుసరం. నేను చాలాకోపిష్టి మనిషిని — కోపం వచ్చిందనుకో—అది చర చర పాకి ఎక్కడుకు వెడుతుందో, ఏంచేస్తుందో చెప్పలేను. పాపం!.... నీకాళ్ళూ చేతులూ నుజ్జు

నిజంతో దోబూచులాట

వెతుక్కోవలసి వస్తుంది. నేను కాలేజీనుండి కొత్తగా బయటపడ్డవాణ్ణి. ఆవాతావరణం నాకింకా మరపుకు రాలేదు' అనేసి జవాబు కోసం ఆగకుండా కదలిపోయాను.

అంతా అన్నాక, నాహెచ్చరిక ఆ రంగానికి ఎంత వరకూ రక్తిగట్టిందని ఆలోచించసాగాను. గోపాలం మనసులో ఏవో కపటపుటూహలు దాగివున్నాయి. అతను వేసుకున్న పథకం తేటంగా కనిపించింది. మాలతిని వంచించి ఎలాగైనా బుట్టలో వేసుకోవాలన్నది అతని వజ్రసంకల్పం. అకబురూ, ఈకబురూ చెప్పి, రోల్డుగోల్డు రిస్టువాచీ రెండుసార్లు అటూ ఇటూ తిప్పితే, అమాయకురాలుకదా, లొంగిపోతుందను కున్నాడు.

ఎలాగైనా అతన్ని దూరంగా వుంచాలి. అందుకు నాందిగా నా హెచ్చరికను నేనే మెచ్చుకున్నాను.

ఆ మర్నాడు ప్రైవేటు ముగిసి బయటికొస్తే గోపాలం అరుగుమీద కనిపించాడు. మాలతి అతనికి కొంతదూరంలో కిటికీదగ్గర కూర్చుని చదువు కుంటుంది.

'నేను అరగంటనుండి మీకోసం కాచుక్కూ చున్నాను. మాలతి నడిగితే అరువ్వరకు వస్తారంది. ప్రైవేటుమధ్య పానకంలో పుడకలా నేనెందుకుకని ఇక్కడే కూర్చున్నా.'

నాకు కొంత అర్థమైంది—మాలతితో మాట్లాడే దాకా వచ్చిందన్నమాట కథ! .... అవకాశం మంచికి, చెడుకు మూలకారణం—అరుగుమీద ఆసీనుడై ఆ అమ్మాయి అందాన్ని ఆస్వాదిస్తున్నాడన్న మాట!

'నాతో నీకేంపని గోపాలం?' అనడిగాను నవ్వుతూ.

'మరేంలేదండి! సైన్సులోనూ, లెక్కల్లోనూ నేను చాలా వీక్—ఒక్కపాఠం కూడా బోధపడేది కాదు. మీరు వివరిస్తుంటే ఇంజక్షనులా ఒక్కసారి మెదడులోకి చొరబడుతోంది. అందుకని మిమ్మల్ని బతిమాలి ప్రైవేటు చెప్పించుకుందామని వచ్చాను. రేపట్నుంచి రమ్మంటారా?....'

మేష్టర్ని మంచిచేసుకుందుకు, అవుసరం వున్నా లేకపోయినా ప్రైవేటుకు వెళ్ళమన్నారు— ఆ సూత్రం వీడూ కనుక్కున్నాడుగామోలు! గోపాలం అభిప్రాయం వేరైవుండాలి. మాలతికి తనకూ మధ్య అడ్డుగా వున్నవాణ్ణి నేనే కనక, ముందు' నన్ను కొనేద్దా మనుకుంటున్నాడు.

'కిందటేడు సైన్సులో నీకు ఎన్ని మార్కులు వచ్చాయి?'

'ఎనభై వచ్చాయండి.....'

'అలాగా?....మరైతే నీకు ప్రైవేటెందు కోయ్ పిచ్చినాయనా? అంతగా డబ్బు మూలపడి మూలుగుతుంటే, బీదవిద్యార్థుల్ని చదివించు. నరాసరి స్వర్గం చేరుకోగలవు.'

గోపాలం గోడలా కదలక నిలబడ్డాడు.

'మీరలా అంటే ఎలాగండి?...మీరు మాయింటికి రానక్కర్లేదు. నేనే మీరు రమ్మన్నచోటికి వస్తాను శీనుగాడింటికైనా సరే!...'

'అమ్మదొంగా!.... దొరికిపోయావురా!' అను కుని—

'కాని నేను సిద్ధంగాలేను గోపాలంగారూ!' అని హేళనగా నవ్వాను.

'అలా తోసిపుచ్చకండి.... హెడ్మాస్టారు దగ్గర నుండి అనుమతికూడా తెచ్చాను. ఇదుగో' అంటూ ఓ కాగితంముక్క చూపించాడు. గోపాలం నాదగ్గర ప్రైవేటు చెప్పించుకోటంతో తనకేవిధమైన అభ్యంతరమూలేదని రాసి సంతకం పెట్టాడాయన.

'ఇది ఫోటోకట్టి వీపుకు తగిలించుకో—' అని కసిరికొట్టాను.

*   *   *

"నీటిసాంద్రత ఎంత?"

ఎర్రజాకెట్టు, తెల్లపరికిణీ అమ్మాయి బుద్ధిగా లేచి నిలబడింది.

'నెక్స్‌ట్!' అన్నాను.

నీలిజాకెట్టు, ఎర్రపరికిణీ, పువ్వులవోణీ అమ్మాయి గోడకేసి చూసింది.

'ఊ.... తరువాత' అని గద్దించాను.

మాలతి లేచి నిలబడి జవాబు చెప్పింది. ఆమెను కూర్చోమని, తతిమా ఇద్దర్నీ వందసార్లు 'ఇంపోజిషన్ 'రాయమన్నాను. తరువాత అబ్బాయిల్ని వరుసగా ప్రశ్నలువేస్తూ గోపాలాన్ని చచ్చేటంత ప్రశ్నవేశాను. జవాబు చెప్పటానికి ప్రయత్నించినా కుదరలేదు.

'మూడువందలసార్లు జవాబురాసి తీసుకురా— ఈ పీరియడంతా నిలబడు' అన్నాను.

రెండునిజాలు కొంత తృప్తినిచ్చాయి.

ఒకటి—మాలతి బాగాచదువుతోంది— రెండు, గోపాలం నన్ను చూసి గడగడ లాడకపోవడు— క్లాసయ్యాక బయటకునస్తుంటే, ఇద్దరమ్మాయిలు గుసగుసలాడుతున్నారు.

'ఆయనదగ్గర ప్రైవేటు చెప్పించుకుంటోందిగా అందుకని—

'అందుకని' అన్నపదానికి అర్థంఎంత ఆలోచించినా అర్థంకాలేదు.

మంచిపనంటూ తలపెడితే విమర్శలు, ఎదురుగాలులు వుండితీరుతాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో వుండాలని నిశ్చయించుకున్నాను.

ఇక్కడ ఒక్కవిషయం చెప్పవలసివుంది. మాలతనే అమ్మాయికి అప్పుడప్పుడు నేను ఏవో రెండుముక్కలు బోధించటంవలన ఆమె పరీక్షలు ప్యాసై తల్లిని సంరక్షిస్తుందని—గోపాలమనే శ్రీమంతుడు రెండుమూడుసార్లు మాలతినిగురించి ప్రస్తావించి, ఆమెజీవితంలో మంచిచెడ్డల్ని గురించి నాలుగు వాక్యాలు అన్నందున ఆతను ఆఅమ్మాయికోసం కుట్రపన్నుతున్నాడని—వెలుగు చీకట్ల విభేదం తెలిసినవారు ఒప్పుకోకపోవచ్చు— కాని, నామటుకు ఇవన్నీ నాటికి సారవంతులు నిజంగా కనిపించాయి.

'ఇంపోజిషన్' దొరగ్గానే ముడుచుకుపోయిన గోపాలంముఖాన్ని పదేపదే తల్చుకుంటూ, ఆనందంలో వుక్కిరి బిక్కిరవుతుంటే, వెంటయ్యగారు రమ్మన్నారన్న కబురు వచ్చింది. వెంటయ్యగారు స్కూలుప్రెసిడెంటు—ఎందుకో, ఏమోనని పరుగెత్తాను. వెంటయ్యగారు చిరునవ్వుతో ఆహ్వానించి కూర్చోమన్నారు.

'మీకు అన్ని వసతులు సరిగ్గా అమిరాయా?' అనడిగారు.

'అంతా బాగానే వుందండి'.

'భోజనం—ఉండేగది—స్కూలు—అన్నీ తృప్తిగా వున్నాయా?'

'ఉన్నాయి — అదంతా మీరు నామీద తీసుకుంటున్న శ్రద్ధవలన—'

'ఆ!.... దానికేంలెండికాని, మీరు సైన్సు, లెక్కలు బాగాబోధిస్తున్నారని విన్నాను. చాలా సంతోషం— మంచిమేష్టర్లకోసం గాలించాం— చివరకు దొరికారు.'

నేను లోలోన ఉబ్బిపోతూ, పైకి వినయంగా నవ్వి కృతజ్ఞత తెలిపాను.

'అసలు మిమ్మల్ని పిలిపించింది మరోకందుకు—' అంటూవుండగానే పనిమనిషి కాఫీ తీసుకొచ్చింది.

"చేతికి ఆ కట్టేమిటి. విరిగిందా?"

"అవునండీ!"

"ఏదైనా ప్రమాదంలో విరిగిందా?"

"ఊహూ! నా వీపు నేనే చరుచుకోవాలని ప్రయత్నించాను."

"ఎందుకూ?"

"నా పనేదో నేను చూసుకున్నందుకు!"

హేమలత, (భీమవరం)

'ముందు కాఫీతాగండి—' అని 'అసలు విషయాన్ని' మరికొంత దూరంచేశాడు.

'ఆ!...మిమ్మల్ని పిలిచింది మరోకందుకు. మన అబ్బాయి స్కూలుఫైనలులో వున్నాడు. క్రిందటేటివరకూ బాగానే చదివాడు. కాని ఈ సంవత్సరం వాడిబుర్ర సరిగ్గా పనిచేయడంలేదు. చదవమంటే చదవడు. గట్టిగా అదిలిస్తే పుస్తకాలు ముందు వేసుకుని ఏదోచదువుతాడు.... అందుకని ఈఏడాదంతా మీరు వాడికి ప్రైవేటుచెప్పాలి. ఏమంటారు.'

ఏమంటాను? స్కూలు ప్రెసిడెంటు స్వయానా పిలిచి 'నాకొడుక్కి చదువు చెప్పవయ్యా!' అంటే కాదంటానా?.... అదొక గౌరవంకాదూ!....ఆయన సాయంతో రేపో మాపో ఆ గోపాలంగాడి వెర్రివేషాలు బహిరంగం చేసి 'డిస్మిస్' చేయించొచ్చు. అవకాశం దొరికింది.

'తప్పకుండా — అతను ఫస్టుక్లాసులో ప్యాసయ్యేట్టు చేస్తాను' అన్నాను ఉత్సాహంతో.

'అబ్బాయ్!.....' అని కేకేశారు.

వినయంగా వచ్చి నిలబడ్డ 'అబ్బాయి'ని చూడగానే మూర్ఛపోయాను.

'అంతా ఏర్పాటుచేశానురా గోపాలం!.... బాగా చదువుకో! వట్టి అమాయకుడండీ! నేరుగా తనే మిమ్మల్ని అడుగుతానన్నాడు. నేనే వద్దని వారించాను. ఇంకా నయం! హెడ్మాస్టారు దగ్గర్నుంచి అనుమతిపత్రం తెస్తానన్నాడు. వెర్రిమాలోకం!' అంటూ నవ్వుకున్నారు.

అతికష్టంమీద లేచినిలబడి "సెలవు' అన్నాను.

'అన్నట్టు ఓ సంగతి చెప్పటం మర్చిపోయామనండోయ్! మావాడికి ప్రైవేటు సాయంత్రం చెప్పండి— ఎందుకంటే, పొద్దున్న ఇంటిదగ్గర ఏవైనా పనులుంటాయి. ఇంగ్లీషు అదీ చదువుకోవాలట....'

'సాయంత్రం వీలుపడదండి— మరో ప్రైవేటుంది—'

'అది పొద్దుటికి మార్చుకోండి — లేకపోతే మానేయండి—'

'నేను స్కూలు ప్రెసిడెంటునోయ్!' అన్నట్టు చూస్తూ అన్నారు.

'అదెలా కుదురుతుందండి ? కమిటీమెంబరు కనకరాజుగారు క్షమిస్తారా?....' అని నసిగాను.

'అహహ.....'అని ఆకాశం దద్దరిల్లేలా నవ్వి 'ఎవడూ?.... రాజుగాడికొడుక్కా? ఆ వెధవ నీవు పీకగలవా?.... అయితే మరీమంచిది. మాగోపాలం తిన్నగా అక్కడికే వచ్చేస్తాడు. మీక్కూడా శ్రమ తగ్గుతుంది' అని సులువుగా చిక్కు విడదీశారు.

'సరే'నని తలాడించి బయటకొచ్చాను.

సమస్య తీరిందనుకుంటే మరోటి ఎదురు— వకాసరి మాలతిముందే తిష్టవేస్తాడు — వాడి చదువుమాట ఎలావున్నా, ఆ అమ్మాయి కెలా బోధపరచటం? వీడు గుడ్లగూబలా ఇంతింత కళ్ళతో మాలతిని చూసి వెకిలినవ్వులు నవ్వి, వింతచేష్టలు చేస్తాడు. ఇదంతా నేను చూస్తూ సహిస్తూ కూర్చోవాలి.

'నాఖర్మ!' అని నెత్తి బాదుకుందా మనుకున్న చేయి సగందాకా వచ్చి, ఎదురుగా వస్తున్న విద్యార్థిని చూసి ఆగిపోయింది.

ఆమర్నాడు సాయంత్రం రాజాగారింటికి వెళ్ళేసరికి శీను, వాడి పక్కన ఆ 'దుర్మార్గుడు' ప్రైవేటుకు సిద్ధంగా కనిపించాడు. మాలతి యథాప్రకారం కిటికీదగ్గరే వుంది. ఆగినగుండెకు జీవం పోసి చదువుచెప్పటం సాగించాను.

గోపాలం మధ్యమధ్య అటుతిరిగి మాలతి కనిపిస్తుందేమోనని చూస్తూనే వున్నాడు.

'ఈ లెక్కలు తెలియటంలేదండి—' అంటూ మాలతి ఓ కాగితం ఇచ్చిపోయింది. గోపాలంకళ్ళు మెరిశాయి.

'అవునండి మేష్టారూ! మాలతికి మీరు ఎంత సాయంచేస్తే అంతమంచిది! ఆమె ప్యాసవటం ఎంతైనా అవసరం—'అని అధికప్రసంగం చేశాడు.

మరొకడైతే రెండుదవడలు వాయించేవాడిని—కాని ప్రెసిడెంటు కొడుకాయే!

అలా వారం రోజులు గడిచిపోయాయి.

గోపాలం మాలతి గురించి వాగటం మరీ ఎక్కువైంది. ఎందుకో, ఆ అమ్మాయిమాత్రం ఆతని ఉనికిని గమనించనట్టు మసలుకునేది. తెలియని,

నిజంతో దోబూచులాట

న్నీ కాగితంమీద రాసిస్తే నేను తీసుకుపోయే వాడు. అంతకీ అర్థం కాకపోతే స్వయంగా వచ్చి చెప్పించుకునేది ...... ఈ సమస్యను విడదీయట మెలాగో నా కర్థం కాలేదు.

ఆ మర్నాడు పొద్దున్నే రాజాగారింటో హాజ రయ్యాను.

'మరీ మంచిది పొద్దుటవూట చెబితే బాగా అర్థం అవుతుంది' అని రాజాగారు ఈ మార్పును ఆమో దించారు. చిక్కును సులువుగా విడదీయ గలిగినందుకు సంతసించి, స్కూలు ఆవరణలో అడుగుపెట్టగానే గోపాలం ఎదురయ్యాడు.

'నమస్కారం మేష్టారూ!... ప్రైవేటు ప్రొద్దు టికి మార్చారుట—మరి నాగతేవిటి?'

'అధోగతి' అని లోలోన అనుకుని, 'భయపడకు గోపాలం! .... సాయంత్రం మీ ఇంటికి వస్తాను' అన్నాను. అతను 'సరే' నన్నట్టు చూసి వెళ్ళి పోయాడు.

ఆ మర్నాడుదయం నేను పక్కన గోపాలం!

'ఆశ్చర్యంగా వుందికదండి మేష్టారు!.... నాన్న గారితో చెప్పాను. ఆయన నామీద మండిపడ్డారు.' 'మేష్టారు చాలా మంచివారు. ఆయన్నలా కష్ట పెట్టకూడదు. నువ్వుకూడా పొద్దున్నే వెళ్ళు'— అన్నారు. అందుకని వచ్చేశాను.'

'తల తన్నేవాణ్ణి తాడి తన్నేవాడు' అనుకున్నా.

సహనంతో మరోవారం రోజులు దొర్లించాను. గోపాలం ఎప్పటికిమళ్లే మాలతివంక చూస్తూ పాఠాలు వినురుతూ, ఆమెయెడ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాడు. ఆమెతో నాలుగైదుసార్లు మాట్లాడుతుండగా కూడా చూశాను. మాలతి అతన్ని అసహ్యించుకోటం లేదని స్పష్టమైంది. ఈ ప్రవాహాన్ని ఎలా ఆపటం?

ఒకానొకరాత్రి తీరిగ్గా కూర్చుని సీరియస్‌గా పరిస్థితుల్ని పరిశీలించాను. వెంటనే కాకపోయినా, కొంతకాలానికి మాలతిని అతను ఆకర్షించగలడు. పరస్పరానురాగం ఏర్పడితే ప్రేమ పుడుతుంది. వెంటయ్యగారు డబ్బూ, నగలులేకుండా వచ్చే మాల తిని కోడలుగా ఒప్పుకోరు....కనుక, ఇద్దరికీ పెళ్ళి పటం జరగనివది. గోపాలానికి పెళ్ళి చేసుకోవాలన్న అభిప్రాయమే లేకపోవచ్చు. పర్యవసానం?....ఇద్దరూ కలిసి ఓరాత్రి జెండా ఎత్తేస్తారు. అప్పుడు, నింద నా నెత్తిన పడుతుంది. ఇద్దరూ కలుసుకునేందుకు అవ కాశం నేను కల్పించానంటారు. గొప్పగా, పరువుగా బతికిన కుటుంబాలకు కళంకం తెచ్చానంటారు. మంచికి చెడు ఎదురు. ఆలోచనలు, ఆత్మతో సమా లోచనలుచేసి, చివరకు ఈ రంగంనుండి నిష్క్రమిం చటం ఉత్తమమని నిర్ణయించాను. కాని, అక్కడ కూడా ఓ చిక్కుంది.

ప్రెసిడెంటు వెంటయ్యగారూ, కమిటీమెంబరు కనకరాజుగారూ, ప్రైవేటు చెప్పనంటే ఊరు కుంటారా?స్కూల్లోంచి తన్ని తరిమేస్తారు.అందుకే గామోలు, ఈ ఉద్యోగానికి వస్తుంటే 'పాపం! దురదృష్టవంతుడు' అని బంధువులూ, మిత్రులూ సానుభూతి చూపారు.

ఆ మర్నాడు గోపాలం ప్రైవేటుకు రాలేదు. నేను తన కేసి తెలియదన్నాడు. ఆనాడు మాలతి కూడా కనిపించలేదు.

'ఏదో అఘాయిత్యం జరిగిఉంటుంది.. .అనుకు న్నట్టు ఇద్దరూ ఉడాయించేశారేవిటి ఖర్మ!' అని నేను చూడనప్పుడు నెత్తి బాదుకుని స్కూలు చేరుకున్నా.

విద్యార్థులందరూ నాకేసి విచిత్రంగా చూశారు. చాటుగా నవ్వుకున్నారు. నా కోసమే వేచిఉన్నట్టు బంట్రోతు (నమస్కారమైనా పెట్టకుండా) 'హెడ్మా స్టారు వెంటనే పిలుచుకు రమ్మన్నారు' అన్నాడు.

నేను వెళ్లేసరికి రాజాగారూ, వెంటయ్యగారూ హెడ్మాస్టారుకి చెరోపక్కా ఉన్నారు. గుండె దిటవు చేసుకుని, భయంతో వెలవెలబోయిన చిరునవ్వును అతి కష్టంమీద పెదవులమీద నిలబెట్టి 'నమస్కారం' అన్నాను. కూర్చోమన్నైనా అనకుండా ఆనాటి ఉదయం జరిగిన సంఘటన వివరించి, 'ఈ పరి స్థితుల్లో మీరు స్కూల్లో పని చేయలేరు. మీమీద మా కెలాంటి దురభిప్రాయమూ లేదు. మీ మంచి కోసం రిజైన్ చేసి వెళ్ళిపొండి' అన్నారు.

డాక్టరు గారికి కొత్తగా పెళ్లి అయింది. భార్యాభర్తలు ఆ రోజున తోటలో విహరిస్తున్నారు.

"చూడండి! ఆ మబ్బు రంగు ఎలా ఉందో!" ఆమె ఆనందం పట్టలేక అన్నది.

"ఔనౌను! రోగుడు ఎక్కువైనప్పుడు రోగి కాలేయం అలాగే ఉంటుంది!"

అంతటితో 'మేష్టరు'గా నా జీవితం ముగిసింది.

మాలతి తల్లితో నేను 'ఎలాగైనా మీ అమ్మాయి స్కూలుఫైనలు ప్యాసయ్యేట్టు చేస్తాను. భయపడ కండి!' అన్నాను...ఆ మాటలు తల్చుకుంటే గుండె విచుక్కుమంది......కళ్ళు తడయ్యాయి కూడా.

* * *

తలుపు దబదబమని బాదుతున్న చప్పుడు.

వానజల్లుతోబాటు గోపాలం కూడా లోనికివచ్చాడు.

"మేష్టారికి నామీద కొండంత కోపం!....పది నిమిషాలనుండి తలుపు తడుతున్నా' అన్నాడు రెయిన్ కోటు విప్పుతూ.

'అదేంకాదోయ్!......ఏవో ఆలోచనలో మునిగి పోయాను—'

'నేను కూడా అలాగే ఊహించాను....మీ స్నేహి తుడు రేపు రాత్రికాని రాడుట—'

'చచ్చాం!.....ఇక్కడేదైనా మంచి హోటలుందా' ఈ రాత్రి ఎలాగో గడపాలికదా!......'

గోపాలం రెండు నిమిషాలు మాట్లాడలేదు.

'మేష్టారు!......మీతో ఒక విషయం చెప్పాలని చాలా కాలంగా అనుకుంటున్నా'

'నాకు తెలుసు—మాలతి విషయం.'

'అవును—మాలతిని నేను మోసం చేశానని మీరు అనుకుంటే నేను ఆశ్చర్యపోను. ఎందుకంటే ఆ పరిస్థితుల్లో ఎవరైనా అంతే అనుకుంటారు. నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తానంటే దాపరికం లేకుండా ఓ నిజం చెప్తాను—'

'తప్పుచేసినవాడే క్షమాపణకోసం ఎగబడాలి—'

'నిజం......ఒక్కసంగతి చెప్పండి—మీరు రిజైన్ చేసే రోజున హెడ్మాస్టారు మీకేం చెప్పారు?'

'మాలతిని నేను వంచించటానికి ప్రయత్ని స్తున్నానని అందరూ అనుకుంటున్నారట. ఎవడో విద్యార్థి విషయాన్ని వివరించి చెబుతుంటే, నువ్వు విని 'మేష్టారు చాలా మంచివారు—ఆయన్నలా అనకూడదు' అన్నావుట—ఆ అబ్బాయి వినక తన కవిత్వం కొనసాగించాడట. నీ కోపం వచ్చి వాణ్ణి చావబాదావుట—ఇలాంటి సంఘట నలు ఇంకా జరగవచ్చుననే భయంతో నన్ను పొమ్మ న్నారు. ఇదీ వారు కల్పించిన కథ—ఇందులో నీ నాన్న కున్న భాగం ఎంతో నాకు తెలియదు.'

'ఇప్పుడు మీరు వివరించిందంతా నిజం—నేను కూడా మీ గురించి అనుమానపడ్డాను—మీరు యువకులు—కొత్తగా కాలేజీనుండి వచ్చారని చెప్పారు. అందుచేత మాలతిని మోసం చేస్తారన్న భయంతో ఏదో వంకబెట్టి మీతో ఎప్పుడూ ఉండేవాడిని. లేకపోతే ఎనభై సర్సెంటు మార్కులు వచ్చిన నాకు ప్రైవే టెందుకు చెప్పండి?......మీరు మాలతికి చదువు చెప్పటం నా కెంతమాత్రం ఇష్టంలేదు. ఎందు కంటే, లేనిపోని అపవాదు మీమీద పడుతుంది. ఎందుకో మిమ్మల్ని మొదటిసారిగా చూడగానే నాకు గౌరవభావం ఏర్పడింది... ..మీకు ఎలాంటి చెడ్డ పేరూ రాకూడదని ప్రయత్నించాను—అంతేకాని, మాలతియెడ నాకెలాంటి ద్రోహబుద్ధి లేదు.

'ఆమె నాకు చెల్లెలు లాంటిది......'

నేను కొంతసేపటివరకు మాట్లాడలేకపోయాను.

'ఇంతకాలంవరకూ నీమీద ద్వేషభావం పెంచు కున్నందుకు నేను కూడా బాధపడుతున్నా—నీ ఔన్న త్యం ఇప్పుడే అర్థమవుతోంది. అదలాఉంచి మాలతి మాటేవిటి?'

'మాలతి సుఖంగా కాపురం చేస్తోంది. కనకరాజు గారు మంచి సంబంధం చూసి పెళ్ళి వైభవంగా జరిపించాడు. భార్యపోయిన తరువాత ఆయన మారాడనుకోండి... ..ఇప్పుడు మాలతి తల్లిని దేవ తలా చూసుకుంటున్నాడు. మాలతి మీ గురించి చాలాసార్లడిగింది!'

'బాగుందోయ్!....కథ సుఖాంతమన్నమాట!' అని తృప్తిగా నవ్వాను.

'ఈ పక్కనే మంచి హోటలొకటుంది. గది మాట్లాడమంటారా?' అన్నాడు కొంటెగా నవ్వుతూ గోపాలం.

'హోటలెందుకోయ్ వెర్రినాయనా!.....ఇక్కడే ఉంటాను. ఆ మాటకొస్తే నువ్వు పొమ్మన్నా పోను.'

ఇద్దరం ఒక్కసారిగా నిండుగా నవ్వుకున్నాం. ★

కింగ్ ఆఫ్ కింగ్స్

26-వ పేజీ తరువాయి

దాదాపు అంత ఉద్రేకం, పట్టుదల, దేశభక్తి కలవాడే!

"ఏమైనా సరే! ఈ పిలేట్, ఆతని సైన్యం నిటిబుగ్గ దాటి ఒక్క అడుగు ముందుకు వెయ్యటానికి వీల్లేదు" అని బరబ్బాస్ జూడాస్‌ను ఆజ్ఞాపించాడు.

ఈలోగా పిలేట్, భార్య క్లాడియా, అంగరక్షకదళం అక్కడకు రానే వచ్చారు! బరబ్బాస్ విప్లవసైన్యం రోమన్ సైనికులను ఎదుర్కొంది. చేతులూ చేతులూ కలిశాయి. కత్తులూ కత్తులూ ఒరిశాయి. అంతా విలయం. అనుకోకుండా వచ్చిన అవాంతరమే ఐనా రోమన్ సైనికులు నిబ్బరంగా నిలిచి ప్రతిబలాలకు తగిన సమాధానం చెప్పున్నారు. ఇరుబలాల తలలు జొన్నకంకుల్లాగా తెగి పడిపోతున్నాయి. ఈ 'మెరుపుదాడి' లో బరబ్బాస్‌కే విజయం కలుగుతుందేమో అన్న అనుమానంకూడా కలిగింది రోమన్లకు. విప్లవసైన్యం రోమన్లను దుమారంగా కమ్ముకువస్తోంది. ఇంతలో రోమన్ ముఖ్యదళాధిపతి లూసియస్ కంచుకంఠంతో జెరూసలేం నగరభవనాలు ప్రతిధ్వనించాయి "మీ ప్రాణాలొడ్డి అయినా సరే! చక్రవర్తి కుమార్తెను సంరక్షించండి!" తరతరాలుగా సశాస్త్రీయంగా అభ్యసించినశిక్షణ, రణకౌశలం, ఆత్మవిశ్వాసాలు తిరిగి రోమన్ రక్తనాళాల్లో ఉరకలెత్తాయి, శక్తినంతా వినియోగించి రోమన్ సైనికులు విప్లవకారులను వెనక్కునెట్టనారంభించారు. బరబ్బాస్, అతని అనుయాయులూ నెమ్మది నెమ్మదిగా దుర్గమప్రాంతాలలోపలికి తిరోగమించారు. వెంటాడలేని రోమనులు వెనుదిరిగివచ్చారు.

'ఎవరు వీళ్ళంతా?' లూసియస్‌ను ప్రశ్నించాడు పిలేట్.

"చాలామంది వాళ్లను తిరుగుబాటుదార్లంటుంటారు. వాళ్లు మాత్రం తాము దేశభక్తులమని చెప్పుకుంటుంటారు! అతి తాపీగా లూసియస్ సమాధానం చెప్పాడు.

విమానం ఇంజన్ ఒకటి చెడిపోయింది. ప్రయాణీకులు ప్రాణాలు అరచేతులలో పెట్టుకుని కూర్చున్నారు. ఇంతలో పైలట్ పారాచూట్ కట్టుకొని హాయిగా కాబిన్‌లోంచి వచ్చాడు.

"మహాజనులారా! మీరేం దిగులుపడకండి! మీకు సహాయపడేవారిని తీసుకొచ్చేందుకే నే వెడుతున్నాను." పైలట్ ప్రయాణీకులకు ధైర్యం చెప్పి విమానంలోంచి దూకాడు.

సి. సుమతి (ఒరిస్సా)

జీసస్ ఉండే ఇల్లు చాలా మారిపోయింది. ఎప్పుడూ కళకళ్లాడుతూ చిరునవ్వులు చిందే ముఖంతో, పండిచేసే వడ్రంగిపనిలో చేదోడువాదోడుగావుండే జీసస్ ఇప్పుడు అక్కడ లేడు. నిగ్రహం, నిశ్చలచిత్తం అలవాటు చేసుకునేందుకు, కష్టసుఖాలపట్ల నిర్లిప్తత అలవాటుచేసుకునేందుకు ఆత్మప్రబోధంవలన దుర్గమప్రాంతాలకు ఏకాంతవాసం వెళ్లాడు. ఆ యింట్లో ఎప్పుడూ మోగుతూవుండే వడ్రంగపు పనిముట్ల హడావుడి అలికిడి ఇప్పుడు వినిపించటం లేదు. జీసస్ తల్లిలో కూడా ఎంతో మార్పువచ్చింది. వయస్సులో సమానవయస్సులో జెరూసలేంకు చిట్టిగాడిదమీద ప్రయాణంచేసిన వ్యక్తికి ఈ మెకు ఎంతో వ్యత్యాసం కన్పిస్తోంది. ఎంతో గాంభీర్యం, ప్రశాంతత ఆమెతోపాటు ఆ యింటినికూడా ఆవరించాయి.

ఒకనాటి దీపాలవేళ ఓవ్యక్తి జీసస్ఇంటికి వచ్చాడు. చాలా పొడుగ్గా వున్నాడేమో ఆయన ఇంటిలోకి వచ్చేటప్పుడు గుమ్మందగ్గర తలవంచి రావలసి వచ్చింది. మేరీకి ఎందుకో నవ్వొకలిగింది. చిరునవ్వుతో ఆ వ్యక్తిని ఆహ్వానించింది.

"నేను మీ కుమారునికోసం వచ్చాను. నే చెప్పేమాటలు వినాలని జనం దుర్గమపు ఎడారిప్రాంతాల కూడా వస్తున్నారు. కాని భగవంతుని పవిత్రసందేశాన్ని జెరుసలెంలో వినిపించేవ్యక్తి కావాలి. అక్కడ చైతన్యం కలిగించాలి. ఆ సందేశం అందించే అర్హత నాకు లేదు. అది మహాప్రవక్తకే సాధ్యం."

"కాలం కలిసివస్తే నాడే వెతుక్కుంటూ అక్కడికివస్తాడు. అయినా, నా కుమారుడు ఇప్పుడిక్కడ లేడు. ఎడారిప్రాంతాలకు వెళ్ళాడు." అని మేరీ సమాధానం చెప్పింది.

అంతా ఎడారిప్రదేశం. అయితే చలి, కాకపోతే ఎండ, మధ్యలో ఎటు చూచినా ఇసకపొరలు. అందంగా కనిపిస్తూ మోసగించే తావులు. బహుశా ఈ విశాలవిశ్వంలోని అన్ని నగరాలు, పట్నాలూ కూడా అంతేనేమో. ఏవో ఆకర్షణలు చూపిస్తూ మానవుణ్ణి నాశనంచేసి అంధకారంలోకి తోస్తాయి. అలాంటిదే ఈ యెడారి కూడా—

ఒకవిధంగా నచేతన, సర్వసాధారణమైన ప్రపంచానికి దగ్గరపోలికలు

కింగ్ ఆఫ్ కింగ్స్

వృశ్న ఎడారి ప్రదేశానికి ఆ మేరీ స[illegible]డు వెళ్ళాడు. అందరిలాగానే అన్నిచోటులలో వలె ఆతనికీ ప్రాకృతిక లౌల్యప్రలోభాలు తప్పలేదు. ఒకరోజా రెండురోజులా? ఒక వారమా? రెండు వారాలా? నలభై రాత్రిళ్లు, నలభై పగళ్లు. ఆ ఎడారిలో ఎంతో ఒంటరితనముతో ఎక్కువ వేడీ చలిగల ప్రదేశములో ఎలా ఉన్నాడో ఎవరికి తెలుసు? పుట్టిన ప్రతివాడు తన జీవితములో సంకల్పసిద్ధి సాధించాలంటే ఈ నలభై రోజులూ గడపక తప్పదేమో. జీసస్ యిలా గడుపుటకు సిద్ధపడ్డాడు.

ఇపుడు జీసస్ ముప్పై యేళ్ల వాడు. అన్ని పనులలోను అందె వేసిన చేయి ఎంతదూరమైనా నడపటము, పర్వతాలపైన ప్రయాణము చేయటము, పడవలు నడపటము ఎన్నో నేర్చుకున్నాడు. "ఈ అనభ్యస్త శాస్త్రునకు ఇంత విజ్ఞానం ఎలా సిద్ధించిందా" అని లోకంలో పలువురు పండితులు విస్తుపోతుండేవారు.

కానీ ఎవరూ కనుక్కోలేక పోయారు. వడ్రంగశాలలో ఉండే రోజుల్లో జీసస్ ఉత్తమవిషయాలపై మనస్సు లగ్నంచేస్తుండే వాడు. ఏదో ఓ నల్లని ఆకారం కనిపించేది. ఆ ఆకారమే నిర్జనప్రదేశాల్లో అతడికి తోడైంది. దాన్ని కొంతమంది సైతాన్ అన్నారు. కొందరు పతితమానవుడన్నారు - ఇంకా కొందరు— మానవుడిలో వుండే భగవంతునితో పోట్లాడుతూ మానవుని లోనే నిగూఢమై ఉండే దుష్టశక్తన్నారు. జాన్ బాప్టిసమ్ ఇచ్చినప్పుడు "ఇతడు నా ప్రియపుత్రుడు" అనే దివ్యవాణి వినిపించింది. మన మందరము దేవుని బిడ్డలమని ఆయన పవిత్రప్రేమ అనే ఆస్తికి సమష్టి వారసులమని ప్రజలకు బోధించాలనుకున్నాడు జీసస్. అయితే ఈ సందేశాన్ని అందించాలంటే, ముఖాముఖిగా ప్రజలందరితో మాట్లాడి వారివారికిగల ఐహిక వాంఛం బలం ఎంతో తెలుసుకుంటే గాని సాధ్యపడదు. తాను అలగ్జాండరంతటి ఆమేయ బలసంపన్నుడనని, ఆతని మాదిరిగా ప్రపంచాన్ని జయించగలనని తెలుసు జీసస్‌కు. ఈ శక్తిని మట్టిని మంచి ఆహారంగాను, రాళ్లను రత్నాలుగాను చేసేందుకు వినియోగించమని ఆ సైతానో, పిశాచమో—ఆదేశించింది, ప్రార్థించింది. కాని ఫలితం సున్న. ఆత్మశక్తివల్ల, ఆ దుష్టశక్తి ప్రలోభాలకు లొంగక జయించి, ప్రపంచంలో ఏదీ తన దృఢచిత్తాన్ని లోబరచుకోలేదనే ఆత్మవిశ్వాసంతో విష్కళంక చిత్తంతో నదీతీరానికి తిరిగి వచ్చాడు జీసస్.

ఏకాంతవాసానికి వెళ్ళిన జీసస్‌కు మళ్ళీ వచ్చిన వ్యక్తికి ఎంతో మార్పు ఉంది. ఏదో ఒక నూతన సత్యదర్శనభావం అతని ముఖంలో భాసిస్తోంది. "మానవుడు మహా నరకమధ్యంలో ఉన్నానరే ఆ దయామయుని అర్థి స్తేచాలు ఆదు కుంటాడు. ఆతని దివ్యశక్తి మిమ్ముద్ధరింపగలదు" అని ప్రబోధించ నారంభించాడు. మతగురువు పోప్ ఆ దేశంలో జాన్ అనే యువకుడు, ఆంద్రూ అనే వ్యక్తి జీసస్‌కు అనుచరులుగా ఉండేందుకు నిశ్చయించుకున్నారు. జీసస్ నెమ్మదిగా అనుయాయులను సమకూర్చుకోనారంభించాడు. సైమన్ అనే జాలరికూడా జీసస్ అనుచరుల్లో చేరాడు.

ఇది ఇలా వుండగా, కొత్తగా వచ్చిన రోమన్ గవర్నర్ గౌరవార్థం కొంతమంది ముఖ్యులను ఆహ్వానించి రాజు హిరాడ్ ఓ పెద్ద విందు ఏర్పాటు చేశారు. రాజు ఆంటిపాస్, గవర్నరు పిలేట్, ఆయన అందాలరాణి క్లాడియా, ప్రాపంచిక పరిజ్ఞానముగల యోధుడు లూసియస్, మతాధికారి కుయుక్తిపరుడు కైఫాస్, హిరాడ్ (తను వంచించి తీసుకొచ్చిన వ్యక్తి, అన్నభార్య) ఆమె కుమార్తె, త్రిలోకసుందరీ సలోమీ హాజరయ్యారు. పాపాలకు మారుపేరులుగా వీళ్ళందరు చేసే అత్యాచారాలకు ప్రజలెవ్వరూ నోరెత్తకపోయినా జర్మియా బహిరంగంగా వీళ్ళందర్నీ దుమ్మెత్తిపోశాడు. తమకు జరిగిన ఈ అవమానానికి ప్రతీకారం చేయాలని జాన్ తల తీయించాలని హిరాడియా, సలోమీలు కోరినా, కొంత పిరికితనం గల హిరాడ్ తప్పించుకోజూశాడు. కాని పిలేట్ బాప్టిస్ట్ జాన్‌ను బంధించ లూసియస్‌ను ఆజ్ఞాపించాడు.

(సశేషం)

"ఇంతకూ ఈ మందు మనుష్యులకూ, జంతువులకూ కూడా ఒకేవిధంగా పనిచేస్తుందంటారు. అంతేనా?" ఆమె మందులుకొట్టు యజమానిని అడిగింది.

"ఔనండీ!"

"బేష్! నాక్కావలసింది దే. ఓ అరడజను సీసాలు ఇవ్వండి. మా వారికి ఇలాంటి మందే కావాలి."

రత్నకుమారి (కడప)

వెండిమబ్బు

24వ పేజీ తరువాయి

"ఎలాఉంది బాబూ?" అనిఅడిగాడు.

"బాగా నిద్రపట్టిందా పుట్టయ్యా" ఇందిర అడిగింది.

"లేదమ్మాయ్. రాత్రంతా నెత్తిమీద కునుకులేదంటే నమ్మి."

ఇందిర నవ్వి "మంచిపనిచేశావుగాని, ఆయనకు మొహం కడుక్కోవడానికి వేణ్నీళ్ళుపట్టుకురా." అంది.

"నేనే వెడతాను." అంటూ మోహన్ లేచి నిల్చోవడానికి ప్రయత్నించాడు.

నేలమీద కాలుమోపడం అతడికి చేతకాలా. అతడు నొప్పితో మూలుగుతూ దగ్గర్లోనే నిల్చున్న ఇందిరభుజాన్ని ఆసరాగా పట్టుకుని నిల్చున్నాడు. అలాగే నడవటానికి ప్రయత్నించి చేతకాక పక్క మీద కూలబడ్డాడు.

"ఇందిరా, నానుండి మీకు ఇప్పట్లో విడుదల అయ్యేటట్టులేదు," —అన్నాడు.

ఆమె అతడికి జవాబేమీచెప్పకుండా వెనుదిరిగి అతడిపెట్టెలో బ్రష్షు, పేస్టులకోసం వెతక నారంభించింది.

"అక్కడ లేవు. లెదర్‌బ్యాగులో ఉంటాయి."

ఇందిర వెతికి రెండూ తెచ్చి అతడిచేతికి ఇచ్చింది.

"థ్యాంక్యూ."

పుట్టయ్య వేడినీళ్ళూ, బేసినూ తెచ్చిపెట్టాడు.

మొహంకడుక్కున్న వెంటనే టవలు పట్టుకుని నిల్చున్న ఇందిర టవల్ అందించింది.

"థ్యాంక్స్."

ఇలా అన్నిటికీ థ్యాంక్స్ చెప్తుతూఉంటే దానికి అంతూవంతూ ఉండదు—" అంది ఇందిర.

గిరి గెంతుతూ లోపలికి వచ్చాడు.

బయట ఉదయిస్తున్న బాలసూర్యుడే బిడ్డగా లోపలికొచ్చాడనిపించింది.

"అక్క.... అక్క.... " అన్నాడు గిరి.

ఇందిర గిరినెత్తుకుని గదిబయటకు వెళ్ళి పోయింది.

"ఇందిరా, నువ్వూ నాతో వస్తావా హాస్పిటల్‌కు ?" మోహన్ అడిగాడు.

ఇందిర వెనుదిరిగి చూడకుండా నెడుతూనే జవాబిచ్చింది.

"ఊహుం. నే నెందుకు ?"

పుట్టయ్య మోహన్‌కి బట్టలు తొడిగాడు. షర్టు వేసుకోడానికి ప్రయత్నించి విఫలు డయ్యాడు. మోహన్. ఎడంచెయ్యి అతడి స్వాధీనంలో ఉన్నట్టు తోచలా.

రావుగారు హాస్పిటల్‌నుండి తిరిగి వచ్చేసరికి గంట పదకొం డయింది.

రావుగారి ననుసరించి ఆయన గదిలోకి వెళ్ళింది ఇందిర.

"ఎడమచెయ్యి, ఎడమకాలు ఎముక విరిగిందని డాక్టరుగారు అనుమానిస్తున్నారు. ఈరోజు ఎక్స్‌రే తీశారు. రేపు ఏసంగతి తెలుస్తుంది."

"అయితే ఇప్పుడేం చేద్దామంటావు నాన్నా ?"

"అతడికి నయమయ్యి మామూలుగా నడవ గలిగేవరకూ అతడు ఇక్కడ్నుంచి వెళ్ళటానికి వీల్లేదు. అతడేం మనకు పరాయివాడా ?"

"నాన్నా ...."

"ఏమిటమ్మా ?"

"ఆయన ఊరికి వెళ్ళాలని పట్టుబడుతున్నారు. అక్కడే డాక్టరుకు ...."

"అవేం మాటలమ్మా ఇందిరా ? అతడి అమ్మా, నాన్నా ఏమనుకుంటారు ? బాగా ఉన్న అబ్బాయి మనింటికి వచ్చి చేతులు, కాళ్ళు విరగ్గొట్టుకుని వెళ్ళటానికి నేను ఒప్పుకోను. నా మనస్సు దానికి అసలు ఒప్పుకోదు."

"కాని ఆయనకు ఇక్క డుండటం కొంచెం కూడా ఇష్టంలేదు నాన్నా. అందుకే ...."

"ఇప్పు డతను రోగి. రోగుఁడిమాటలు పట్టించుకోకూడదు.

"నాన్నా, నాన్నా ...."

"ఏమిటమ్మా ?"

"ఏంలేదు." అంటూనే గబుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయింది ఇందిర.

తిన్నగా మోహన్ గదికి వచ్చింది. పుట్టయ్య మంచందగ్గరగా బల్ల లాగి భోజనంఏర్పాట్లు చేశాడు.

కంచంలో, గిన్నెల్లో కలిపిఉంచిన అన్నాన్ని స్పూనుతో తింటున్నాడు మోహన్.

"నువ్వెళ్ళు పుట్టయ్యా. నే నిక్కడే ఉంటాను. ఏమైనా కావాలంటే పిలుస్తాను" అంది ఇందిర.

పుట్టయ్య వెళ్ళిపోయాడు.

మోహన్ భోజనం కాగానే ఇందిర,

"ఈ పరిస్థితిలో మిమ్మల్ని పంపడానికి నాన్న గారు ఏమాత్రం ఒప్పుకోవటంలేదు. మీకుపూర్తిగా నయమయ్యేదాకా ఇక్కడనుండి వెళ్ళరే రనుకుంటా."

"నాకు వేరే దారే లేనట్టుంది. పోనీ ఉన్న విషయం ఉన్నట్టుగానే ఎందుకు చెప్పెయ్యకూడదు ఇందిరా ?"

అలాంటిసమయంలో కూడా ఇందిరకళ్ళు చిలిపితనంతో మెరిశాయి.

"అప్పుడు ఇంకో చెయ్యి, కాలు విరుగుతుంది."

"నేను పిరికివాణ్ణి ఇందిరా. నువ్వు .... నువ్వు చెప్పినట్టుగానే నువ్వే నన్ను నిరాకరించావని చెప్తే ?"

"మీరు ఈస్థితిలో ఉండగా అలా చెప్పి మిమ్మల్ని ఇంట్లోంచి గెంటించలేను. కొంచెం ఓర్పు వహించండి."

"ఇప్పు డిప్పుడే నేను మీకు చాలా ఋణపడి ఉన్నాను. ఈ భారం ఎలా దించను ?"

"అప్పుచేసేవాళ్ళు తమ శక్తికొలది చేయాలి. చేశాక దానిని తీర్చగలిగే భరోసా, ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి."

"అయితే నన్నిప్పు డేమి చెయ్యమంటావు ఇందిరా ?"

"నేను చెప్పినట్టుగా చేస్తారా ?"

"ఊఁ" అన్నాడు మోహన్ ఇంకేమీ చెయలేక.


"మా ఇంటికి ఎప్పు డెవరు వచ్చి, జబ్బుపడినా నయమయ్యేదాకా పోనిచ్చేవాళ్ళం కాము. మీకోసం మేము ఏమీ ఎక్కువగా చేయటంలేదు. అందరు అతిథుల్ని చూసుకునేటట్టుగానే మిమ్మల్ని చూసు కుంటాం. నలుగురిలో మీరూ ఒకరు."

ఇందిరమాటలు విని మోహనుడి మనస్సు చురుక్కుమంది.

వాళ్ళింటికి వచ్చే నలుగురిలో తనూ ఒకడట! ఆమాట అతడిహృదయానికి సూటిగా తగిలి నొప్పించింది. కనుబొమలు ముడిపడ్డాయి.

"అలా చెయ్యగలరా ?"

ఇందిర మాటల్లో వ్యంగ్యం లేదు. సహజత్వం ఉంది. కష్టంలో, ఇబ్బందిలో ఉన్న స్నేహితుడికి



వెండిమబ్బు

తొలిచూపే హితైషి సానుభూతి ధ్వనిస్తూఉంది.

"అలాగే" మోహన్ నిట్టూర్చాడు.

ఇందిర బల్లదగ్గరకు వచ్చి కంచం గిన్నెలు తీస్తూంది.

పనిమనిషికి చెప్పకూడదా ? నువ్వే చెయ్యాలా ?" మోహను డన్నాడు.

పనిచేస్తే అరిగిపోనులెండి" అంటూ వెళ్ళబోయింది.

"ఇందిరా .... "

"ఏమిటి ?"

"నేను మా ఊరికి ఉత్తరం వ్రాయాలి ."

"వ్రాయండి."

"ఏం రాయను ?"

"మీ ఆరోగ్యంగురించి వ్రాయండి వాళ్ళు కంగారుపడేటట్టు వ్రాయకండి.

వ్రాశాక నువ్వు పోస్టు చేస్తావా?"

"మీరు కావాలంటే....."

"అయితే లెదర్ కేసులో పేపరు, పెన్ను ఉంది..."

"ఇవి బయటపెట్టేసి వస్తాను"—అంటూ బయటకు వెళ్ళిపోయింది ఇందిర.

ఐదు నిమిషాల్లో మళ్ళా వచ్చి అతడు అడిగిన వస్తువులు అందించి, "ఉత్తరం వ్రాసినవెంటనే మీరు పడుకోవాలి. మీకు వ్రాయటం చేతకాకపోతే నేను వ్రాస్తాను. మీరు చెప్పండి. చివర సంతకం పెట్టేద్దురుగాని" అంది.

"సరే"—అన్నాడు మోహన్.

ఉత్తరం వ్రాయటం పూర్తయింది. మోహనుడు సంతకం పెట్టాడు. మోహన్‌ని పడుకోమని చెప్పి ఇందిర బయటకు వెళ్లిపోయింది.

* * *

రావుగారూ, మోహనూ వ్రాసిన ఉత్తరాలు చూసుకుని సుబ్బయ్య, గౌరమ్మగార్లు కంగారుగా బయల్దేరి వచ్చారు.

వారు వచ్చేటప్పటికి మోహనుడు నిద్రపోతున్నాడు. ఇందిర వాళ్ళను మర్యాదగా ఆహ్వానించింది.

"ఎలా ఉన్నాడమ్మా మోహన్?" గౌరమ్మగారు గద్గదకంఠస్వరంతో అడిగారు.

"మీరే చూద్దురుగాని, నిద్రపోతున్నారు లేవనివ్వండి"—అంది ఇందిర శాంతంగా.

కొడుకుని చూడాలని ఆత్రంగాఉన్న తల్లికి నిరాశ ఎదురయింది. తనకొడుకును చూడటానికి అడ్డుపెట్టటానికి ఈ మెవరు?

"నిద్రపోతుంటే ఏం? లేస్తాడు"—అన్నారావిడ.

"రాత్రంతా నిద్రపట్టక బాధపడ్డారు. ఇప్పుడే కాస్త నిద్రపోయారు. మీరు స్నానానికి లేవండి."

ఇందిర కంఠం పట్టులాగా, మృదువుగా ఉంది—కాని, పట్టులాగానే దృఢంగా ఉంది. దాన్ని లాగి తెంపటం గౌరమ్మగారి చేతకానిపని.

రాత్రంతా నిద్రపట్టలేదుట.

అంటే రాత్రంతా అతడి దగ్గరే కూర్చుందా ఏం?

ఇందిరవైపు సంశయంతో చూసిందామె.

గిరి ఉంగరాలజుట్టు దువ్వటంతో నిమర్చి

పైన ఇందిర దీనిని గమనించలేదు.

ఆమె గిరిని మర్యాదకోసమైనా పలకరించలా.

'ఈ పీడ పుట్టకుండావుంటే ప్రపంచం మునిగి పోయేదా'—అని తిరస్కారంతో అన్నా రావిడ భర్త ముందు.

"రాత్రి నిద్రపోలేదన్నావ్. ఎందుకమ్మా?"

"చేతికి, కాలికి ప్లాస్టర్‌వేసి రెండురోజులయింది. ఒళ్ళంతా బరువుగా, బాధగా ఉందని మూలుగుతున్నారు. ఈ బరువు దేహానికి అలవాటయ్యేవరకూ బాధగానే ఉంటుంది."

"భోజనం, అదీ ఎలా.....?"

"నే మున్నాను. పుట్టయ్య ఉన్నాడు......." ఇందిర సరళంగానే జవాబు చెప్పింది.

అయ్యో దేవుడా, పెళ్ళికిముందే ఇదేమిటి? పెళ్లి నిశ్చయమయితే మాత్రం......ఇంతకు తెగిస్తారా?

ఇందిర గిరికి తలదువ్వి, ముందుకు జడవేసి, పూలుపెట్టి, తిలకం దిద్ది, బుగ్గమీద ముద్దుపెట్టింది

తనదగ్గరనుండి తప్పించుకుని పారిపోతున్న గిరిని మళ్ళీ వెనక్కి పిలిచి, బొటనవేలితో కాటుక కాయలోంచి కాటుక తీసుకుని బుగ్గమీద పెద్దగా గీతపెట్టింది.

అంతవరకూ గిరినే చూస్తున్న గౌరమ్మగారు గబుక్కున చూపులు మరల్చుకున్నారు.

మోహన్‌కి మెలకువ వచ్చేసరికి గౌరమ్మ, సుబ్బయ్య గార్ల స్నాన, భోజనాలు పూర్తయ్యాయి.

ఇందిర వాళ్ళను మోహన్‌గదికి తీసుకునివెళ్ళి, "మీ అమ్మా, నాన్నా వచ్చారు" అని చెప్పింది.

మోహన్ లేచి కూర్చోబోయాడు. పుట్టయ్య ముందుకువచ్చి ఆసరాగా నిల్చున్నాడు. ఇందిర తలగడలు సరిచేసింది.

మోహన్ కూర్చున్నతరువాత రావుగారు, ఇందిర, పుట్టయ్య వెళ్ళిపోయారు.

"ఎలా ఉన్నావు బాబూ"—అని అంటూండగానే ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"మాటకుముందూ ఏడవకు"—అని కసురుకున్నారు సుబ్బయ్య.

"నువ్వే చూడమ్మా"—అన్నాడు మోహన్.

ఎడంకాలివేళ్ళదగ్గర ప్రారంభమయిన ప్లాస్టరు మోకాలిదాకా వచ్చింది. ఎడంచేతికీ అదేరకంగా అలంకారమయింది.

"ఎలా జరిగింది? ఎక్కడ పడ్డావు?" అని అడిగారు సుబ్బయ్య.

మోహనుడు చెప్పాడు.

గౌరమ్మగారు చుట్టూచూసి చిన్న గొంతుకతో అన్నారు.

"ఆపిల్ల కాలిగుణమే అంతలా కనిపిస్తోంది. ఈ ఇంటికి రాగానే నువ్వు చేతులు కాళ్ళు విరగ్గొట్టుకున్నావు. మేము......"

తల్లిమాటలు విని మోహన్ కనుబొమలు ముడిపడ్డాయి.

"ఇవేం మాటలమ్మా? ఇందిర కాలిగుణానికీ, నేను కాళ్ళు, చేతులు విరగ్గొట్టుకోడానికి ఏం సంబంధం? ఈ ఇంట్లో అడుగుపెట్టగానే నేను అమెరికా వెళ్ళానన్న విషయం గుర్తుంచుకో."

"ఎవరికోసం పంపించారు? ఆయన కూతురి మొగుడికి మంచి ఉద్యోగం దొరుకుతుందని పంపారు గాని."

"వాళ్ళు పంపితేరాలనేంలేదు."

మాయలమారి—పెళ్ళికిముందే వలలో వేసుకుంది అనుకున్నారు గౌరమ్మగారు.

"ఈయన కూతురు అందానికి ఎవరు చేసుకుంటార్రా? నీకేం మన్మధుడిలా ఉన్నావు. కావాలంటే ఒక రంభలాంటిపిల్లను తెచ్చేదాన్ని."

"అయితే ఎందుకు తేలేదు" మోహన్ అడిగాడు.

"వీరు ఏమేమో జరుగుతుందని ఆశపెట్టారు. రెండువిధాలా లాభంకదా అని ఒప్పుకున్నాను. ఇప్పుడు అంతా బెడిసికొట్టింది. మనం అనుకున్నదంతా తల్లక్రిందులయింది. ఇహ ఇందిర...... పేరుమాత్రం బాగుంది."

"అమ్మా! ప్రయాణంవల్ల అలసిపోయినట్టున్నావు. కాస్సేపు పడుకుని నిద్రపో. తరువాత మాట్లాడుకుందాం."

గౌరమ్మగారు నివ్వెరపోయారు. కొద్దిగా కోపం కూడా వచ్చింది. ఇన్నాళ్ళు పెంచి, పెద్దచేసిన తమ కంటే కొంచెం డబ్బు ఖర్చుపెట్టి అమెరికా పంపిన రావుగారూ, ఇందిర అతడికి ఆత్మీయులైపోయారు!

"ఇప్పుడే ఇలా అయితే పెళ్ళయ్యాక నా గతి ఏమిటి?" అన్నారు గౌరమ్మగారు.

మోహన్ మొహంలో బాధ స్ఫుటంగా కనిపిస్తోంది. సుబ్బయ్యగారు మళ్ళీ భార్యను కసురుకున్నారు.

"గౌరీ, అబ్బాయి అసలే జబ్బుగా ఉన్నాడా. ఎక్కడకు వెళ్ళినా నీ గొడవ ఉండనేఉంది. ఎప్పటి సంగతో ఇప్పటినుండి ఎందుకు ఆలోచించటం?"

తండ్రిమాటకు సమ్మతి సూచించాడు మోహన్.

రెండురోజు లుండి సుబ్బయ్య, గౌరమ్మగార్లు బయల్దేరారు. గౌరమ్మగారికి కొడుకుని వదలి వెళ్ళటానికి ఇష్టమేలేదు. ఆమె ఏడుపుగొంతుతో భర్తతో, "మోహన్ని వదలి ఎలా రానండి? వాడికి నయమయ్యేదాకా ఇక్కడే ఉండి నాతోనే తీసుకు వస్తానండి....." అని నసిగింది.

"నువ్వు ఉండి చేసేదేముంది? రావుగారు, ఇందిర, పుట్టయ్య అందరూ ఎంతో శ్రద్ధగా చూసుకుంటారు" అన్నారు సుబ్బయ్య.

"ఇందిరా? ఆమెకి గిరిని ముద్దులాడటానికే పొద్దు చాలదు. ఇక మోహన్‌ని....."

"రెండురోజులుగా మనమే చూస్తున్నాముగా. మోహన్‌కి ఇందిర ఎంత శ్రద్ధగా పరిచర్యలు చేస్తుందో! ఆమెలాగా ఎవరూ చెయ్యలేరు. తన తమ్ముడిని తను ముద్దుచేసుకుంటే మధ్య నీకెందుకు కడుపుమంట?"

"ముద్దుచేయటానికి ఓ హద్దూ పద్దూ ఉంది. ఇంకా సంవత్సరన్నరకూడాలేదు. అప్పుడే ఎలా ప్రవర్తిస్తోంది...ఎవరికీలేని బిడ్డ వీళ్ళకే ఉందను కుంటున్నారు తండ్రీ—కూతుళ్ళు......"

"నువ్వు మోహన్‌ని అపురూపపు కొడుకని అనుకుంటున్నట్టుగా......"

"అప్పుడే నిమ్మళ్ళి తనవైపుకు లాక్కుంది! ఇక మనింటికి వస్తే ఒక్కొక్కరిని ఒక్కొక్కమూలకు పంపిస్తుంది."

"ఆమె మనింటి కెందుకొస్తుంది?"

"మరి.....మోహన్‌ని పెళ్ళిచేసుకున్నాక మనింటికి రాక మరింకెక్కడికి వెళ్తుంది?"

"మోహన్ ఎక్కడికి వెళ్తే తనూ అక్కడికే వెళ్తుంది. ఇప్పటినుండి నువ్వు అనవసరంగా గొంతు చించుకుంటావెందుకు?"

"నేను ఇప్పుడు మీతో వచ్చితీరాల్సిందేనా?"

"ముందు బయల్దేరు"—అన్నారు సుబ్బయ్యగారు. కొడుక్కూ తండ్రిమాట నచ్చింది.

"అమ్మా, నీకు పుణ్యముంటుంది. నువ్వు వెళ్ళు. చేతులూ, కాళ్ళు విరగగొట్టుకున్నవాళ్లెవరూ చావరు అకస్మాత్తుగా అలా ఏమైనా జరిగేటట్టుగాఉంటే ఇందిర టెలిగ్రాం ఇస్తుంది."

కొడుకును వదలి వెళ్ళాలన్న వ్యధకన్నా ముఖ్యంగా అతడిమాటలు విని, కోపంతో ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ఆమె ఏడుస్తూనే వెళ్ళారు.

పాపం! కొడుకుపరిస్థితి చూసి బాధపడుతున్నారు అనుకుంది ఇందిర.

చేతులు, కాళ్ళు విరగకొట్టుకున్న కొడుకు—ఆ తల్లిహృదయ మెంత బాధపడుతుందో!

తనకు ఆ అనుభవంలేదు. కాని, గిరి ఏడిచినప్పుడు, వాడికాలికి ముల్లు గుచ్చుకున్నప్పుడు తన హృదయానికి ముల్లు గుచ్చుకున్నంత బాధే కలిగేది.

ఇందిర అత్యంత విశ్వాసంతో కన్నీళ్ళు పెట్టుకుంటున్నతల్లికి, "బాధపడకండి. నేను చూసుకుంటాను" అని ఆశ్వాసం ఇచ్చింది. (సశేషం)

హంతకుని మరణం తర్వాత విచారణ

23-వ పేజీ తరువాయి

దుకు. వాటిని తీసుకొచ్చిందికాని మేటాక్‌కి ఇచ్చే అవకాశం లేకపోయింది. అవి పుచ్చుకోకుండానే దోపిడీ ప్రారంభించాడు.

అంటే జాన్‌ఫిన్‌లీ పోలీస్ కానిస్టేబుల్ ఓకానర్ హత్యలో పాత్ర వహించినట్లే నన్నమాట. కాని కోర్టులో విచారణ జరిగినప్పుడు అసిస్టెంటు ప్రాసిక్యూటర్ ఆల్బర్ట్ గోల్డ్‌ఫార్బ్ ఆమె మొదటిడిగ్రీ హత్యచేసిందని ఆరోపించాడు.

గోల్డ్‌ఫార్బ్ వాదం, హత్యలో పాల్గొన్నవారు పైతం సంతకులేనని.

ఒప్పందానికి షరతు

డిఫెన్సువారిళ్లక ఆమె కొత్తజీవితం ప్రారంభించేందుకు మరొక్క అవకాశంఇవ్వాలని కోరారు. గోల్డ్‌ఫార్బ్‌వారి కోరికను వ్యంగ్యంగా ఖండించారు. చనిపోయిన ఓకానర్ కొత్త జీవితం ఇప్పించా అన్నాడు.

జూరీ సభ్యులలో కొందరు స్త్రీలు ఉన్నారు. ఈ విచారణ వారిలో కొందరికళ్ల నీరుతెప్పించింది. చివరకు జ్యూరీ ఆమె మొదటిడిగ్రీహత్య చేసినట్టు నిర్ధారణచేసింది.

మిచిగన్‌చట్టంలో మరణశిక్షలేదు. మే 31, 1956లో జీన్‌ఫిన్‌లీకి యావజ్జీవ కారాగార వాసం శిక్షగా విధించారు. ★



లలితా శివజ్యోతీవారి లవకుశలో అంజలీదేవి.

అంతా మనవాళ్లే!!

21-వ పేజీ తరువాయి

కేట్లూ (హోండా) అంటారనుకోండి అది ఖాతరు చేయకూడదని వ్యాపారం "కిటుకు" ('క్రిటిక్కులు' మారాలి!)—

పోనీ ఓ అవార్డ్ బొమ్మ తీస్తారనుకుందాం ఈ! దానికేం ... వాళ్ల యిచ్చే ఆ నాలుగు డబ్బులూ చాలు కళాఖండం తీయాలంటే .... ఎటొచ్చీ వచ్చి పోయేది నిర్మాత కాదు ఎందుల కనగా: బహుమానంబొమ్మను కేవలం క్రిటిక్‌లకు ఉచితంగా చూపించి, తర్వాత దాచేస్తాడు ఏమనగా దాన్ని జనం చూడరు! కేవలం జడ్జీలు చూస్తారు (నిర్మాతలు అబద్ధాలాడరు) చ్! అభిరికి జనానికి అభిమానతారాగణానికీ శతదినోత్సవం ఉండదు గనుక చూపులు తప్పిపోతాయి "పన్నులు" ఉండవు ఎంచేతనంటే సినిమాని 'కళ' అంటే వెంటనే 'పన్ను'లు మినహాయించాలిట. అదో రూలు పైగా బొమ్మ ఆడితే కదా పన్ను! పిని మాను కళాఖండమంటే వినోదంపన్ను ఖండించేయాలంతే తప్పదు కనుక దాంతో ప్రణాళికలు? ?—అది అలా ఉంచి నిర్మాతకు అప్పులుండవు హీరోకి అస్తులుండవు హీరోయిన్‌కి పన్నమైపోతున్నామనే సంతోష ముండదు. ఇవన్నీ ఇలా ఉండగా కళాఖండం తీసిన ఆర్టిస్టుకి ఆ కళాఖండాన్ని ఖండఖండాలుగాచేసి మరోభాషలో తీసి బాక్సాఫీసును బద్దలుకొట్టేస్తాడు మరో నిర్మాత. అంచాత ఇంకోరి కళాఖండాలను తీసుకుని ఆవక దానికి రంగూ హంగూవేసి, కొంచెం నాగరికంగా తీస్తే" అది "హిట్" బొమ్మంటే. అంచాత తెనుగులో ప్రేక్షకులకు హాయి హాయి మనిపించే సినిమాలు కావాలా? సర్టిఫికెట్ చిత్రాలు కావాలా? తెల్పుకోవల్సింది ప్రేక్షకులే. ఒకలా ఆయితే కళాఖండాలు తీస్తారు నిర్మాతలు. అవార్డు కాని, మెరిట్‌పతకంగాని వచ్చిన బొమ్మను మరో నిర్మాత తస్కరించి (సత్కరించి. అక్షరాలు గల్లంతై పోయాయి) దానికి విట్‌లనే మిర్చీ, సెక్సులనే మసాలా, ప్లాట్‌ఫారమ్ సాహిత్యమనే మజా జోడించి, బ్రహ్మాండంగా సొంతంగా నిర్మించి విడుదలచేయకుండా ఉంటానని హామీ యివ్వాలి. కాని ఇస్తాడా? హామీ. రష్యావాడు అమెరికావాడికీ ఆటంబాంబులన్నీ ఇచ్చేసి అస్త్ర సన్యాసంచేసి అంగారకగ్రహంలోకి వెళ్లిపోతాడేమో గాని, నిక్షేపంలాంటి ఛాన్సును చూస్తూ చూస్తూ ఏ నిర్మాతా వదులుకోలేడు వెధవది ... డబ్బు కోసంటండీ. కేవలం ప్రిస్టేజీ కోసం, ప్రజా సేవకోసం .. పాపం! ప్రజలు విపరీతమైన ధరలు, ఇంటా బయటా ఇబ్బందులూ భరించలేక ఈ పాడుప్రపంచంలో మగ్గిపోతున్నారేమో వాళ్లకి కాస్సేపూ అలా అలా బరువైన హీరో హీరోయిన్‌లతో తేలికైన స్వర్గం (హిందూస్తానీ వాళ్లే గంధర్వులు) గంధర్వగానం అవీ యిస్తారు సినీ నిర్మాతలు వాళ్లని అనుకుంటే సినిమా కళ ఐనంత ఒట్టు ★



కౌసల్యా ప్రొడక్షన్స్‌వారి "సువ్వా - సేవా శ్రీ"లో దేవిక, రాజబాల

వస్తానమ్మ. శ్యామల నువ్వు జడకు పూలు పెట్టుకుందువున్నమ. కాంతా, ఏమిటీ నిద్ర ? ఇప్పుడే ఇలా ఉంటే, రేపు ఇంకొకరింటిలో ఎలా ఉంటావో ? మీ నాన్న చనువు నిన్ను చెడగొట్టు తూంది. మీ అక్క కూడ ఇలాగే ....'' గోరు కొరుక్కుంది పార్వతమ్మగారు.

వినీ, వినపడనిదానిలాగ వెళ్ళిపోయింది సీత. జీవితంలో చెవిన వినేదంతా, ఇంపుగా ఉండడానికి వీలు లేదు. చెవినపడే సమాచారా లన్నిటినీ మనస్సుకు తీసుకుంటే, మనస్సే ఒక మురుగు కాలవలాగ అయిపోతుంది. సీత తన మనస్సును ఒక నిర్మలమైన సరస్సు లాగ ఉంచుకొంది, అక్కడ అపరిశుభ్రానికి తావేలేదు.

"సీతా, కాఫీ త్రాగావా ?''

"ఇదుగో, నాన్న కిచ్చిన తర్వాత తాగుతాను. ఏమిటమ్మా వాణ్ని అస్తమానం అలా నడుములో ఉంచుకోడం ? దిగరా క్రిందకు, మురళీ !''

"పర్వాలేదులే, చక్కగా చదువుకుంటూ ఉంటే, నేనే ఎత్తుకున్నాను. నేను నాన్నకు కాఫీ యిచ్చి వస్తాను నాకూ కాస్త కలిపిపెట్టు !''

బామ్మ వెళ్ళిన తర్వాత, మురళి తల్లినే చూస్తూ అమ్మా, నా పాఠాలు అర్థంకాలేదమ్మా'' అని అన్నాడు.

"అరే, నీకు కూడ సందేహాలా ?''

"అమ్మా 'మా ఇల్లు' అనే పాఠంలో 'మా ఇంటిలో అన్న, అమ్మ, అక్కయ్యా, నాన్న అందరూ ఉన్నారు'' అని వ్రాసి ఉందమ్మా ! మరి నాకు .... అమ్మా .... నాకు నాన్న లేడా ?''

సీత చేతిలోని 'ఫిల్టర్' జారి కింద పడింది.

"రాజా, మన రూంలో ఉండే ఫోటోనేరా, మీ నాన్న''

"మరీ, ఆ నాన్న నన్ను ముద్దెట్టుకోనేలేదే ?''

"నేను, నిన్ను ముద్దెట్టుకొంటానురా'' అని అంటూ వాడిని ముద్దెట్టుకొంది.

"అమ్మా, మన నాన్న ఎక్కడమ్మా''

"మరీ .... వారు .... ఇంక ఎప్పటికి రానేరారు.''

"సీతా ! ఏమిటీ, అన్యాయం ? బ్రతికి ఉండే వాణ్ణి రానేరాడని అంటున్నావే ? బావుందా ?'' అని కేకవేసింది పార్వతమ్మగారు.

"నావరకూ ఇకమీదట 'వారు' రారమ్మా'' అని అంటూ వంటగది వైపు వెళ్ళిపోయింది. పార్వతమ్మ దిగ్భ్రమతో అలాగే నుంచుని ఉండిపోయింది.

"అమ్మా, ఇవాళ ఏమి వండను ?'' కన్నీళ్ల చిహ్నమే లేదు సీత ముఖంలో.

"ఏదో వండండి. ఇవాళ మార్కెట్టుకుపోయి సామానులు పట్టుకువద్దామనుకున్నాను. కానీ వీలేలేదు.''

"నేను పోయి వస్తానమ్మా. సాయంత్రం మురళీను స్కూలునుంచి పిల్చుకొని రావచ్చు. సామానుల పట్టీ యివ్వు.''

పదకొండు గంటలకు "పోయి వస్తానమ్మా. నాలుగు గంటల్లోగా వచ్చేస్తా'' అని అంటూ పోతున్న సీతను చూసి గాఢంగా నిట్టూర్చింది పార్వతమ్మ.

సీత

17-వ పేజి తరువాయి

"ఒరే జయరాం, 'వాడు' అమెరికానుంచి ఎప్పుడు వస్తాడో తెలిసిందా ?''

"ఈ వారం వచ్చేలాగుంది. వాళ్ళ ఇంటివారు ముఖం యిచ్చి మాట్లాడడానికే యిష్టపడలేదు. మన సీత కథలు రచించేదీ, రేడియోలో పాడేది వాని చెవిన పడితే, వాని మనస్సు మారి వచ్చి పిల్చుకొనిపోతే సీత అదృష్టం.

"హుం .... దానికి మంచిరోజులు ఎప్పుడు వస్తాయో తల్లి నిట్టూర్చింది.

*   *   *

రిక్షాలోనుంచి మురళితో దిగింది సీత. 'సామాను లన్నీ లోనికి పట్టుకెళ్ళు' అని బండివానికి చెప్పి గుమ్మం తలుపు తట్టింది. లోపల జరుగుతున్న సంభాషణ ఆమె చెవిలో పడింది. సంభాషణ మధ్యలో వినవస్తున్న ఆ కంఠం .... ? ఆ కంఠాన్ని ఆమె విని ఐదు సంవత్సరాలు కాలేదా? ఆఖరుసారిగా ఆ కంఠం అన్న మాటలు "నీకూ, నాకూ ఎలాటి సంబంధమూ లేదు'' అనేవి విషపూరితమైన మాటలుకదా ? కాని, ఆమె హృదయంలో ఎలాంటి మార్పూ రాలేదు. ఆమె హృదయంలో, ఏదో ఒక మూలలో చీకటి అలుముకుందా ? ఆ చీకటి తొలగనే తొలగదా ?

తలుపు తెరుచుకుంది. "సీతా, నీ కష్టాలన్నీ నేటికి తీరిపోయినాయి సుమా. !అల్లుడు నిన్ను పిల్చుకొని పోవటానికి వచ్చేశాడు.'' అని అంటున్న తల్లిని లక్ష్యపెట్టకుండా, రిక్షావానికి చిల్లర డబ్బు అందించింది.

ఒకే ఒక క్షణం. కళ్ళు దించింది సీత.

"మురళీ, మీ నాన్నరా'' అన్నాడు రాము.

అమ్మను గట్టిగా కౌగలించుకున్నాడు మురళి. ఆ'ముద్దెట్టుకోకుండా' ఉండే నాన్నే వాడికి ఇష్టమా ?

సీత కళ్ళు తడిశాయి. ఐదు ఏళ్ళనాడు .... భర్త ఆస్పత్రిలో ఉండే సమయం, 'బోర్డింగ్' స్కూల్లో చదువుతున్న కొడుకు చనిపోయినాడు అన్న సంగతి విన్న స్నేహితురాలిని సమాధానపరచి, ఆమెను కొడుకు శవాన్ని తీసుకురమ్మని పంపి, ఒకే ఒక రాత్రి, ఆపదలో ఉన్న ఆమె భర్తకు కాస్త గంజినీళ్ళు పోసిన తనను 'వ్యభిచారిణి' అనే పట్టంతో నిందు చూలాలై ఉన్నా పుట్టింటితో విడిచిపెట్టి, ట్రెయినింగ్‌కని అమెరికా వెళ్ళిపోయిన అతని మూసుకపోయిన హృదయపు తలుపులు ఎలా తెరుచుకున్నాయి ?

"సీతా ! నిన్ను తీసుకుపోదామని వచ్చాను.''— అన్నాడు 'అతను'—నీలకంఠం.

"రాము, మురళిని లోనికి తీసుకెళ్ళరా'' అన్నాడు జయరాం.

రాము, మురళి, ఇద్దరూ లోనికి వెళ్ళిపోయారు.

సీత అతన్ని ధైర్యంగా చూసి "ఎందుకు ?'' అని అడిగింది.

"నీ యిల్లు అదేకదా ? నీ యింటికి రమ్మంటున్నాను !''


"ఆ యిల్లు నాది కాదని ఐదేళ్లనాడే తేలిపోయింది.''

"పాత కథలను కదల్చవద్దు, సీతా !''

జయరాం, పార్వతమ్మగారు లేవడానికి ఉపక్రమించారు. గుమ్మం తలుపు దగ్గిర నిల్చున్న సీత : "అమ్మా, అన్నయ్యా ఇద్దరూ కూర్చోండి. మీరు వినకుండా ఉండవలసిన రహస్యాలు వారితో మాట్లాడడానికి నాకు ఇష్టంలేదు.''

అతన్ని దీర్ఘంగా చూసి : "వాడు కుదరని నమ్మకం నేడు ఎలా కుదిరింది ?''

అతను సిగ్గుపడుతూ : "మన వివాహం విజ్ఞాన్ని నిరూపించింది, నేను నీకూ, నీవు నాకూ కావాలనే విజ్ఞాన్ని. ఐదు సంవత్సరాలువాలో మార్పుతెచ్చింది'' అన్నాడు.



సీత

ఆమె అమిత గంభీరంగా : "విరహం అంతగా నా మనస్సును మార్చలేదు."

"అలాగైతే .... ?" అన్నాడు అతడు.

"నేను ఇక్కడే ఉండడానికి నిశ్చయించుకున్నాను" గట్టిగా వచ్చింది జవాబు.

"ఏమిటి సీతా ఇది !"

"సీతా ! బాగా ఆలోచించి చెప్పవమ్మా!"

సీతకంఠం మాటాడనేలేదు.

"అన్నయ్యా, నేనూ ఆలోచించే చెపుతున్నాను. పాలలో ఒక బొట్టు మజ్జిగనీళ్ళు పడితే, అది పాలు కాదు. 'వారి' మనస్సులో సందేహం ఆనాడే ఉదయించింది. నేడు 'వీరు' వేరొకరన్నయ్యా ! ఇక్కడ నిల్చుండే వీరు 'మజ్జిగ నీళ్ళయినా తాగుతాను' అనేవారు .... " దుఃఖం కంఠాన్ని బంధించింది.

"సీతా నీమీదున్న ప్రేమే నన్ను సందేహపడడానికి చోటిచ్చింది."

"నాకూ మీమీద ప్రేమ ఉన్నది ! ఈ ఐదు సంవత్సరాల్లో మీరు 'మంచి' వారుగా ఉన్నారా అని నేను సందేహపడవచ్చుగదా ?"

"నీవు నన్ను నమ్మటంలేదా ?"

"ఐదు సంవత్సరాలు ఇద్దరం ఒకరుగా ఉన్నప్పుడు నన్ను మీరు నమ్మలేదు. ఐదు సంవత్సరాలూ ఒక ఉత్తరం కూడా లేకుండా ఉన్న నేను ఎలా నమ్మను ? నా మనస్సు విరిగిపోయింది. ఇక ఇద్దరం జీవితం సాగిస్తే కూడ, నేను మీ నడతను సందేహించవచ్చు. మీతో ఉండడానికి నాకు అర్హతలేదు. నేను ఒక సాధారణమైన స్త్రీని" అని లేచింది సీత.

దిగ్భ్రమచెందారు ముగ్గురూ.

తన గదివేపు నడిచింది సీత.

మురళి రాముతో "మామా, నాన్న దగ్గరకు పోదాం" అని అన్నాడు.

రాము "పోరా, అమ్మ నాన్న వద్దని చెప్పేసిందిరా"

తల్లి దగ్గిర చేరుకున్న మురళి "అమ్మా, ఆయన నాన్నకాదా ?"

"లేదురా, రాజా. ఇదుగో మీ నాన్న" అని అంటూ అతని ఫోటో చూపెట్టింది, వెక్కి వెక్కి ఏడుస్తూ.

"అమ్మా, నాకు నాన్న వద్దమ్మా, నాకు నువ్వే కావాలి."

కొడుకును గాఢంగా కౌగలించుకొంది. ఆమె హృదయం అంటున్నది— 'ఈ చిన్నారి హస్తాలు రేపు బలవంతమైన హస్తాలుకాబోతున్నాయి, నన్ను రక్షించబోతున్నాయి.'

సూర్యుడు అస్తమిస్తే ప్రపంచమే అస్తమిస్తుందా ? రాత్రి చల్లని చందమామ లేదా ? చల్లని గాలి ఆమెను పులకరింపజేసింది. అది రాబోయే వసంతానికి చిహ్నం.

సీతను కాపాడబోతున్న చిన్న హస్తాలు ఆమె కన్నీటిని తుడిచాయి. ఆ చిన్న పెదవులు ఆమె చెక్కిళ్ళను ముద్దెట్టుకున్నాయి. ఇంకా పొద్దు గూకేందుకు చాలాసేపు ఉన్నది. అయితే ఏమి ? సీత ఇంకా ముందు రాబోయే రోజు కోసం ఎదురుచూస్తూ ఉండిపోగలదు. ★



కాలంతీరిన కసుగందుతో కాకలుతీరిన రాజకీయ వేత్త.

చిత్రసమీక్ష

అరుదైనదీ కళలకే బిరుదైనదీ 'మహామంత్రి తిమ్మరుసు'

అందమైన బొమ్మకనిపించినా కొమ్మకన్పించినా ఒకదాని కొకటి మార్చి పోల్చుకొని ఆనందిస్తాం కమ్మని పాటేదైనా—మనలోమెదిలేది, మనస్సు కదిలించేది — విన్పిస్తే కదిలేవాళ్ళం కూడా నిలబడి పోతాం వీటన్నిటిని అందంగా మాటల్లో కూర్చిపెడ్తే ఆ కావ్యాన్ని వాటివాటి రూపాలను ఊహించుకుంటూ మనని మనమే మరచిపోతాం. మరి మన ఊహలకు రూపాలువిచ్చి పై సొంపులు సమకూర్చుకున్న ఓ చిత్రకావ్యాన్నిచూచినా అంతేగా? అంతపటిమతోను, అన్నిహంగులతోను, తయారైన గౌతమీ ప్రొడక్షన్స్‌వారి కళాత్మక చారిత్రక చిత్రం "మహామంత్రి తిమ్మరసు"

విద్యానగర సామ్రాజ్య సర్వశిరః ప్రధాని తిమ్మరసు (గుమ్మడి) అండదండల్లో వర్ధిల్లు తున్న కృష్ణరాయలు (యన్ టి రామారావు) నాట్యకళా విశారద చిన్నాదేవి (విజయలక్ష్మి)ని, వివాహం చేసుకుంటాడు మహామంత్రి తంత్రం కారణంగా శ్రీ రంగపట్టణాధిపతి వీరశ్యామరాయలు (ఎ వి సుబ్బారావు జూనియర్) కుమార్తె తిరుమలదేవి (యస్ వరలక్ష్మి)ని పట్టమహిషిగాను స్వీకరిస్తాడు కృష్ణరాయలు తనను దాసీపుత్రుడని గేలిచేసిన కటకాధిపతి ప్రతాపరుద్ర గజపతి (ముక్కామల)పై దండెత్తి తిమ్మరసు మంత్రాంగం సహాయంతో గజపతి కుమారుడు వీరభద్రగజపతిని (ప్రభాకరరెడ్డి) బంధించి, గజపతి సహాయులు పదునార్గురు పాత్రులను చంపించి గజపతిని సంధికొడంబడ చేస్తాడు తన గుణగణాల విని, రూపురేఖలను దర్శించి వరించిన అన్నపూర్ణ (దేవిక)ను తనకిచ్చి వివాహం చేయుట సంధిషరతుగా రాయలు విర్ణయించటంతో గజపతి విధిలేక అన్నపూర్ణకు రాయలతో వివాహంజరిపి, రాయలపై కసితీర్చుకునేందుకు అన్నపూర్ణనే నియోగిస్తాడు కన్నతండ్రికన్న కాంతుడే భగవంతుడని నమ్మిన అన్నపూర్ణ ఆత్మహత్యకు పూనుకోగా రాయలు వారించి విద్యానగరం తీసుకు వెడ్తాడు.

అరనిసగ సెగలు రేపగా రాయలపై కసితీర్చు కునేందుకు గజపతి సోదరుడు హంవీరుడు (లింగమూర్తి) విద్యానగరంచేరి గోముఖ వ్యాఘ్రంగా, తేనెపూసినకత్తిగా, రాయలు అప్పాజీల మధ్య కలతలురేపి అన్నపూర్ణా — రాయల కుమారుడు తిరుమల రాయలు (మాస్టరుబాబు)కు విష ప్రయోగంచేసి ఆనేరం అప్పాజీపై తోస్తాడు. అనుమానాంధకారం కన్నులు గప్పగా రాయలు అప్పాజీని అనుమానించి, అవమానించి మహామంత్రి కన్నులు కాల్పింపవలసిందిగా అజ్ఞాపిస్తాడు శిక్షా నంతరం నిజం బయటపడి దోషుల నెరిగిన రాయలు అప్పాజీని క్షమార్పణ వేడుకోవటంతో చిత్రం సమాప్తమవుతుంది

చిత్రంలో ఒక్కొక్కమాట, ఒక్కొక్క పాట రసామృతభరితకే రాచబాట పాటలకు బాటయ్యె, బాసెన్నె పెండ్యాల సంగీతం, శ్రవణసుఖదమై విన్పించింది రసగుళికల్లాంటి పాటల్లో రసికులు మెచ్చేవి, ప్రజలకు నచ్చేవి చాలా ఉన్నా నోటికొచ్చే మాత్రం ఏ ఒకటి రెండో

ఒకరి కొకరు పోటీగా, ఇంకొకర్ని మించే టట్లుగా నటించిన నటీనటుల్లో ఎవరిని చూపడం? రాయలను కన్న కొడుకుకన్న మిన్నగా చూసుకున్న అప్పాజీకి ప్రశంసనీయంగా రూపు దిద్దుకున్న గుమ్మడిని మెచ్చుకోకుండా ఊరుకోలేం, కక్ష, కావరం గూడుకట్టిన వ్యక్తి, తడిగుడ్డలతో గొంతు కోసేవ్యక్తి హంవీరుడుగా లింగమూర్తి నటన మెచ్చుకోదగ్గది మహారాజుగా రామారావు సర్వతోముఖంగా ప్రతిభ కనపరిచారు. పుత్ర వియోగ ఘట్టం మంచి కథాంతం వరకు పలికిన ప్రతి మాట, పరనరాల్లో అంతరంగంలో నిగూఢమై ఉన్న వేదో బాధకు ఓ ప్రతిధ్వని కాలం తీరిన కసిగందు కుమారరాయలుగా మాస్టర్ బాబు తెరమీద కన్పించినంతసేపు ఆ పాత్రకు హంవీరుని చేతిలో జరిగే అన్యాయానికి కంటతడి పెట్టిస్తాడు. పాత్రపోషణంలో తాము 'అబలలం' కామని దేవిక, యస్వరలక్ష్మి, విజయలక్ష్మి నిరూపించుకున్నారు.

రేలంగి, ధూళిపాళ, జూ. ఎ వి సుబ్బారావు, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, ముక్కామల, రాజశ్రీ, శోభన్‌బాబు యథోచితంగా నటించారు ఈ చిత్రంతో శ్రీ కమలాకర కామేశ్వరరావు మంచిచిత్రం దర్శకుడుగా తిరిగి గౌరవం సంపాదించుకొంటారు.

రాజరికపు రాజసంలో ఉన్నా మన చుట్టు తిరిగేది, మనలో మెదిలే కథకు మనను కదలించే సత్కావ్య గౌరవం కల్పించిన సంగీత సాహిత్యాలు, శిల్ప సౌందర్యానికి సొంపులుదిద్దిన గోళలే, అన్నయ్యల కళాతృష్ణ మిళితంచేసి పుండరీకాక్షయ్యగారు బ్రహ్మంగార్లు ప్రశంసనీయమైన కృషితో గౌతమీ పక్షాన నిర్మించిన ఈ భారి కాన్వ్యాస్ చిత్రం తెలుగు చిత్రాల అరుదైనది, కళలకే బిరుదైనది ★

— నాగరాజ్.

చిత్రభేదము

15-వ పేజీ తరువాయి

"నావంటి అసిస్టెంటు డైరెక్టరు ఒకడుండే వాడు— నాలాగే జీనియస్, అదే పేరాలాగే, నాలాగే ననుకుందాం. ఆ జీనియస్‌ని ఒకనిర్మాత గుర్తించి చిత్రం డైరెక్టు చేయించాడు. కాని, అతనిఅదృష్టం బాగులేదు. ఆచిత్రం పోలేదు. చిత్రంమాత్రం వేరొత అన్నారు. రెండుపాత్రలంతో, అర్ధసెట్టుమీద ఆరుమ్ముప్పావు రోజుల్లో తీసినచిత్రం అది! చిత్రంలో చాలాచోట్ల మాటలుండవు. అంతా సింబాలిక్‌గా వుంటుంది. ఇటువంటి మహత్తర చిత్రం ఎవరికీ అర్ధంకాలేదు. కానీ రాబడి రాలేదు. రెండోరోజే తీసేశారు కొన్నిఊళ్లల్లో. ఈ ఘోరవార్త విని, నిర్మాత ఆ ఉత్తరం చదువుతూనే గుండె ఆగి పోయి మరణించాడు! జీనియస్, జనసంచారంలేని చోట్లల్లో ముప్పయ్యైన మూడువారాలూ కాలం గడిపి, నాల్గయిదైన నాలుగోవారంతో జనంలో కాలుపెట్టాడు. అందరూ జీనియస్ జీనియస్ అన్నారు. 'యస్ యస్' అన్నాడతను. ఐతే ఏనిర్మాతా మళ్లీ అతనికి దర్శకత్వపు చాన్సు ఇవ్వ లేదు. ఏంచేస్తాడు? నాలుగేళ్లు అట్లాగే గడి పాడు. 'జీనియస్'లుగా పుట్టడం తప్పు అనుకున్నాడు. అతని అవస్థ చాలాదూరం వెళ్లింది. ఎవరూ దర్శ కత్వానికి పిలవరు—తాను తిరిగి సహాయదర్శ కునిగా వెళ్లాడూ! ఈ కాన్‌ఫ్లిక్ట్‌తో కొట్టుమి ట్టాడి, ఆఖరుకు అట్లా అనుకున్నాడు: "ఆహా నాడు సహాయదర్శకునిగా వున్నా బాగుండేదిగదా! జీవితం వెళ్లేది. ఇవాళ గౌరవం అడ్డొస్తున్నది. ఒకసారి దర్శకుడినై మళ్లీ 'సహాయ'గా ఏముఖం పెట్టుకుని చెయ్యను? ఏముఖం పెట్టుకుని చెయ్యను? ఎన్నాళ్లు నాకీ కష్టాలు? ఎన్నాళ్లు నాకీ కష్టాలు?" అని రెండేసిసార్లు తలపోసి తలపోసి, చివ రకు గత్యంతరంలేక, సినిమాపొలం విడిచిపెట్టేసి, స్వంతఊరెళ్లి పొలం దున్నుకోసాగాడు! విన్నారా! అందువల్ల వెనకాల బాగా మద్దత్తు వుంటేనే గాని దర్శకుడు కాకూడదు. ఒకవేళ ప్రథమ చిత్రం హిట్టయితే ఫర్వాలేదు. మట్టిఅయితే? ఎవరన్నా మళ్లీ పెట్టుకోగలిగేవాళ్లు వుండాలి. ఈ పరిశ్రమలో అటువంటివాళ్లు ఎక్కడా వుం డరు" అన్నాడు సహాయదర్శకుడు.

"అయితే చూడు. నేనే డైరెక్షన్ చేస్తున్నాను" అన్నాడు నిర్మాత. స. ద. అరనిముషంపాటు నిర్మాతకేసే చూశాడు. కాని నిర్మాత డైరెక్షన్ చెయ్యలేదు.

"నన్నేం చెయ్యమంటారు?" అనడిగాడు స. ద.

"అసిస్టెంటు డైరెక్షను చెయ్యి"

"కాదు, ఇప్పుడు?"

"ఆ స్క్రిప్టు అంతా వేరేగా రాయి. అదంతా ఆ పాత రచయిత చేతిరాతలో ఉంది! అదంటే నాకు వళ్లు మంట!" అని నిర్మాత కారెక్కాడు. అసిస్టెంటు డైరెక్టరు ఉద్యోగంలో ప్రప్రథమ డ్యూటీ—కాపీ చెయ్యటం! అపనే చెయ్యసాగాడు స. ద.

సర్వజ్ఞాని డైరెక్షను అర్థం కావటంలేదు. ఏవేవో టెక్నిక్‌లన్నీ పెట్టాడు. హీరో ఒక దృశ్యంలో కోపంగా వెళ్లిపోతూ, టేబుల్‌మీద ఉన్న ఫానును తిప్పేసి వెళ్లిపోయాడు. అయిదు నిమిషాలపాటు ఆ ఫాను షాటు కనిపిస్తుంది! ఎందుకో! అట్లాగే, చెట్టుమీంచి గంటల తరబడి ఆకులన్నీ రాలిపోతూ ఉంటాయి. విలన్ హారే సిన సిగరెట్ పూర్తిగా కాలినదాకా కనిపిస్తుంది. ఇట్లాగే చాలా ఉన్నాయి. ఇవన్నీ ఎందుకంటే 'డైరక్షను'' అన్నాడు, 'సింబాలిజమ్' అన్నాడు, 'శాంతారామ్, సత్యజిత్, చాప్లిన్, హిచ్‌కాక్' అన్నాడు. చిత్రం రిలీజయింది.

ఆయన స్క్రిప్టు ఆయనకే అర్థంకాలేదు, డైరక్షను మాత్రం ప్రజలకు అర్థంకాదుట! కాకూడదనే ఆయన ఊహాట కూడాను. కామెరా మాన్ 'ఈ చిత్రంలో ఒక్క షాటయినా నేను తీస్తే ఒట్టు!' అన్నాడు. చిత్రం దివ్యంగా ఏక్ దినోత్సవం చేసుకుని, కంచికి వెళ్లిపోయింది. నిర్మాత ఇంటికి వెళ్లిపోయాడు. వింటిరా—సర్వజ్ఞుడనని గర్వించిన యీ నిర్మాత తుద కేమైనాడో! అంచేత, గురూగారూ, మీరూ, మీరూ—ఈ ఫీల్డులో 'సర్వజ్ఞత' పనికిరాదు—సర్వజ్ఞుడనని అనుకోవటం అంతకన్నా అపాయం!'' అని పూర్తిచేశాడు ఫలానా.

''అది సరేగాని, పిన్నోడా—ఎవుడయ్యా మాటి మాటికీ సత్యజిత్‌రాయి అంటావుంటివి!''

''సత్యజిత్‌రాయ్—గురూగారూ. విదేశాలలో కూడా భారత చిత్రాలను ప్రదర్శించి, వారి చిత్రాలకన్న వాని చిత్రాలు మేటి యని నిరూపించిన ఏకైక దర్శక నిర్మాత— వంగ వ్యక్తి. అన్నట్టు గురూజీ — ఏ తోటదగ్గరయినా బావ గాని, వంగతోట దగ్గర మాత్రం బావ కాదు. వాళ్ళ తోటలు అంత గొప్పవి.

''ఏడిసినట్టుంది'' అన్నాడు రచయిత.

''ఏది—వంగతోటా ?'' అన్నాడు ఫలానా.

ఎవరూ నవ్వలేదు.

''విన్నారా గురూగారూ— సత్యజిత్‌రాయీ, బిమల్‌రాయీ గొప్పాతిగొప్ప దర్శకులు.''

''హతవిధీ'' అన్నాడు రచయిత, చెవులు మూసుకుంటూ.

''మీరు రాసే స్క్రిప్టు కన్నా నయంకాదా— మీ పాటలలోని మాటలకన్న గొప్పకాదా ?'' అని అడిగాడు ఫలానా.

''సర్లేరా—ఎవరెవ రన్నావూ ఆళ్ళ ?'' అన్నాడు నిర్మాత.

''అబ్బ చెప్పినప్పుడు వినరుగదా—సత్యజిత్ రాయీ, బిమల్‌రాయీ''

''మరి బీనారాయి ?'' అని అడిగాడు నిర్మాత.

''అమ్మ గురూ—మీకు తెలిసిందే! బీనారాయి ఆడది కాబట్టి, హీరోయిన్ వేషాలు వేసుకుంటోంది. స్త్రీ, గురూగారూ.''

''అదేందిరా—ఆళ్ళూ రాళ్ళే, ఈమే రాయే గదా, ఆడదెట్టాఁరా ?''

''ఆఁ—అక్కడే ఉంది గురూ! ఇది చిత్రభేదం గురూ, చిత్రభేదం! చూశారా—చిన్న పేరులోనే ఎంత భేదం ఉందో!'' అన్నాడు ఫలానా లేస్తూ.

''ఎక్కడికోయ్ ?'' అనడిగాను నేను.

''వస్తా. మా ఫ్రెండొకడికి నేను నాలుగు మీల్సు టిక్కెట్లు బాకీ. వాడు కనిపిస్తే మరోటి కూడా తీసుకుంటే, అక్కడికి ఐదూ బాకీ ఉంటాను. వీలు చూసుకుని ఐదూ ఒక్కసారే తీర్చ వచ్చును. వస్తా—'' అని వెళ్లిపోయాడు ఫలానా.

నిర్మాత ఘొల్లున నవ్వి ''అసాధ్యుడు'' అన్నాడు.

''ఐతే నేనూ వస్తానండీ. కథ కాస్త మార్చి, 'రుచి' కోసం రెండు సీన్లు కూడా రాసి రేపు తీసుకొస్తాను. ఈలోపల మీరుకూడా ఆలోచించండి'' అని రచయిత కూడా వెళ్లిపోయాడు. నేనూ లేవబోతే, ''నువ్వుండయ్యా — ఇక్కడే తిందువులే. ఈలోపల మనం కత కడదాం'' అన్నాడు నిర్మాత. ఇష్టంలేకపోయినా 'ఊఁ' అనవలసి వచ్చింది!

''ఆ మర్నాడు సలహా, రచయితా వచ్చారు. ఫలానా ఇక్కడే ఉన్నాడు. మేం ముగ్గురం వాళ్ళ కోసం చూస్తూవుండగా, వాళ్ళొచ్చారు. వస్తూనే సలహా— ''అసలు ఇండస్ట్రీ మారాలి బ్రదర్. లేక పోతే ఏముంది—ఈ కాకమ్మ కథలతో చస్తున్నాం. కాకపోతే సోషలైతే ప్రేమలూ, త్యాగాలూ, మిల్లులూ, కూలీలూ, స్త్రయికులూనూ! ఇవేనా నేటి మన సమస్యలు? అసలు ఇంకా ఎన్ని లేవు? విద్య, బర్తుకంట్రోలు, రాఫిల్సు ట్రబులు, స్పోర్సు ట్రబులు, నిరుద్యోగాలు—చెప్పాలంటే లక్ష ఉన్నై. బట్ నోబడీ డేర్సటు—'' అంటూ వచ్చి కూచున్నాడు.

''సలహాలోడు ఏదో ఆలోచిస్తానే ఉంటాడు. మా గట్టోడు!'' అని మెచ్చుకున్నాడు నిర్మాత.

''ఆలోచన కాదు బ్రదర్. మతే పోతూ ఉంటుంది యాక్చువల్‌గా ఒక్కో సమయంలో. అసలు మనం చేస్తున్న దేమిటి—ఎందుకీ ఇండస్ట్రీ డిజనరేట్ ఐపోతోంది ? మన పిక్చర్సేమిటి— మనం ఏమిటి—ఇదంతా ఆలోచిస్తూవుంటే ఏ దండకారణ్యానికో పోయి తపస్సు చేసుకోవటం బెటరనిపిస్తుంది!''

''నువ్వు తపస్సు ఏంచేస్తావు లేవయ్యా— రెండ్రోజుల్లో ఇంటికి రాకపోయినా ?'' అన్నాడు నిర్మాత నవ్వుతూ.

''అయ్యా, రాసింది చదువుతాను. వింటారా ?'' అన్నాడు వినయంగా రచయిత.

''కానీ గానీ! ఈటికేముంది ఎప్పుడూ వుప్పయ్యే. నువ్వు కతగానీ''

రాసిందేదో రచయిత చదివి, రెండు సీన్లలోని సంభాషణలూ చదివాడు.

''బరూ లేదే'' అన్నాడు నిర్మాత.

''సంభాషణల్లో జిగి లేదు, పొందు యొక మాదిరిగా నున్నది'' అన్నాడు ఫలానా.

''మొత్తం కథ ఫైనలైజ్ ఐతే, డైలాగ్సు చూడవచ్చునేమో!'' అన్నాను నేను.

''చూసుకోవచ్చును దానికేంగానీండి — బట్, వేరీజ్ ది నావెల్టీ? అంతా ఓల్డు—ఓల్డ్ ....'' అన్నాడు సలహా.

(సశేషం)

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

చదవండి చదివించండి

చక్కని సాహిత్య పరిచయమునకు
మా స్వంత ప్రచురణలు

1.	నారాయణభట్టు — డా. నోరి నరసింహశాస్త్రి	7-50
2.	రాగరంజిత—వింజమూరి లక్ష్మి	1-75
3	పరాధీన — రాఘవ	2-00
4.	రాజేంద్రప్రసాద్ ఉపన్యాసములు — 1952–56	5-00
5.	మహర్షి టాగూర్ — కోట వేంకటేశ్వరశాస్త్రి	0-87
6.	శాస్త్రవేత్తలు — కప్పగంతుల	3-50
7.	మన పుణ్యక్షేత్రములు—శిష్ట్లా	6-00

పై పుస్తకములన్నియు ఒకే పర్యాయము ఆర్డరిచ్చువారికి 10% కమీషన్. పోస్టేజి ఉచితము. నేడే వ్రాయండి.
వాహినీ పబ్లిషింగు హౌస్,
గవర్నరు పేట, విజయవాడ-2.





ASP/LIC 87/TEL

సుశిక్షిత నటకుడు....

13-వ పేజీ తిరువాయి

1961 లో ఒక సంఘటన జరిగింది ఈ సంఘటనకూడా అతని జీవితంలో ఒక మరుపురాని సంఘటన ఏమిటంటే—విశాఖపట్నంలో కల్చరల్ అసోసియేషన్‌వారు కొన్ని నాటకాలు ప్రదర్శింపజేశారు అందులో ఒకటి 'ఉద్యోగ విజయాలు' నాటకం. ఐనా 'మయసభ' నుంచే నాటకం ప్రారంభమైంది 'మయసభ' లోని దుర్యోధనుడు అద్వితీయంగా నటించి, ప్రేక్షకులను విస్మయులను చేశాడు! అనాటి ప్రదర్శనకు మన 'గుమ్మడి' అధ్యక్షులు.

ఆ సభవారు ఆనాడు గుమ్మడి వెంకటేశ్వర రావుకు ఒక సరస్వతి విగ్రహాన్ని బహూకరించారు.



"మహామంత్రి తిమ్మరుసు"లో పెద్దనగా.

ప్రదర్శనానంతరం, గుమ్మడి ధూళిపాళను మెచ్చుకుంటూ "ఆ నటు డెవరో నేను ఎరగను వారు వయస్సులో నా కంటె పెద్దవారో చిన్నవారో కూడా నాకు తెలియదు కాని, నాకు సభవారు ఇచ్చిన బహుమతిని, దుర్యోధన పాత్రధారికి బహూకరిస్తున్నాను" అని, ఆ విగ్రహాన్ని గుమ్మడి, ధూళిపాళకు బహూకరించారు గుమ్మడివంటి మహానటుడు, ఇంతటి గౌరవాన్ని తనకు కలిగించినందుకు ధూళిపాళ ఉప్పొంగిపోయాడు వారిద్దరికీ అదే ప్రథమ పరిచయం

ఎవరికయినా, చిత్రం పూర్తయి విడుదలయిన తర్వాతనే పేరు వస్తుంది కాని, 'భీష్మ' చిత్రం షూటింగులో ఉండగానే ధూళిపాళకు కబురొచ్చింది అట్లాగే, అతను దర్శకుడు రామినీడు చెవిలో పడ్డాడు. 'కలిమిలేములు' చిత్రంలో 'విలన్ నరసయ్య' పాత్రధారణకు ఈ 'పేరే' కారణమైంది.

"నేను సాంఘిక నాటకాల్లో పాల్గొనలేదు సాంఘిక చిత్రాల్లో అసలు లేదు. అటువంటిది రామినీడుగారు, నాకు సాంఘిక చిత్రంలో పెద్ద పాత్రను ఇచ్చారంటే నాకు చాలా ఆశ్చర్యమూ ఆనందమూ కలిగాయి నన్ను ప్రప్రథమంగా పరిచయంచేసిన సుబ్బారావుగారికీ, సాంఘిక చిత్రానికి నేను పనికిరాగలననే నమ్మకాన్ని వారు కలిగి ఉండి, నాకూ కలిగించిన రామినీడు గారికీ నే నెంతైనా ఋణపడి ఉన్నాను" అన్నాడు ధూళిపాళ.

ధూళిపాళ ఇటీవల విడుదలైన 'మహామంత్రి తిమ్మరుసు' లో పెద్దన పాత్ర ధరించాడు. ప్రస్తుతం అతను 'శ్రీ కృష్ణార్జున యుద్ధం' లో గయుడుగానూ, 'అవకాశ' లో వశిష్ఠుడు గానూ, 'మదనకామరాజు కథ' లో రాజగురువుగానూ నటిస్తున్నాడు.

"భీష్మ జరుగుతున్న రోజుల్లోనే 'గయోపాఖ్యానం' నాటకం ప్రదర్శించాము ఇందులో నేను గయునిపాత్ర ధరించాను. ఆ మూలకంగా నాకు కె. వి రెడ్డిగారి చిత్రంలో గయునిపాత్ర లభించింది" అన్నా డాయన కె వి కి కృతజ్ఞతలు తెలుపుతూ

"రంగస్థలంమీద రాగాలు తీసి, పెద్ద శృతిలో పద్యాలు చదవటానికీ, సినిమాలో పాడటానికీ చాలా తేడా ఉన్నది అక్కడ మాకు హార్మోనియం మాత్రమే ఉంటుంది వందలాది ప్రేక్షకులకు పద్యాలు వినిపించాలంటే, ఎక్కువ శృతిలో గట్టిగా చదవాలి సినిమాలో అట్లా కాదు ఇక్కడ ఎక్కువ వాయిద్యాలుంటాయి, తక్కువ శృతిలో శ్రావ్యంగా పాడాలి ఈ పద్ధతికి నేను అలవాటు పడాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది పైగా బాగా సాధన చేస్తూ ఉండాలి అందుకని నేను, సినిమాలలో పాడటంలేదు" అన్నాడు 'దుర్యోధన ధూళిపాళ'

మంచి భాషాజ్ఞానమూ, స్ఫుటమైన ఉచ్చారణా, విపరీతమైన నాటకానుభవమూ, సునిశితమైన భావప్రకటనా ఉన్నవారు ఎంత చప్పున పైకి రాగలరో, ధూళిపాళ 'సినిమా జీవితం' చెబుతుంది విభిన్నపాత్రలను నటించాలని, నాటక కళకు సేవ చెయ్యాలని అతని ఆశయాలు!

* * *

ధూళిపాళ సీతారామశాస్త్రి 24—9—22న, గురజాల తాలూకా, దాచేపల్లిలో జన్మించాడు ఆయన తలిదండ్రులు అక్కడే ఉండి, వ్యవసాయం చూసుకుంటున్నారు గుంటూరులో స్వంత ఇల్లూ, భూములూ ఉన్నాయి అతనికి ఒక అమ్మాయీ, ఇద్దరు అబ్బాయిలూ సంతానం పెద్ద అమ్మాయికి వివాహం జరిగింది, అబ్బాయిలిద్దరూ చదువుకుంటున్నారు — సుకుమార్

మనమూ-మన దేహస్థితి

12వ పేజీ తరువాయి

అధికంగా ఉంటే వాంతి అవుతుంది. దగ్గినప్పుడు ఉదరవితానము (డయాఫ్రమ్) వేగంగా పైకీ క్రిందికి పోయి కడుపును తంతుంది. అప్పుడు కడుపు ఇరిటేట్ అయి వాంతి అవుతుంది. కఫాన్ని బయటికి పంపే మందులను ఎక్కువ మోతాదులలో వాడినప్పుడూ, ఎక్కువరోజులు వాడినప్పుడూ, వాంతికరములుగా పనిచేస్తవి. ఇపికాక్ (Ipecac) వల్లమందుతో తయారయిన మందులు, మార్ఫియా పితిడిన్ మొదలైనవి) క్వినిన్‌తో తయారయిన మందులూ, చాలా చేదుగా, చాలా ఘాటయిన వాసనతో ఉన్న మందులూ, వాంతికరములయిన మందులూ(Emetics) వాంతిని కలిగిస్తవి. వాంతిని పాశ్చాత్య వైద్యపరిభాషలో 'ఎమెసిస్' (Emesis) అంటారు. వాంతిని కలిగించే మందులను 'ఎమెటిక్సు' (Emeitics) అంటారు.

శరీరంలో జరిగే ప్రతి పనినీ ఒక నరకేంద్రము (Nerve Centre) శాసిస్తూ ఉంటుంది. ఇటువంటి నరకేంద్రములు కేంద్ర నరాశయంలో, ముఖ్యంగా మెదడులో అధికంగా ఉంటవి. ఇందులో వాంతికి సంబంధించిన కేంద్రము, మెడుల్లా ఆబ్లాంగేటా (Medulla Oblongata) అనే మెదడు భాగములో ఉన్నది. ఈ కేంద్రము కొన్ని రోగములలో ఇరిటేట్ అవుతుంది. అల్లాగే "ఎమెటిక్సు" అనే ఔషధ విశేషములవల్లా ఇది ఉద్రిక్తమవుతుంది. అప్పుడు జఠరాశయంలో రోగం లేకపోయినా వాంతి ఏర్పడుతుంది. కొన్ని మందులు ఈ వాంతికేంద్రమును మందీకరిస్తవి (Depress) అప్పుడు రోగకారణము అల్లాగే ఉన్నా వాంతి నిలిచిపోతుంది. ఇటువంటి వాంత్యుపశమనకములు చాలా ఉన్నవి. లార్గాక్టిల్ (Largactil) ఏవామైన్ (Aomine) సిక్విల్ (Sequil) యిటువంటివి. ఇవన్నీ కంపెనీ పేర్లు.

(4) <u>వికారం :</u> వాంతి రావడానికి ముందు విధిగా వికారం ఏర్పడుతుంది. వికారంగా ఉన్నప్పుడల్లా వాంతి రాకపోవచ్చును. కాని వికారం లేకుండా వాంతిరాదు. వాంతి కాంగానే సాధారణంగా వికారం నిలిచిపోతుంది.

వికారం కేవలం జఠరాశయానికి సంబంధించిన లక్షణమే. అయినా, శరీరంలో అస్వస్థత (Malaise), చెమటపోయడం, మూర్ఛవచ్చినట్లుగా ఉండడం, వికారంవల్ల ఏర్పడవచ్చును. విపరీతంగా తలనొప్పి ఏర్పడే వ్యాధు లన్నింటిలోనూ అంతో ఇంతో వికారం ఉంటుంది. పార్శ్వపు తలనొప్పితో బాధపడేవారిలో వికారం విడవని బాధగా ఉంటుంది. చెవిలోపల కండరముల సహకార సమన్వయములకు (Coordination) సంబంధించిన యంత్రము ఉన్నది. అది వ్యాధిగ్రస్తమైనప్పుడు, వికారం ఏర్పడుతుంది. సముద్రప్రయాణం చేసినప్పుడూ ఎలక్ట్రిక్ లిఫ్టులోనూ, విమానంలోనూ వెళ్ళినప్పుడూ కొందరికి వికారం ఏర్పడుతుంది. కొందరిలో కారు, రైలు, బండి ప్రయాణములూ, ఊయెల ఊగడమూ కూడా వికారమును కలిగించవచ్చును. గేస్ట్రయిటిస్ తీవ్ర, దీర్ఘస్థితుల లోనూ పిత్తాశయము (Gall blader) ఇన్‌ఫ్లేం అయినప్పుడు, కడుపులో కేన్సరు ఏర్పడు తున్నప్పుడూ, ఒక్కొక్కప్పుడు క్షయరోగపు ప్రథమ దశలోనూ, గర్భకాలపు ప్రారంభదశలోనూ వికారం ప్రథమలక్షణాల్లో ఒకటిగా ఉంటుంది.

ప్రోటీనులు జీర్ణంకాగా తయారయిన 'యూరియా' (Urea) అనే పదార్థము మూత్రం ద్వారా బయటికి పోతుంది. మూత్రోత్పత్తికి గాని మూత్రగతికి కాని ఆటంకం ఏర్పడే వ్యాధులలో ఈ యూరియా రక్తంలో పేరుకుని "యురీమియా" అనే వ్యాధి ఏర్పడుతుంది. అప్పుడు ఏంచేసినా తగ్గని వికారం ఏర్పడుతుంది.

వికారం అధికమైనప్పుడు నోటిలో నీరు అధికంగా ఊరుతూ ఉంటుంది. అపస్మారం, జాగుప్స, ఆందోళన, నిరుత్సాహం, తీవ్రమయిన ఆశాభంగం వల్ల కలిగే మానసిక మాంద్యం (Mental Depression) వికారమును కలిగింపగలవి.

వికారం తాత్కాలికంగా ఏర్పడవచ్చును. లేక అది దీర్ఘమైన బాధగానూ ఉండవచ్చును. కొవ్వులు అధికంగా ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు వికారం ఏర్పడి, అది జీర్ణమైనతరవాతనో, వాంతి అయి పోయినప్పుడో వికారం తగ్గవచ్చును. ఒక్కొక్కప్పుడు ఈ వికారం అకారణంగా అర్ధరాత్రి ఏర్పడి నిద్రాభంగం కలిగించవచ్చును. మనస్సు ఉపస్మృతిలో (Sub-concious) ఏర్పడే మార్పులవల్ల ఇల్లా జరుగుతుంది. మధుమేహం దీర్ఘకాలంగా ఉన్నప్పుడు శర్కరాద్రవ్యములు శరీరంలో పూర్తిగా మారక కీటోనులు (Keytones) అనే పదార్థములుగా రూపొందుతవి. అవి రక్తంలో పేరుకున్నప్పుడు, రక్తంలో ఆమ్లగుణం ఏర్పడుతుంది. ఆరోగ్యస్థితిలో రక్తం రసాయనికంగా క్షారగుణం కలది (Alkaline). రక్తంలో ఆమ్లగుణం ఏర్పడగానే వాంతి ఏర్పడుతుంది. ఏది తిన్నా ఇమడదు. నిరాహార స్థితి, నిర్జల స్థితి (Dehydration) చివరకు అపస్మారమూ ఏర్పడుతవి. ఆ స్థితిని "ఏసిడోసిస్" (Acidosis) అంటారు. మధుమేహంతో బాధపడేవారిలో వాంతి ఏర్పడగానే తగిన చికిత్స తీసుకుంటే ప్రాణాపాయకరమైన "ఏసిడోసిస్" రాకుండా తప్పించుకోవచ్చును.

వికారంతో జీర్ణకోశంలో తరంగచలనం తగ్గిపోతుంది. కండరముల సంకోచ శక్తి తగ్గిపోతుంది. జఠరరసంలో "హైడ్రో క్లోరిక్ ఏసిడ్", "ఎంజయిము" లూ తగ్గిపోతవి. హృద్గమనవేగాధిక్యత (Tachy Cardia) ఏర్పడి తరవాత మందగించడం (Brady Cardia) జరుగుతుంది.

ఆహారగతికి ఆటంకం కలిగించే పరిస్థితులన్నింటిలోనూ వికారమూ తరవాత వాంతీ తప్పకుండా ఏర్పడుతవి. (సశేషం)

విశాల నేత్రాలు

8-వ పేజీ తిరువాయి

విశాలనేత్రాలదే పనిగా పెదవుల కద్దుకొన్నాడు. ఆ తమకంలో పడి తమ ఇద్దరి ఉనికి బయట పడిపోగలదన్న మాటే తలపెట్టలేదు.

అంతలోనే హేమసుందరి కెక్కడో మావా యగా అడుగుల సవ్వడి వినిపించింది. ఉలిక్కిపడి 'వెళ్లిపొండి! వెళ్లిపొండి!' అని నెమ్మదిగా రంగ నాయకుని చెవిలో ఊదింది! సునిశితదృష్టితో అతడు తిరిగి తోట నాలుగు వైపుల పరికించాడు. ఎక్కడ ఎవ్వరు కనబడలేదు! ఉండి ఉండి చెట్ల కొమ్మల రెమ్మలలో చిరుగాలి చెలరేగింది. మామిడికొమ్మ గుబురులో అల్లుకొన్న గూటిలో పొంచిఉన్న పాలిడు కొంచెం భయపడి అటు ఇటు పచారు లారంభించింది. రాత్రివేళ ఆ గూటిమీద జాలువారిన మంచుబిందువు లా కదలికతో నలువైపుల చెదిరి మంచి ముత్యాలవలె రాలినాయి.

జాబిల్లి మళ్లీ నల్ల నల్లని మబ్బులలో పడి అదృశ్యు డయినాడు. తిరిగి నాలుగుమూలల మసక చీకటి అలముకొన్నది. అంతలోనే రంగనాయకుని కా భవంతి సింహద్వారం దగ్గర కావలివా డొకడు కనిపించాడు. ఆ అపరాత్రివేళ వాడక్కడ గోడ కాను కుని చతికిలపడి నిద్దర బరువుతో జోగుతున్నాడు. అప్పుడప్పుడు కన్నులు నలుముకొని లేచి నలు వైపుల పరకాయిస్తున్నాడు. తలవనితలంపుగా వాడి చూపు రంగనాయకుని మీద పడింది. మరు క్షణంలోనే గొంతెత్తి 'దొంగ! దొంగ!' అని గట్టిగా కేకలు పెట్టాడు.

రంగనాయకుని కిక ఊపిరాడలేదు. నెమ్మదిగా హేమసుందరి చెవిలో తా ననుకొన్న రహస్యం చెప్పి, చెక్కిలి ముద్దుపెట్టుకొని, ఒక్క దూకులో మామిడికొమ్మ మీది కెగిరి రెమ్మల మాటున తల దాచుకొన్నాడు. అక్కడి నుంచి పారిపోవడాని కను వయిన అవకాశం కోసం ప్రతీక్షణము ని(క్షించాడు. కాని ఎక్కడ దారి కనబడలేదు! అం(లోనే పరివారకులు కొందరు మేలుకొని భవం(ప్రాకారంలో అటు ఇటు పరుగు లారంభిం నారు.

వారిలో ఒకడు ఆకులమాటున అణిగి మణి ఉన్న రంగనాయకుని వైపు చూపుడు వేలెత్తి నిర్దే శించి 'అడుగో! దొంగ!' అని గట్టిగా గొంతెత్తి కేక పెట్టాడు. రంగనాయకు డొక్క దూకుతో చెట్టు దిగాడు కొమ్మమీది నుంచి నేలపై కురి(పక్కనే ఇంకొక చిన్న చెట్టు కొమ్మమీద నాద(కొన్న బాణాకర్ర చేతికి అందుకొన్నాడు. అదే క్షణంలో పరివారకు లొక రొకరే పొడుగాటి కర్రలతో అతనితో తలపడ్డారు. మరికొందరు చేతికందిన రాళ్లతో, రప్పలతో రంగనాయకునిమీద ఎడతెగని జడివాన కురిపించారు! అయినా చెక్కుచె(సాహసంతో అతడు వారి దారుణాఘాతా(తప్పించుకొన్నాడు. అయిదారు నిమిషాల వరక(

బాణాక్షరల తాకిడివల్ల వెలరేగిన కోలాహలం భవంతి ప్రాకారంలో అంతటా ప్రతిధ్వనించింది. అప్పుడప్పుడు ఆ క్షరల ఒరపిడివల్ల బయలుదేరిన విస్ఫులింగాల కాంతి ఆ పోటరుల నేత్రాలలో ప్రతిఫలించింది.

నలుగు రయిదుగురు పరిచారకులు, రంగనాయకుడు మీది మీది కురికి గట్టిగా కొట్టిన దెబ్బలతో 'అయ్యో !' అయ్యో !' అని అరిచి, స్పృహతప్పి నేలమీద కూలిపోయారు. మిగిలినవారది గమనించి కొంతదూరం పారిపోయిు ఆ వ్యక్తి ఎవ్వరో గుర్తించాలని ఏకాగ్ర వీక్షలతో ప్రయత్నించారు. కాని వారి కోరిక నెరవేరలేదు. అతని ముఖంమీద, ఒంటిమీద కాటుకవంటి నల్లని మసి మాత్రమే అస్పష్టంగా కనిపించింది. అంతలోనే మిగిలినవారి నొక్కొక్కరినే పడగొట్టి తప్పించుకొని రంగనాయకు డొక్క దూకులో ఆ భవంతి ప్రాకారం గోడమీది కెగిరి, క్షణకాలం నాలుగు మూలల పరిశీలించి, వీధిలో దూకి, కాలికొద్ది పరుగుపెట్టి సందులమ్మట గొందులమ్మట పడి అదృశ్యుడయినాడు!

2

ఆ మరునాడు విచుళా నగరంలో ఎక్కడ విన్నా ఒకటే ఘోష! శృంగారమంజరి భవంతిలో అర్ధరాత్రి దాటిన తరవాత ఎవడో గొప్ప గజదొంగ జొరబడ్డాడు. జమా జెట్టీల వంటి కావలివాళ్ళయిదారుగురు కత్తులతో, కర్రలతో వాడితో తలపడ్డారు. అయినా వాళ్ళందరిని బాణా దెబ్బలతో హైరానం చేసి ఆ దొంగ ఒక్క దూకులో భవంతి ప్రాకారం దాటి వీధిలో పడి ఇట్టే మాయ మయినాడు! వా డెవడో గాని సాము గరిడీలలో బాగా ఆరితేరిన జగజెట్టి అయివుండాలి ! లేకపోతే అంతమంది ఒక్క మారుగా విసరిన రాళ్ళలో ఒక్కటికూడా వాడి కెందుకు తగలలేదు! ఆ పట్టణంలో అంతటా గుసగుసలా విధంగా విస్తరించాయి.

క్రీస్తుశకం 11 వ శతాబ్ది ఉత్తరార్థంలో దక్షిణభారతంలో కాంచీ రాజ్యం న్యాయ్యమయిన ప్రజా పరిపాలనంలో ద్రవిడదేశంలో అంతటా బాగా ప్రసిద్ధి కెక్కింది. విచుళానగరంలో కాంచి రాజ్య దండనాయకుని పేరు చెబితే పెద్ద పెద్ద గజదొంగలే హడిలిపోయేవారు ! అదీగాక శృంగార మంజరి సౌధంలో కావలివాళ్ళ కొరతలేదు. అయినా ఆ దుస్సాహసి వాళ్ళందరిని చిత్తుచేసి ఇట్టే తప్పించుకుని పారిపోయాడు ! తెల్లవారే సరికి ఆ విడ్డూరం సంగతి పట్టణంలో నాలుగు వైపుల కార్చిచ్చులా వ్యాపించింది.

బాగా పొద్దెక్కిన తరువాత ఏ డెనమండుగురు రాజభటులతో, పెద్ద అట్టహాసంతో పట్టణం తలవరి, శృంగారమంజరి భవంతికి విజయం చేశాడు. అతడు వస్తున్నాడన్న మాట వినగానే ఆవేశ్యామాలి ఎంతో భయ భక్తులతో ఎదురుగా వెళ్లి తన మేడమీదికి తోడుకుపోయి, రాజమర్యాదతో

విశాల నేత్రాలు

గౌరవించింది. చేతులు కట్టుకుని కట్టెదుట నిలిచింది. గతరాత్రి జరిగిన వ్యవహారం తెలిసినంత వరకు ఆదరాబాదరాగా అస్తవ్యస్తంగా ఏకరువు పెట్టింది. మధ్య మధ్య చిన్న చిన్న బుడి బుడి దీర్ఘాలు తీసింది.

శృంగారమంజరి చెప్పినదంతా అయిదారు నిమిషాలపాటు విన్నా తలవరి కదేమి అంతుపట్టలేదు! అడ్డప్రశ్నలు వెయ్యాలని కనలా ప్రయత్నంగల అతని మాటే చొరనివ్వలేదు! మాటిమాటికి గుక్కతిప్పుకోకుండా అదే ధోరణిలో తన పాటే కొనసాగించింది. ప్రాణం విసిగి మరి ఆ గోడే వినిపించుకోక తలవరి ప్రశ్నించాడు :

'అయితే, ఇంతకీ నగలు, నాణ్యాలు ఏమయినా పోయాయా ?

'లేదు బాబూ ! ఆ శ్రీ రంగనాథస్వామి దయవల్ల నగలు గాని, సొమ్ముగాని ఏమి పోలేదు ! అదిగో ! వాడా కిటికీ మీదికి దూకాడట ! అంతలోనే కావలివాళ్ళు మేలుకొని కేకలు పెట్టారట!'',

'వాళ్ళ కేమయినా ప్రమాదంగా గాయాలు తగిలాయా ?'

'ఇద్దరు ముగ్గురికి మాత్రమే గట్టి దెబ్బలు తగిలాయి. కాని ప్రాణభయం లేదంటున్నారు!'

తలవరి కొంచెం ఆలోచనపడి మళ్ళీ అడిగాడు :

'పోనీ వాడెలా ఉన్నాడో ఎవళ్ళయినా కని పెట్టారా ?'

'లేదు. ముఖానికి, ఒంటికి దట్టంగా మసి పూసుకొన్నాడట !'

తలవరి మరికొంతసేపు పాలోచించి శృంగార మంజరి పెద్ద కుమార్తె మాణిక్యవల్లిని తన సమక్షానికి పిలిపించాడు. ఆమె ఒయ్యారం ఒలకబోస్తూ అక్కడికి వచ్చి వంక దణ్ణం పెట్టి కొంచెం తల వంచుకుని క్రీగంటి చూపుల తూపులు విసురుతూ అతని పార్శ్వంలో నిలబడింది. అంతకు మునుపే మాణిక్యవల్లి కాలి అందెల ఘలంఘల ధ్వని విని తలవరి కొంచెం పరధ్యానంలో పడ్డాడు. సామనచాయే అయినా, దానితో ఆమె అందం మరింతగా ఇనుమడించినదని అత డనుకొన్నాడు. ఉవ్వెత్తుగా ఉప్పొంగిన ఆ జవ్వని వక్షః స్థలం మీద ముప్పేట ముత్యాలహారం కదలిక గమనించిన తరవాత, మరికొంతసేపటికి వరకు ఆ దొంగ సంగతే మరిచిపోయాడు!

కాని కొంచెం తమాయించుకొన్నాడు. చిరునవ్వుల రువ్వులతో ఆ గతరాత్రి జరిగిన దొంగతనాన్నిగురించి మాణిక్యవల్లిని ప్రశ్నించాడు. ఆ అపరాత్రివేళ మాణిక్యవల్లి ఆదమరచి నిద్రిస్తున్నది. కావలివాళ్ళ గావుకేకలతో ఉలిక్కిపడి లేచింది. కాని అప్పటికే ఆ దొంగ పారిపోయాడు. ఆమె అదే సంగతి చెప్పింది. ఆపైన తనకేమీ

తెలియదని మాట్లాడ కూరుకొన్నది. సరస ప్రసంగంతో మరికొంతసేపు సంభాషణ కొనసాగించి, ఆ దొంగసంగతి గట్టిగా ఆరా తియ్యాలని తలపడి కనిపించింది. కాని ప్రయోజనం కలగలేదు. అతని ఛలోక్తుల ధోరణి కవకాశమే దొరకలేదు. ఆమె అలాగే తలవంచుకొని నిలుచున్నది. వయస్సు పైబడ్డకొద్దీ మగవారి మనస్సులలో మగువలమీద మమకారం మరింతగా పెంపొందుతున్నదన్న సంగతి ఆమె అంతకుముందే గ్రహించుకొన్నది.

మాణిక్యవల్లితో ప్రసంగం ముగిసిన తరవాత శృంగారమంజరి రెండవ కుమార్తెతో కొంచెం మాట్లాడాలని తలవరి అన్నాడు. ఆమె వెనువెంటనే ఆ మిషమీద అక్కడినుంచి బయలుదేరి హేమసుందరి నిద్రించే పడకగదిలో ప్రవేశించింది. ఆమె అంతకుముందే నిలువుటద్దం ముందు నిలబడి అలంకరణం కొంతవరకు ముగించుకొన్నది. గతరాత్రి రంగనాయకుడు ఎంతో ఆప్యాయంగా కుడిచెక్కిలిమీద అద్దిన ముద్దు ముద్ర చీర చెరగుతో నెమ్మది నెమ్మదిగా తుడిచివేసుకొంటున్నది. నల్లనల్లని మసిపూసిన పెదవితో ఆ వయసుకాడు రూపొందించిన అవిసిల కళంకం చంద్రబింబం వంటి తన ముఖాని కొక కొంగ్రొత్త సొగసు చేకూర్చినదనీ, అది అలాగే కలకాలం నిలిచిపోతే తన కంతకన్న కావలసినదేమి లేదనీ ఆమె లోలోపల ఉప్పొంగిపోతున్నది. కాని గత్యంతరంలేక ఉసూరుమని నిట్టూర్చి నిశ్చలదృష్టితో నిలువుటద్దంలో ప్రతిఫలించిన దాని ప్రతిబింబం పరిశీలిస్తున్నది. అతికష్టంమీద ఆనవాలయినా లేకుండా ఆ వలపు గుర్తు చేలాంచలంతో పూర్తిగా తుడిచివేస్తున్నది.

మాణిక్యవల్లి అక్కడ అడుగుపెట్టిన మరుక్షణంలోనే ఆ సంగతి కనిపెట్టింది. కాని ఆ మసిముద్ర చెక్కిలిమీద ఎలాగ పడిందో ఆమె కవగతం కాలేదు. కాటుక కన్నీటిమచ్చ అయిఉండవచ్చునని మొట్టమొదట అనుకొన్నది. కాని పూర్తిగా సంతృప్తి కలగలేదు. సరే, ఆ రహస్యం సంగతి ఆ తరవాత ఆరా తీయవచ్చునని నిశ్చయించి హేమసుందరికి తలవరి రాక చెప్పింది. ఆమె ఆమాట వినీ వినగానే ఎంతో కంగారుపడి చీర చెరగుతో తొందర తొందరగా చెక్కిలి చక్కగా తుడుచుకొని, అక్కవెంట ఆ రాజాధికారి దగ్గిరికి బయలుదేరింది. ఆ తత్తరపాటంతా ఒక కంట కనిపెట్టిన మాణిక్యవల్లి మనస్సులో అనుమానం మరికొంత బలపడింది.

తలవరి అంతకుముందే శృంగారమంజరితో మళ్లీ ప్రసంగం ప్రారంభించాడు. ఆ హఠాత్సంఘటనతో ఆమె బాగా కంగారు పడినదనీ, అంతేగాని, ఆ వృద్ధాంగనకా గొడవ లోతులేవీ తెలియవనీ అతడు నిశ్చయించడాని కెంతో సేపు పట్టలేదు. కాని అంతమాత్రంచేత తలవరి కూరట కలగలేదు. హేమసుందరితో మాట్లాడిన తరవాత అసలు రహస్యం కొంతయినా బయట పడవచ్చునని అనుకొన్నాడు. అంతలోనే అక్కచెల్లెళ్లిద్దరు అక్కడికి వచ్చి అల్లంతదూరంలో తలలు వంచుకొని నిలుచున్నారు. తలవరి అంతకుపూర్వం హేమసుందరిని చూడకపోలేదు. కాని ఇప్పు డెందుచేతనో ఆమెలో అతని కొక వింత సొగసు గోచరించింది. క్షణకాలం తన కన్నులే నమ్మలేక 'ఆహా! ఎంతటి అందగత్తె!' అనుకొన్నాడు.

మొట్టమొదట చిన్న చిన్న ఛలోక్తులతో సంభాషణ మొదలుపెట్టి నెమ్మదిగా అడిగాడు :

'అయితే హేమసుందరీ! నువ్వప్పుడేం చేస్తున్నావు ?' ఆమె కాలి బొటనవేలితో నేలమీద రాస్తూ 'ఎప్పుడు ?' అని బొమముడి విరిచింది.

'వాడు నీ పడకగది కిటికీ మీదికి దూకినప్పుడు.'

'ఆ గొడవ నా కీవేళ ఉదయమే తెలిసింది. నే నప్పు డాదమరచి నిద్రపోతున్నాను.'

'సరే, ఆ నిద్రలో నయినా వాడు కిటికీమీదికి దూకిన చప్పుడు వినిపించలేదా ?'

'అవును ! కొంచెం చూచాయగా వినవడింది.'

'మరి అప్పుడేం జేశావు ?'

హేమసుందరి రవంతసేపాలోచించి చిట్టచివర కొక సమాధానం ప్రారంభించింది:

'పెద్ద బావురుపిల్లి ఏదో మేడ పై అంతస్తు మీదినించి కిందికిదూకిందేమో అనుకొని గట్టిగా ముసుగు తన్నుకుని పడుకున్నాను. అంతలోనే కావలివాళ్ల గావుకేకలు వినిపించాయి. వల్లమాలిన భయంతో మరింతగా బిర్రబిగుసుకుపోయాను.'

ఆ సమాధానం విని మాణిక్యవల్లి చెల్లెలికేసి కొంచెం విడ్డూరంగా చూసింది. ఇందులో ఏదో చిదంబరరహస్యం ఇమిడిఉండవచ్చునని అనుమానించింది. కాని ఆ భావం పైపైకేమాత్రమూ వ్యక్తం కానీయలేదు. అంతలోనే తలవరి హేమసుందరివైపు సూటిగా చూసి ప్రశ్నించాడు:

'సరే, ఆ తరవాతయినా నీకా దొంగ కనిపించాడా ?'

హేమసుందరి ఉసూరుమని నిట్టూర్చి 'జమిలి దుప్పటితో ఒళ్లంతా కప్పుగున్న తరవాత వల్లమాలిన భయంతో నా కసలు ఊపిరే ఆడలేదు!' అని పెడముఖం పెట్టుకొన్నది.

తలవరి కా ప్రతి సమాధానంతో మతి పోయినట్లయింది. ఇంతకీ సొత్తేమి పోలేదు కనక కావలివాళ్లు బావురుపిల్లిని చూసి అనవసరంగా కంగారుపడి కాళ్లు విరగదొక్కుకున్నారని వెల్లడించి ఆ విషయం అంతటితో విడిచివేస్తే బాగుండునని ఆలోచించాడు. కాని కావలివాళ్లలో ఇద్దరు ముగ్గురు చావు దెబ్బలతో మంచాలమీద పడి మూలుగుతున్నారు! అంతటి విడ్డూరం కప్పి

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో చేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.

విశాల నేత్రాలు

వుచ్చడ మెలాగో అతనికి బోధపడలేదు. 'పోనీ ఆ బావురుపిల్లి వాళ్ళందరిమీదికి దూకి గోళ్ళతో రక్కి పారిపోయిందని తన పై అధికారి దండనాయకునికి నివేదించి, చల్లచల్లగా ఆ బెడదలోనించి తప్పించుకుని బయటపడితే!—' అని ఆలోచించాడు. కాని ఆ సమాధానం సంగతి ఆలోచిస్తే అతనికే నవ్వు వచ్చింది. పోనీ పట్టణం పొలిమేరలో ఉన్న చిట్టడివిలోనించి వచ్చిన చిరుతపులి వారందరిమీద విరుచుకుపడి గట్టిగా గాయపరిచిందని చెబితేనూ ! కాని, అది కూడా అతని కంతగా సరిపడలేదు. విముఖాపుర దండనాయకుడు చండశాసనుడు ! అతని దగ్గర ఈ కల్లబొల్లి శిష్ఠిషలేని పనికిరావు ! కనకనే అతనికా ఉపాయం నచ్చలేదు. అదే సమయంలో అతనికి తిరుమలరెడ్డి సంగతి తటాలున స్ఫురించింది. కొంతకాలంనించి మాణిక్యవల్లి అతని ఒద్దికలో ఉంటూ తన అభినయ చాతుర్యంతో విముఖాపురంలో పేరు, ప్రఖ్యాతి సంపాదించుకొన్నది. అందుచేత ఆ విషయం అతని చెవిని వేస్తే నేటికి కాకపోతే రేపటికయినా అసలు సంగతి బయటపడకపోదని తలవరి నిశ్చయించుకొన్నాడు.

శృంగారమంజరికేసి చూసి 'సరేగాని, ఇంతకీ నువ్వేమంటావు ?' అన్నాడు. ఆ వేశ్యమాత చేతులు కట్టుకుని 'ఏమో బాబూ ! నా కిదేమి అంతు చిక్కడంలేదు. నా చిన్నతనంలో ఇలాంటి దొంగతనా లెన్నడు కని విని ఎరుగను !' అని చెప్పి ఆ సత్యకాలంనాటి మహిమ అభివర్ణించడం మొదలు పెట్టింది. తలవరి ఆమె ధోరణి కడ్డుతగిలి 'సరే దీనికేంలే ! ఇంటిదొంగ నీశ్వరుడుయినా పట్టలే డన్నమాట ఊరికే పుట్టలేదులే !' అన్నాడు కొంచెం వెటకారంగా. శృంగారమంజరి ఆ సమాధానంలో గల అంతరార్థం అంతా ఇట్టే కని పెట్టింది.

'బాబూ ! తాత ముత్తాతలనాటినుంచి మా కుటుంబ మర్యాద మీకు తెలుసునుగదా ! నేనిప్పుడు ప్రత్యేకంగా విన్నవించుకోవలసిన దేమి ఉంది ! నా పిల్లలిద్దరు సత్యకాలంనాటివాళ్ళు. ఈ మాయ కలికాలంలో పుట్టవలసినవాళ్ళు కారు !'

'నువ్వంతకన్నా అమాయకురాలివి ! పాపం ! నోటిలో వేలుపెట్టినా కరవలేవు !' అని వ్యంగ్యంగా నవ్వి బొమ్మముడి విరిచి తలవరి రాజభటులతోబాటక్కడినించి బయలుదేరి తిన్నగా తిరుమలరెడ్డి భవంతివైపు సాగిపోయాడు.

—ఇంకా ఉంది.

హరివంశం

11-వ పేజీ తరువాయి

క్షిణ యాజ్ఞచేత వాడు తన్ను మన్నించును. వానిని సుదక్షిణ ఇప్పుడు తన్ను వెదకికొనివచ్చుటకు పంపినది. పౌండ్రకుడు బిగ్గరగా అన్నాడు.

"కంచుకీ ! ఈ వృద్ధాప్యములో నీకు సుదక్షిణ ఈ శిక్ష విధించినది."

కంచుకి ముందు ఏమియు మాటాడలేదు. తరువాత "స్వామి ! అమ్మవారు తమకోసము వేచి ఉన్నారు !" అన్నాడు.

"రాచకార్యమా ?"

"కాలము అతిక్రమించుటచేత అమ్మవారు తామేమి చేయుచున్నారో యని భయపడుచున్నారు"

కోటగోడలనుండి దిగుచు ఆ మాటలు విని పౌండ్రకు డాగిపోయెను. ఆ వెన్నెలలో తన్ను చూచుకొనెను. శరీరమునకు పూసుకొనిన నీల వర్ణము ఎండి పెచ్చులు విడిలి పేటులురేగిన చీకటి వలె వికటముగ నుండెను. పౌండ్రకుడు వికటముగ, ఫెళ్ళఫెళ్ళలుగ నవ్వెను.

"అవును ! అవును ! మేము లీలలలో ఉంటమని సుదక్షిణ యనుకొనియుండును. యాదవుడైన వాసుదేవుని లీల లెన్ని యున్నవో, అన్నియు మేము చేయలేకపోతిమి. స్త్రీవధము చేతకాలేదు. వృషభహననము గూడ అంతియు. హయమును మ్రందించలేక పోతిమి ! మరి మేము ఏకపత్నీవ్రతులము. వస్త్రాపహరణములును, రాసలీలలును మాకు దూరములు. కంచుకీ ! ఆలస్య మగుచున్నదివలె నున్నది. పదుము పోదము" అని పౌండ్రకుడు మెట్లన్నియు దిగి, కరదీపికలనడుమ, కంచుకునిలంటి, వాచాలుడు వెంటరా ముందునకు నడచెను. మందిరములను చేరునంతకు ఎవ్వరున మాటాడలేదు. కంచుకి సుదక్షిణ మందిరముల దిక్కై నడచెను. పౌండ్రకుడు వాని ననుసరించెను. మందిరములను చేరగా కరదీపికలవారు తొలగిపోయిరి. రత్నముల కాంతులలో చిలువమబ్బులు క్రమ్మిన చంద్రునివలె, ఆ నీలవర్ణములో పౌండ్రకుడు ప్రకాశించెను.

"ప్రభువులు ఈ దినమంతయు వేషమును మార్చలేదువలె నున్నది." మందహాసముచేయుచు సుదక్షిణ అన్నది.

పౌండ్రకు డావెవంక విచిత్రముగా చూచెను. తన్ను చూచుకొనెను. విరగబడి నవ్వెను.

"స్వామి! భోజనములకు వేళ అతిక్రమించుచున్నది. స్నానమునకు నీళ్ళు తోడబడియున్నవి."

"అవును! అవును!"

పౌండ్రకుడు స్నానమందిరములకు పోయెను. సుదక్షిణ వాచాలుని చూచియున్నది. "వాచాలా! నీవును ఇప్పటనే భోజనముచేతువుగాని!"

"అట్లులనే! మహారాణీ!" (సశేషం)

మనమూ-మన రాష్ట్రం

7–వ పేజీ తరువాయి


ఒక విధంగా గనుల సత్వరాభివృద్ధిని, రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారు నిర్ణయం చేశారని చెప్పాలి. తృతీయ ప్రణాళికలో సింగరేణి గనుల నుండి మరో 30 లక్షల టన్నులు అదనంగా ఉత్పత్తి చేయాలని కేంద్రము, ప్రణాళికా సంఘము కోటా నిర్ణయించారు; ద్వితీయ ప్రణాళికలో నిర్ణయించిన 25 లక్షల టన్నుల ఉత్పత్తి ఎంతో కష్టపడితే గాని సాధ్యంకాలేదు. అలాంటప్పుడు మరో 30 లక్షల టన్నులు, అంటే మొత్తం ఉత్పత్తి 56 లక్షల టన్నులు సాధించడమంటే ఏమంత తేలికైనపని కాదు. ఇందుకు రు. 20 కోట్లు పెట్టుబడి, ఆధునికమైన విదేశీయంత్రసామగ్రి అవసరం; ఇంత పెట్టుబడి రాష్ట్రం పెట్టలేదన్నది నిర్వివాదం. కేంద్రంనుండి ఉచితంగా లభించదు; అప్పురూపేణా వస్తుందా అంటే గత అనుభవాన్ని బట్టి అది సులభసాధ్యం కాదు. ఇదివరలో ఈ గనుల అభివృద్ధికి, సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 4 కోట్లు అప్పడిగితే, కేంద్రం గనుల నిర్వహణలో భాగస్వామ్యం అడగటం, 120లక్షలవరకూ షేర్లు ఇచ్చి ఎంతో హైరాణపడితేగాని కేంద్రం నుండి అప్పు లభించకపోవడం తెలిసిన విషయమే. పోనీ, శ్రీ సంజీవరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడుగా కేంద్రంలో సంపాదించిన పలుకుబడిని బట్టి, ఈ సారి అడిగిందే తడవుగా రు. 20 కోట్లు కుమ్మరిస్తారనే అనుకుందాం. ఆ అప్పుకు అయ్యే వడ్డీ ఎంత? పోనీ అధమం 3 శాతం చొప్పునే అయినా, 20 కోట్లమీద ఏటా 60, 70 లక్షలు వడ్డీగానే చెల్లించాలి గదా? నాగార్జునసాగర్‌కు ఇంతవరకు యిచ్చిన 50, 60 కోట్ల రూపాయలపై ఎన్నో కోట్లు వడ్డీగా చెల్లించాల్సి వస్తోందనీ ఈ భారం దుర్భరమనీ, ఈ ప్రాజెక్టును జాతీయప్రాజెక్టుగా ఎంచి కేంద్రప్రభుత్వం తీసుకోవాలనీ, మనం అదేపనిగా ఆందోళన చేస్తుండటంలేదా? అదీగాక ఇంకా అనేక ఇతరరకాలైన కేంద్రం అప్పులు, ప్రజాఋణాలు ఉన్నవి. వాటిపై చెల్లిస్తూన్న వడ్డీ కూడా గమనిస్తే ఈ అప్పు తడిసి ముప్పందుం అవుతోంది. సింగరేణిగనులు లాభసాటిగా నడుస్తున్న పరిశ్రమ; ఎక్కువ ఉత్పత్తివల్ల ఎక్కువ లాభం వస్తుంది మరేం ఫర్వాలేదని వాదించవచ్చు. కాని ఇప్పుడు 26 లక్షల టన్నుల ఉత్పత్తిమీద, కంపెనీకి వస్తున్న లాభం లక్షలు దాటలేదు; ఈ ఉత్పత్తి రెట్టింపైనా లాభం కోటికి పడగెత్తదు.

ఇక ఈ గనులు మన ఆధ్వర్యంలో ఉంటే కలిగే గొప్ప ప్రయోజనమేమిటోకూడా గ్రహించాలి; రాష్ట్రంలో చక్కెర, సిమెంటు పరిశ్రమలు చాలా ఉన్నవి. వీటి సంపిణీ విషయంలోగాని, ధర విషయంలో గాని రాష్ట్రప్రభుత్వానికి ఏవిధమైన అధికారం లేదు. అంతా అఖిలభారత స్థాయిలో కేంద్రం చేయాల్సిన పనే. అదేవిధంగా బొగ్గు కూడా. ఏ రాష్ట్రానికి ఎంత బొగ్గు సప్లయి చేయాలో, కోటా నిర్ణయించేది, సప్లై చేయించేది బొగ్గు కంట్రోలరు. కాకపోతే, రాష్ట్రంలో ఇంత పెద్ద బొగ్గుగను ఉండి కూడా, మన పరిశ్రమలు బొగ్గు కొరతవల్ల ఎందుకు బాధపడాల్సివస్తోంది. ఆ పరిశ్రమలపై ప్రభుత్వానికి సంపూర్ణ యాజమాన్యం ఉండి అది సార్థకంకావాలంటే, సంపిణీ, ధర వగైరా విషయాలలో కూడా అధికారం ఉండాలి అది లేనప్పుడు వట్టి యాజమాన్యం నిరుపయోగం.

ఈ సాధక బాధకాలన్నీ ఊహించే, మద్రాసు ప్రభుత్వం మొదట్లో సొంతంగా నాలుగు కోట్లు పెట్టుబడిపెట్టి కొంతపని సాధించినా, నైవేలీ బొగ్గుగనులను, పట్టుబట్టి కేంద్రానికి అప్పగించింది; 70, 80 కోట్లు పెట్టుబడి పెట్టి, ఉత్తరోత్తరా, సేలం ఉక్కు ఫ్యాక్టరీకి రాష్ట్రంలో పరిశ్రమలకు ఉపయోగపడే, ఈ బ్రహ్మాండమైన గనులను మద్రాసురాష్ట్రం స్వయంగా ఎందుకు నిర్వహించలేక పోయిందో ఆలోచించాలి; ఒక వేళ పెట్టుబడి పెట్టగల స్తోమతు ఉన్నా, విదేశీ మారకద్రవ్యంనుంచి యంత్ర సామగ్రి వరకూ ప్రతిదీ కేంద్రంద్వారా జరగవలసి ఉండటం చేత, పనులు త్వరగా సాగవు. ఈ గనులను కేంద్రం స్వాధీనం చేసుకున్న ఈ నాలుగైదేళ్లలోనూ ఎంత బాగా అభివృద్ధిలోకి వస్తున్నాయో, దేశదేశాల నుండి, భారీ యంత్రసామగ్రి ఎంత పుష్కలంగా దిగుమతి అయిందో, థర్మల్ కేంద్రం, ఎరువుల ఫ్యాక్టరీ ఎంత త్వరగా అమరుతున్నాయో వెళ్లి చూచినవారికి గాని బోధపడదు. రాష్ట్రప్రభుత్వాధీనంలోనే ఉంటే ఇంత సత్వరాభివృద్ధి సాధ్యమయ్యేదా? తమిళులకు పని సాధించడం ప్రధానం గాబట్టి, కేవలం రాష్ట్రాభిమానంతో ప్రాకులాడక, తమవారిని కీలకస్థానంలో ఉంచుకుని గనులను కేంద్రపరం చేశారు.

ఇటీవలి ఉదాహరణ కోలారు బంగారు గనులు. ఇవి చాలాకాలంగా ప్రైవేటుకంపెనీ క్రింద ఉండి, తరువాత జాతీయమై రాష్ట్రప్రభుత్వాధీనంలోకి వచ్చి ఇప్పుడు కేంద్రం కైవసమైన సంగతి విదితమే. కేవలం నష్టానికి వెరచి గాక, గనుల అభివృద్ధిని కాంక్షించే, రాష్ట్ర ప్రభుత్వం ఈ పని చేసింది.

ఈ అన్నింటిని బట్టి చూస్తే శ్రీ సంజీవయ్య మంత్రివర్గ నిర్ణయంయొక్క ఔచిత్యం బోధపడుతుంది. ఇప్పుడు ఈ నిర్ణయాన్ని సంజీవరెడ్డి తిరగతోడారంటే, అందుకు, సింగరేణి గనులపై వారికున్న అభిమానం, గనుల అభివృద్ధికి కావలసిన ధనం, తదితర సహాయం సాధించగలమన్న ధీమా కారణాలు. ఇందులోగల చిక్కులన్నీ అధిగమించి శ్రీ రెడ్డి కృతకృత్యులైతే అంతకన్నా సంతోషం లేదు. అలా కాకుండా, అభిమానానికి పోయి మన గనులు, మన క్రిందనే ఉండాలనుకుంటే, అవి ఎదుగు బొదుగు లేకుండా ఉంటాయి; వట్టి అభిమానాన్ని నెమరువేస్తూ కూర్చోవలసి వస్తుంది. ★



కొత్తనుడికట్టు-3

అడ్డం

1. ఒక రంగు.
3. ఈనంచిక ఏదినవో తెలిపేది ఏమిటి ? తేనియ తినుటలో కనిపిస్తుందా ?
7. గ్రావుడు మీ చేతిలో ఉన్నదే !
9. కంటికి పెట్టుకునేదా ?
11. కాలము ముందే కొంచెం మారిస్తే చేపలు పట్టవచ్చు.
13. తక్కువ
14. మృగం !
15. స్త్రీ
17. మానె.
19. టీక,—, అంటారు.
20. కావు.
21. మిక్కిలి చివర !

నిలువు

2. దీనితో త్రవ్వుతారు.
4. సుదినములో ఒకరకము !
5. హడావుడి !
6. మోసం.
8. సీటిలో ఒక పువ్వువంటి కన్ను కలది.
10. రథంలోనివా డెవరు ?
12. ముందు నూరువేలున్న గుణము !
15. ఒకరకమైన వ్యాక్షికం.
16. అది విరిసిన ఆకాశంమధ్య ఉంది.
17. వేడికాదు !
18. పొగే వస్తువు తలక్రిందులు.

2-వ కొత్తనుడికట్టుకు జవాబు

■	1 ము	త్యా	2 ము	■	3 స	రో	4 వ	రం
■	స్తా	■	5 మ	నా	డి	■	స్తు	■
6 గు	బు	లు	■	■	■	7 చె	వు	8 లు
రు	■	■	■	9 సు	10 న్న	■	■	బ్ధా
11 త	ల	గ	12 డ	■	13 అ	ణ	కు	వ
ర	■	■	14 మె	త్త	■	■	■	ధా
15 ము	16 త	క	■	■	■	17 మా	18 ని	ని
■	ది	■	19 న	త	20 ఫ్రా	■	కే	■
21 న్యా	య	వా	ది	■	22 స	త్యే	ము	■



పొట్టికథలు

పండితోత్తముడు

కళాశాల వార్షికోత్సవంలో ఒక వర్తక ప్రముఖుడు ఉపన్యసిస్తున్నాడు. "అబ్బాయిలూ! ఒక్క సంగతి బాగా జ్ఞాపకం ఉంచుకోండి. విద్య అనేది గొప్ప వస్తువు. దానికి సమానమైనది మరొకటి లేదు. ఉదాహరణకు లెక్కలే తీసుకోండి. చదువుకున్న వారికి రెండు రెళ్లు నాలుగని, నాలుగు నాలుగులు పదహారనీ, ఎనిమిది ఎనిమిదిలు... ఇహ భూగోళం ఉంది చూశారూ..."

శేషయ్య (మదనపల్లి)

ఉచిత సలహా

"పొగ త్రాగితే కంఠం చెడిపోతుంది. అందుకే నేను పొగ త్రాగను," ఒక సంగీత విద్వాంసుడు పత్రికా విలేఖరికి చెప్పాడు.

"అల్లాగా! ఆ మధ్య అదేదో సిగరెట్టు మంచిదని మీరు అన్నట్లు ఒక అడ్వర్టైజ్‌మెంటు చూసిన గుర్తే."

"ఓహో! మీ కింకా గుర్తున్నదన్నమాట. ఆ సిగరెట్ పొగ వల్ల నా గొంతులో మంటపుట్టలేదనేగా నే చెప్పింది. అందులో అబద్ధం ఏవుంది? ఎప్పుడైనా నేను త్రాగితేగా మంట పుట్టేందుకు?"

శ్రీనివాసులు (గూడూరు)

* * *

వ్యాపారం

ఒక పెద్దమనిషి నగల దుకాణం యజమాని దగ్గరకు తుఫానులా దూసుకు వచ్చాడు.

"నిన్న నే తీసుకు వెళ్ళిన నగలు మా వాళ్ళకు నచ్చకలేదని తీసుకువస్తే, మీరు మళ్ళా తీసుకోనంటారేమిటి?" అతను ఒక్క ఉరుము ఉరిమాడు.

"ఔను! తీసుకోము" దుకాణం యజమాని తాపీగా అన్నాడు.

"మరైతే 'నచ్చకపోతే డబ్బు వాపస్' అని బయట బోర్డు ఎందుకు కట్టినట్టు? మీ నగలు మీరు తీసుకుని నా డబ్బు నాకు ఇచ్చెయ్యండి."

"అయ్యా! మీరు బోర్డు మీద ఉన్న మాటలు సరిగ్గా అర్థం కాలేదు. "మీ డబ్బులో మాకేలోపం కనిపించలేదు!"

పుష్పలత (భీమవరం)

ఆంతర్యం

వీధి నిర్మానుష్యంగా ఉంది. దారిన వెడుతున్న పెద్దమనిషికి ప్రక్కన ఒక దుకాణంనుంచి పొలికేకలు వినిపించాయి. సంగతేమిటో తెలుసుకుందామని అతడా దుకాణంలోకి వెళ్లాడు. అక్కడ దుకాణదారు ఒక్కడే కనిపించాడు.

"అరె! ఇక్కడ రెండో వాళ్ళెవ్వరూ లేరే. ఇంతసేపూ మీరు ఎవరిమీద కేకలు వేశారు?" ఆ పెద్దమనిషి దుకాణదార్ని అడిగాడు.

"మరేంలేదు! ఎవ్వరూ లేరు. విసుగుపుట్టి నన్ను నేనే కేకలు వేసుకుంటున్నాను."

"అయితే ఆ బాధ దేనికి?"

"నిజం చెప్పద్దూ! అబద్ధాలు చెప్పేవాళ్లంటే నాకు చెడ్డ చిరాకు సుమండీ" దుకాణదారుడు తన ఆంతర్యం చెప్పేశాడు.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



'మంచి మనసులు'లో సావిత్రి


రెమి
టూత్ పేస్టు..
Remy
TOOTH PASTE
Remy
టూత్ పౌడర్
Remy
TOOTH POWDER
పల్లు శుభ్రతకు...